కథలు, సీరియల్స్
కే వివిధ శీర్షికలతో
బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింపచేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

ఆంధ్ర పత్రిక

స్వాతంత్ర్య సమరాశాలికల్లోలాయుధాలు గుండెలిండిన అగ్రేసర దినపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 88 ఉదయం — హైదరాబాదు శుక్రవారం 29-6-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (సంస్థానంధ్రాలో నర్మాణి 50 పైసలు అదనం)

బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదాత్మక కథలు, సీరియల్సు, విజ్ఞాన సంబంధ వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే బాలరంజని తప్పక చదవండి.

ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై ప్రతిపక్షాల 'ధర్నా' యుధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా విధానాలకు నిరసనగా, పది సూత్ర సాధనకోసం నేడు సచివాలయం ముందు కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీలు ధర్నా నిర్వహించాయి.

పెంచిన బస్సు ఛార్జీలను తగ్గించాలని, క్షీణించిన శాంతిభద్రతలను పునరుద్ధరించాలని, మండలాల రద్దు కార్యక్రమాన్ని విరమించుకోవాలని, అకుపచ్చరేషన్‌కార్డులను ఎరివేయవద్దని, పదివేల సహకార రుణాలను మాఫీ చేయాలని, తెలుగు-ఉర్దూ భాషలమీద జారీ చేసిన జీవోలను అమలు చేయాలని, అవినీతిని నగ్నం చేయాలని తదితర పది డిమాండ్లతో ప్రతిపక్ష పార్టీలు ధర్నా చేశాయి.

ఈ ధర్నా సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉద్వేగంగా, తీవ్రమైన పదజాలంతో ప్రభుత్వ విధానాలను విమర్శించారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (తెలుగుదేశం), శ్రీ ఎం.వెంకయ్యనాయుడు (బి.జె.పి), శ్రీ బి.వెంకటేశ్వరరావు (సి.పి.ఐ(ఎం)), శ్రీ పి.నాగేశ్వరరావు (సి.పి.ఐ), శ్రీ ఎం.ఓంకార్ (ఎం.సి.పి.ఐ), శ్రీ నర్సిరెడ్డి (జనతాదళ్), శ్రీ నజ్జీద్ (ఎం.ఐ.ఎం) తదితర నాయకులు ప్రసంగించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, సగం రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ, మరోసగం రాష్ట్రాన్ని నక్సలైట్లు ఏలుతున్నారని, ఈ విధంగా నక్సలైట్లను ఏలుకోమని డా. చెన్నారెడ్డి ఉదారంగా సగం రాష్ట్రాన్ని వారికి దానం చేశారని వారు అన్నారు.

తమకు ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డిమీద వ్యక్తిగతంగా ఎలాంటి ద్వేషంలేదని, "చెన్నా" పోయినా "జన్నా" వచ్చినా ఈ ప్రభుత్వంలో ఎలాంటి మార్పురాదని అన్నారు.

ప్రజాసమస్యల్ని పక్కకుపెట్టి ముఠా తగాదాలతో, అంతఃకలహాలతో కొట్టుకోవడం కాంగ్రెస్(ఐ) పార్టీ సంస్కృతి అని వారు విమర్శించారు.

మండలాలు, సింగిల్ ఎంట్రీలు రద్దవుతాయో, వుంటాయో తెలీక అయోమయపరిస్థితిలో వాటి అధ్యక్షులు వుండటంతో గ్రామీణ ప్రాంత పనులన్నీ స్థంభించిపోయాయని వారు తెలిపారు.

ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అమెరికాలో శస్త్ర చికిత్స చేసుకోవడానికి వెళ్తున్నప్పుడు, రాష్ట్రానికి "ఇన్‌ఛార్జి" మంత్రిని పెట్టకపోవడానికి కారణం ఆయన తిరిగి వచ్చేసరికి ఆయన పార్టీవారే ఆయనను పదవినుంచి "డిస్‌ఛార్జి" చేస్తారేమోనని భయంవల్లనే అని అన్నారు.

గ్రీన్ కార్డులను ఎరివేయవద్దని, ఉర్దూ-తెలుగు భాషలకోసం జారీ చేసిన జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఏకపక్షంగా అన్ని పార్టీలు కలిసి రద్దు చేసిన పరోల్ పట్వారీ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించడం భూస్వామ్య వ్యవస్థకు తిరిగి ప్రాణం పోయడమేనని వారు విమర్శించారు.

ఈ ప్రభుత్వంలో ఇవినీతికి అంతులేకుండా పోయిందని, దాన్ని అందరూ కలిసికట్టుగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం తమ స్వార్థం కోసం నక్సలైట్లతో కుమ్మక్కై సామాన్య జనాన్ని హింసిస్తుందని, తలలు, చేతులు ప్రజాస్వామ్యస్థానాల పేరుతో నరికి వేయిస్తుందని వారు ఆరోపించారు.

రాష్ట్రంలోని అనేక మంది ఎస్.పి.లు, డి.ఎస్.పి.లు, సి.ఐ.లు తదితర పోలీసు అధికారులు నక్సలైట్లకు భయపడి, వారికి లొంగిపోయి పనిచేస్తున్నారని వారు ఆరోపించారు.

ప్రభుత్వం ఇదేవిధంగా ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రతిపక్షాలు ఈ ధర్నా కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ఉధృతం చేస్తుందని వారు హెచ్చరించారు.

వక్తలకు మధ్య, మధ్య కార్యకర్తలు మైకు ముందుకు వచ్చి పెద్ద- ఎత్తున నినాదాలు చేశారు.

"చెన్నా పాలన నీతి రాష్ట్రమంతా అవినీతి!", "మాండలిక రాజ్యాంగ విధానం-కొనసాగించాలి!", "క్షీణించిన శాంతి భద్రతలు పునరుద్ధరించాలి!" తదితర నినాదాలు చేశారు.

అపశృతిలో ఓంకారనాదం

ఎం.సి.పి.ఐ నాయకుడు శ్రీ ఎం.ఓంకార్ తన ప్రసంగం మధ్యలో "తెలుగుదేశం పార్టీలో నక్సలైట్లు సగం మంది ఉండటం మా జిల్లా ప్రత్యేకత" అన్నప్పుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులనుంచి వ్యతిరేకత వచ్చింది.

"అది అబద్ధమైతే ఆ తరువాత మీరు ఖండించుకోండి" అని శ్రీ ఓంకార్ మెల్లగా పక్కకు తిరిగి అన్నారు.

ఈ పరిస్థితిలో శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ఏదో సర్దిచెప్పడంతో పరిస్థితి మళ్ళీ మామూలుకు వచ్చింది. ఆ తరువాత శ్రీ ఓంకార్ మళ్ళీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

పదిడిమాండ్లసాధనకు ప్రతిపక్షపార్టీల ధర్నా. చిత్రంలో శ్రీయుతులు చంద్రబాబు, బాబుల్‌రెడ్డి, రాఘవరెడ్డి, విద్యాసాగర్‌రావు, దత్తాత్రేయ, బి.వి. మోహనరెడ్డి, అల్లాడి రాజకుమార్ ప్రభృతులు వున్నారు

రైలుప్రమాదాల్లో పరిహారం 2 లక్షలు

న్యూఢిల్లీ, జూన్ 28: రైలుప్రమాదాల్లో మృతుల బంధువులకు బాధితులెవ్వరికి పరిహారాన్ని పెంచుతూన్నారేగాని ప్రయాణీకులకు, అలాగే దుర్వినియోగంచేసే సిబ్బందికి కఠినశిక్షలు విధించే విషయాన్ని జూలై 1 నుండి అమలులో రైల్వేశాఖ ఒక నోటిఫికేషన్ చేసింది.

1890నే ఈ కొత్త చట్టం అమలులోంది. కొత్త చట్టం ప్రకారం మార్పులతో చెయిన్ పుల్లర్ తప్ప యిప్పుడు యిస్తున్న పరిహారంపాయలను రు. 2లక్షలకు టికెట్టు లేకుండా గాని, సరియైన టికెట్ లేకుండా ప్రయాణంచేస్తుంది సమాలుచేసే అదనపు 0 నుండి రు. 50లకు పెంచ్యా సిబ్బంది పట్టుకొనక ముందేలేని ప్రయాణీకుడు ఆ నిష్క్రమించినా తక్కువ జరిమానాపేందుకు అవకాశంలేదు.

అలారం చైనును దుర్వినియోగం చేసినవారికి ఒక సంవత్సరం శిక్షగాని, పెయ్యిరూపాయలు జరిమానాగాని, లేదా రెండూగాని విధించవచ్చు. మొదటిసారిగా ఈ తప్పు చేసినవారికి రు 500 జరిమానా విధించవచ్చు.

రైలు ప్రమాదాల్లో గాయపడిన వారికి యిచ్చే పరిహారం కూడా పెంచారు. ఇది రు. 15 వేలు మొదలుకొని రూ. 2 లక్షలదాకా వుంటుంది. డ్యూటీలోవున్న రైల్వే సిబ్బంది విషయంలో కూడా పరిహారం యిదే విధంగా వుంటుంది. రైల్వేలో ప్రమాదకరమైన పరుకులను తీసుకుపోయేవారికి మూడేండ్లు శిక్ష లేదా రు. 1000 జరిమానా, లేదా రెండూ విధించవచ్చు. రిజర్వుడు టికెట్‌ను బదలాయిస్తే మూడు నెలలు శిక్ష, రు. 500 జరిమానా లేదా రెండూ విధించవచ్చు. రైల్వే టికెట్లను అక్రమంగా అమ్మేవారికి మూడేండ్లు శిక్ష, రు. 10 వేలు జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

పౌరులహత్యవాస్తవమే

కొలంబో, జూన్ 28: శ్రీలంకలో గెరిల్లాలపై భద్రతాదళాలు జరుపుతున్నదాడిలో పౌరులను కూడా హత్యచేసినట్లు ప్రేమదాస ప్రభుత్వం గురువారం అంగీకరించింది. ఇది సైలన్‌ల పొరపాటని రక్షణశాఖ ఉపమంత్రి రంజన్ విజేరత్నే ఆరోపించారు. 1640 మంది సైనికులతోసహా అనేకమంది పౌరులు 17 రోజులయుద్ధంలో మరణించారు.

ప్రభుత్వదళాల చేతిలో ఎంతమంది మరణించింది విజేరత్నే చెప్పలేకపోయారు. వారి మరణంవల్ల వివరాలు వ్యక్తం చేశారు. బాంబుదాడులలో 'నాపాం' ఉపయోగించినట్లు ప్రత్యక్షులు చేసిన ఆరోపణను ఆయన ఖండించారు.

హెలికాప్టర్ గన్‌షిప్‌లు గుర్తించని లక్ష్యాలపై కాల్పులు జరపవని రక్షణశాఖ కార్యదర్శి జనరల్ సిరిల్ రణతుంగే స్పష్టం చేశారు. తాము తమ ప్రజలను వంచిదలచుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు.

ఒక రిపోర్టరు అడిగిన ప్రశ్నపై ఆయన ఈ వ్యాఖ్య చేశారు. గెరిల్లాల లక్ష్యాలు లేని తూర్పుశ్రీలంకలోని ఒక గ్రామంపై రెండు హెలికాప్టర్లు 15 నిముషాలపేపు ఆపకుండా కాల్పులు జరపడాన్ని తాను చూసినట్లు ఆ రిపోర్టర్ చెప్పినపుడు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ పత్రికాప్రతినిధులను గొనిపోతున్న ఒక వాహనంపైకూడా హెలికాప్టర్లు కాల్పులు జరిపాయి. అయితే అదృష్టవశాత్తు ఏ ఒక్కరు గాయపడలేదు.

ఇదిలావుండగా గెరిల్లాలతో దీర్ఘకాలిక పోరాటానికి ప్రభుత్వం సిద్ధపడుతోంది. సింహళయువకులను, ఇతరులను ఇబ్బడిముబ్బడిగా చేర్చుకుంటోంది. ఇప్పటివరకు 12,000 మంది సింహళ యువకులు స్వచ్ఛందంగా సైన్యంలో చేరినట్లు సైనికవర్గాలు తెలిపాయి.

శరణార్థిశిబిరాలలో నాలుగులక్షలమంది

శ్రీలంక ఈశాన్యప్రాంతంనుండి సుమారు 4 లక్షల మందిని శరణార్థి శిబిరాలలో చేర్చారు. అక్కడ గెరిల్లాలకు, ప్రభుత్వదళాలకు మధ్య పోరు జరుగుతుండడంతో వీరందరూ శరణార్థ శిబిరాలకు తరలివచ్చారు.

రేషన్ దుకాణాలనుంచి వస్తున్న డిమాండ్, అధికారుల సమాచారాన్ని బట్టి ఇన్ని లక్షల మంది అక్కడ చేరారని అంచనా వేస్తున్నారు. ఒక్క జాఫ్నాజిల్లాలోనే 25,000 కుటుంబాలు నగరము వల్లరేసి సభ్యులతో అక్కడి శిబిరాలకు చేరుకున్నాయి.

తావూ, హెగ్డే చెట్టాపట్టాల్!

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 28: అంతరాత్మ ప్రబోధానికీ నైతిక విలువలకూ ప్రాధాన్యత ఇచ్చే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే సమస్యల ప్రాతిపదికపై సమస్యాత్మక రాజకీయాలను అక్కరాలా అమలు జరిపే ఉపప్రధాని దేవీలాల్‌కు మధ్య రాజీ కుదిరిందంటే ముక్కుపై వేలు వేసుకోనివారు వుండరు. అయితే రాజీ కుదిరింది. ఇది ఎలాంటి రాజీయో ఇంకా తెలియరాలేదు.

కర్ణాటక శాసనసభ సమావేశం టెలిఫోన్ టాపింగ్‌లపై జరిపిన వర్చ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ శ్రీ హెగ్డేను సిండుసభలో నిలబెట్టి నైతికవ ప్రస్తావరణం చేసినరోజరాత్రే శ్రీ హెగ్డే నేరుగా బెంగుటూరుసిటీర్లలోని జిందాల్ ప్రకృతి చికిత్సా కేంద్రానికి వెళ్ళి శ్రీ దేవీలాల్ దర్శనం చేసుకున్నారు. ఉభయ నాయకులూ దాదాపు గంటసేపు మాట్లాడుకున్నారు. ఏమి మాట్లాడుకున్నారో తెలియదు. అనేక విషయాలు మాట్లాడుకున్నాం అన్నారు శ్రీ హెగ్డే. అంతకు మించిన వివరాలు చెప్పలేదు.

ఆ మరునాడు శ్రీ హెగ్డే తమ నివాసంలో జనతాదళ్ నాయకులకు విందు చేశారు. ఈ విందులో అందరినీ ఆకర్షించిన వ్యక్తి శ్రీ రంజిత్‌సింగ్. దేవీలాల్ కుమారుడు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ చౌటాలా సోదరుడు.

ఈ విందులో పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు సమాధానం యిస్తూ శ్రీ రంజిత్‌సింగ్ హెగ్డే దేవీలాల్ మధ్య సంబంధాలు సాఫీగా ఉన్నాయనీ ముందు కాలంలో మరింత సాఫీగా ఉండగలవనీ అన్నారు. అంతేకాదు కర్ణాటకలో పార్టీని పటిష్టం చేయటానికి ఈ ఉభయనాయకులూ కలిసి పర్యటించగలరన్నారు.

నమ్మశక్యంకాని ఈ మాటలు విన్న విలేఖరులు ప్రకృతి చికిత్సా కేంద్రంలో జరిగిన సమావేశంలో హెగ్డే దేవీలాల్ మధ్య రాజీ కుదిరిందా అని ప్రశ్నించారు. వారిద్దరి సంబంధాలూ సాఫీగా వుంటుంటే రాజీ కుదిరిందా అన్న ప్రశ్న ఏమిటని శ్రీ రంజిత్‌సింగ్ ఎదురుప్రశ్న వేశారు.

అవకాశవాద రాజకీయాల్లో అసాధ్యమన్నది లేనేలేదని అందరికీ తెలిసిందే. అయితే నైతిక విలువలు పల్లించే శ్రీ హెగ్డే తటాలున జిందా తిప్పడానికి కారణం ఏమిటన్నది ప్రశ్న.

ఈ విషయంలో పుణ్యం కట్టుకున్నది శ్రీ వీరేంద్రపాటిల్. శ్రీ రామకృష్ణ హెగ్డే ముఖ్యమంత్రిగా వుండగా అప్పటి పోలీసు రహస్య సమాచార విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ 1986 జూన్ 30వ తేదీన రాసిన ఒక పత్రం టెలిఫోన్ టాపింగ్‌లకు సంబంధించిన ఫైలులో వుందని శ్రీ పాటిల్ కర్ణాటక శాసనసభలో శ్రీ హెగ్డే సభలో వుండగా వెల్లడించారు.

"టాప్ చేయవలసిన టెలిఫోన్ నెంబర్ల జాబితాముంచి ఏ నెంబర్లు తొలగించాలి, జాబితాకు ఏ నెంబర్లు చేర్చాలి అనే విషయం ముఖ్యమంత్రితో సంప్రదించి నిర్ణయించవలసిందిగా నాకు సలహా ఇచ్చారు" అని ఐ.జి. ఆ పత్రంలో పేర్కొన్నారు.

ఈ పత్రం రాసిన అధికారి మారిపోయి ఆయన స్థానంలో వచ్చిన శ్రీ ఎం.ఎస్.రఘురామన్ 1988 జూన్ 14న తనముంచి చార్జి తీసుకుంటున్న శ్రీ వసంతకుమార్‌కు రాసిన నోట్‌ను కూడ శ్రీ వీరేంద్రపాటిల్ సభకు చదివి వినిపించారు.

టెలిఫోన్ టాపింగ్ పద్ధతిని ముఖ్యమంత్రి అనుమతితో కొనసాగించాలని, టాప్ చేసిన టెలిఫోన్ సంభాషణల క్యాసెట్లను "సీలు చేసిన కవర్లలో మాత్రమే" ముఖ్యమంత్రికి పంపించాలని శ్రీ రఘురామన్ శ్రీ వసంతకుమార్‌కు ఈ నోట్ ద్వారా తెలియజేశారు.

ప్రస్తుతం హోంగార్డ్స్ ఐ.జి.గా వున్న శ్రీ రఘురామన్‌కు టెలిఫోన్ టాపింగ్ ఆదేశాల మీదుగానే జారీ చేశారో, ముఖ్యమంత్రి ఆదేశంపై జారీ చేశారో తెలపవలసిందని తమ ప్రభుత్వం ఒక లేఖ రాసిందని అందుకు సమాధానం ఇస్తూ శ్రీ రఘురామన్ 1962లో టాపింగ్‌లు ప్రారంభమైనప్పటినుంచి ముఖ్యమంత్రి ఆదేశాలపై మాత్రమే ఆ పని జరుగుతూ వచ్చిందనీ తానూ అదే పద్ధతి అనుసరించానని తెలియజేసినట్లు శ్రీ పాటిల్ వెల్లడించారు.

టాపింగ్ ఫైళ్లలో శ్రీ హెగ్డే చెప్పిన విడిపత్రాన్ని గురించి తమ ప్రభుత్వం ఆరా తీయగా అలాంటి విడిపత్రం ఏమీలేదని ప్రస్తుత రహస్య సమాచార విభాగం అధినేత శ్రీ డి.శ్రీనివాసన్ తెలిపారని అంటూ శ్రీ పాటిల్ శ్రీ శ్రీనివాసన్ రాసిన లేఖను కూడా చదివి వినిపించారు.

విడిపత్రం అంటే నంబర్ లేని పత్రం అని శ్రీ హెగ్డే వివరించబోగా శ్రీ పాటిల్ అడ్డుతగిలి "విడిపత్రాన్ని శ్రీ బొమ్మై చూపినట్లు మీరు చెబుతున్నారేగాని శ్రీ బొమ్మై పెదవి మెదపటంలేదు" అన్నారు. అంతటితో శ్రీ హెగ్డే నైతిక పత్రావరణం పూర్తయినట్లే భావించవచ్చు.

విడిపత్రమంటే 1986 జూన్ 30వ ఇంటిలిజెన్స్ ఐ.జి. రాసిన పత్రం అని శ్రీ హెగ్డే ఉద్దేశ్యం కావచ్చు. ఫైలులోని అన్ని పత్రాలపై నంబర్లు వుంటే ఈ పత్రంపై నంబర్ లేదని శ్రీ బొమ్మై తనతో చెప్పారంటారు శ్రీ హెగ్డే. అయితే శ్రీ బొమ్మై ఇప్పుడు ఆవిషయం తనకు జ్ఞాపకం లేదంటున్నారు.

కేంద్రంనుంచి కర్ణాటకకు వచ్చి కొంతకాలం తరువాత కేంద్రానికి వెళ్ళిన ఒక ఐ.పి.ఎస్. అధికారి ఈ నోట్ రాశారని శ్రీ హెగ్డే పీక్ పత్రికకు ఇచ్చిన

(మిగతా 8వ పేజీలో)

విశ్వాసప్రకటనతో అసమ్మతి బేజారు

చెన్నాయే మా ముఖ్యమంత్రి!

అంతా బలవంతమే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికే తాను విధేయుడినని, ఆయనే తన నాయకుడని, రాష్ట్ర కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్ పార్టీలో డా. చెన్నారెడ్డికి మరొక ప్రత్యామ్నాయనాయకుడు ఉండబోరని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖమంత్రి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు అన్నారు.

ఈ రోజు ఇక్కడ ఆయన నివాసంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్‌పార్టీలో 180 మందిలో 165 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి నాయకత్వంపట్ల విధేయతతో ఉన్నారని అన్నారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికి వ్యతిరేకంగావున్న వారంతా అభివృద్ధి నిరోధకులని మంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి వంటి సమర్థవంతుడు, పరిపాలనాదక్షతగలనాయకుడు కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్‌పార్టీలో మరొకరులేరని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి అనుభవంగల నాయకుడు అని, అనేక ఉద్యమాలను నడిపి ప్రజాభిమానం చూరగొన్న

మొక్కపాటి

వ్యక్తి అని, ఎటువంటి అటుపోటులు వచ్చినా తట్టుకునే ధీశాలి అని మంత్రి శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికి

(మిగతా 7వ పేజీలో)

అసమ్మతి ఎరగను!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: కాంగ్రెస్(ఐ) పార్టీకి అధినాయకుడు శ్రీ రాజీవ్‌గాంధీయేనని ఆయన నిర్ణయమే మాకు శిరోధార్యమని, శ్రీ రాజీవ్ ఎట్లా చేయమని ఆదేశిస్తే ఆ విధంగానే వ్యవహరిస్తామని లఘుపరిశ్రమలమంత్రి శ్రీ మహ్మద్‌జానీ తెలిపారు.



మహ్మద్‌జానీ

ఈ రోజు సచివాలయంలో ఆయన పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ మాపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీయే సుప్రీం అని అన్నారు.

కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్‌పార్టీలో అసమ్మతివాదుల కార్యకలాపాల విషయం తనకు తెలియదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అమెరికానుంచి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివస్తారని రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళతారని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అమెరికాకు వెళ్ళిన తరువాత ప్రభుత్వ పైళ్ళు కదలడంలేదని కొందరుచేస్తున్న ఆరోపణలను ఆయన ప్రస్తావిస్తూ అటువంటివి కొట్టిపాటి పైళ్ళు కదలకుండావుంటే ఉండవచ్చునని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అమెరికా పర్యటన మానవతాదృష్టితో చూడాలని మంత్రి అన్నారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో అసమ్మతి రాజకీయాలతో తనకు సంబంధంలేదని తన మంత్రిత్వశాఖ ద్వారా ప్రజలకు

(మిగతా 7వ పేజీలో)

సారంగంద్వారా కోటస్వాధీనానికి యత్నం

ఉత్తరప్రాంతంలో జాఫ్నా కోటను కాపాడుకోవడానికి శ్రీలంక ప్రభుత్వ దళాలు నానాపాట్లు పడుతున్నాయి. ఒక సారంగం త్రవ్వి తద్వారా కోటను స్వాధీనం చేసుకోవాలని తమిళ గెరిల్లాలు చేసిన ప్రయత్నాన్ని ప్రభుత్వదళాలు పమ్ముచేసినట్లు అధికారులు గురువారం చెప్పారు.

బుధవారం సాయంత్రం బాగా చీకటిపడిన తరువాత కోటలోకి సారంగం త్రవ్వడానికి తమిళగెరిల్లాలు ప్రయత్నించారు. కోటపై నుండి వెంటనే సైనికాల్పులు జరిపి వారిని తరిమికొట్టారు. కోటలోకి సారంగం త్రవ్వి దానిని స్వాధీనం చేసుకోవాలని గెరిల్లాలు వ్యూహం పన్నారు.

బట్టికలోవ పూర్తిగా అదుపులో వుందని సైన్యం ప్రకటించింది. ఇక్కడ సుమారు 17 రోజులపాటు అంతర్యుద్ధం జరిగి అత్యధిక ప్రాణనష్టం సంభవించింది. తమిళగెరిల్లాలకోసం భద్రతాదళాలు ఇక్కడ ఇంటింటి గాలింపు జరుపుతున్నట్లు స్థానికులు కొందరు చెప్పారు.

(మిగతా 7వ పేజీలో)

కర్ణాటక 'దళ్' ఎన్నికవాయిదా

బెంగుళూరు, జూన్ 28: జనతాదళ్ కర్ణాటకశాఖకు గురువారం జరగవలసిన కార్యవర్గ సభ్యుల ఎన్నిక వాయిదా పడింది. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అందిన కమ్యూనికేషన్ మేరకు ఎన్నికలు వాయిదా పడ్డాయి.

రాష్ట్ర పార్టీవర్గాలు ఎన్నికకు పూర్తి సన్నద్ధమయిన తరువాత ఈ ఎన్నిక వాయిదా వేయవలసిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. పార్టీ రిటర్నింగ్ అధికారి శ్రీ మధుదండావతే స్థానిక ప్రెస్‌డెండింగ్ ఆఫీసర్ వి.ఎస్. కృష్ణయ్యర్‌కు ఈ సందేశం పంపారు. ఎన్నిక తిరిగి జూలై 8వ జరగవచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రధాన పదవులకు వ్యక్తులను నియమించడంలో అగ్రనాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ఎన్నిక అనివార్యమయింది. ఇది అందరికీ అధికకుతూహలాన్ని కూడా కల్గించింది.

డా.చెన్నారెడ్డికి విందు

హైదరాబాద్, జూన్ 28: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డి గౌరవార్థం న్యూయార్క్‌లో గతరాత్రి డా. టి.తె.రావు విందు చేశారు. డా.చెన్నారెడ్డికి బ్రూక్లిన్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స జరిపిన డా.ఫ్రీడ్‌మన్ తదితర డాక్టర్లు ఈ విందుకు హాజరయ్యారు. ప్రస్తుతం న్యూయార్క్‌లో వున్న డా.బెజవాడ గోపాలరెడ్డి, చెన్నారెడ్డి కుటుంబసభ్యులు కూడా విందులో పాల్గొన్నారు.

డా.టి.తె.రావు బ్రూక్లిన్‌లోని న్యూయార్క్ ఆరోగ్యకేంద్రం స్టేట్ యూనివర్సిటీ నెప్రాంజి యూనిట్ అధ్యక్షులు.

సరస్వతి కెనాల్ 'భగీరథుడు' వేణుగోపాలాచారి

(6వ పేజీలో)

మధ్యాహ్నం
సెం.గ్రే.
రాదు 31.2
సం-వర్జ్యం
శుక్రవారం
తేదీ సం. ఆషాఢ
శు. నవమి: వ:
ఉ.శ: సా. 7-30;
వ. 4-40 మొదలు.
క్షణం
ఉదేనయం ఉత్తరాలు కావలిస్తే ఖర్చు అవుతుంది...

[illegible]జీవ్‌గాంధీ 10వ వర్ధంతి సందర్భంగా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐ.ఎన్.టి.యు.సి కార్యకర్తలు రక్తదానం చేస్తున్న దృశ్యం. చిత్రంలో [illegible] శిబిరం నిర్వహించిన ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వై.[illegible]బ్బయ్య, రక్తదానం చేస్తున్న ఐ.ఎన్.టి.యు.సి పట్టణ అధ్యక్షుడు శ్రీ [illegible], జిల్లా అధ్యక్షుడు శ్రీ పి.ఖలీముల్లాఖాన్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ [illegible], శ్రీ రామలింగయ్య, జిల్లా కార్యదర్శి శ్రీ బి.రామచంద్ర, పట్టణ [illegible] శ్రీ నజీర్‌బాషా, శ్రీ రవీంద్ర వున్నారు



ఆలేరువాగునుంచి ఇసుకరవాణా: రైతులఆవేదన

ఆలేరు, జూన్ 28: [illegible] పదేళ్ళుగా నల్లగొండ జిల్లా ఆలేరు [illegible]నుండి ఇసుకను హైదరాబాద్‌కు [illegible] చేస్తుండటంతో వాగునామకొని [illegible] ఎకరాలకు నీరందించే బావుల్లో [illegible]కుట్టం పడిపోయిందని, సేద్యం కావ[illegible]సిన భూములు బీళ్ళుగా పడి ఉంటు[illegible]న్నారని, రైతులు విరక్తాలంగా ప్రభు[illegible]త్వానికి మొరపెట్టుకుంటున్నా ప్రతిఫ[illegible]లితం లేకుండా పోతున్నదని, ఆ మధ్య ఇసుక [illegible]లను పోనీయకుండా రైతులు, ప్రజలు [illegible]తోడడంతో తాత్కాలికంగా నిలిచిపో[illegible]యా, మళ్ళీ ఈ మధ్య తిరిగి సజావుగా [illegible]తోందని రైతులు అంటున్నారు. [illegible]వాగు రూపాయలతో నిర్మించిన రోడ్డు [illegible] కృంగికూలిపోవడానికి కారణం ఇసు[illegible] విచక్షణగా రవాణాచేయడం తప్ప తీయడ[illegible] మేరకు వారంటున్నారు. ఈ బ్రిడ్జిని [illegible] మధ్యనే వ్యయప్రయాసలకోర్చి పున[illegible]ర్నిర్మించారని, రైతు బ్రిడ్జిగింది ఇసుక [illegible]తా తొలిగిపోయి గండ్లు పడుతున్నా [illegible]డం, ఇవన్నీ ప్రత్యక్షంగా చూస్తూ కూడా ప్రభుత్వం ఆలేరు వాగు నుంచి ఇసుక రవాణా కంట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడం శోచనీయమని వారు అన్నారు.

ఇసుక రవాణాకు నిరసనగా ఉద్యమం

ఈ నెల 25న జరిగిన సమావేశంలో ఆలేరు మండలాధ్యక్షుడు శ్రీ ఎస్.ఎట్టయ్య మాట్లాడుతూ ఇసుక రవాణా వల్ల రైతులు తీవ్రంగా నష్టపడుతున్నారని, వెంటనే దీన్ని ఆపాలని అన్నారు. సి.పి.ఎంకు చెందిన శ్రీ రాజయ్య ఇసుకరవాణా ఆపకపోతే ప్రజలే ప్రతిఘటిస్తారన్నారు. కళాశాల డబ్బుకోసం ఇసుక రవాణాకు ఒప్పుకోవడం మంచిదేనా? ఇక్కడ మంచిదైనా మరో విధంగా నష్టం కలిగిస్తే ప్రమాదమనంటే దని సి.పి.ఐకి చెందిన శ్రీ కె.వీరారెడ్డి అన్నారు. బి.జె.పి.ఎం.కు చెందిన శ్రీ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ ఇసుక రవాణా ఆగేదాకా తాము పోరాడడానికి సిద్ధంగా వున్నామన్నారు.

పాలిటెక్నిక్‌లో పంతుళ్లులేరు, పాఠాలు జరగవు

నంద్యాల, జూన్ 28: నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వుందని, క్లాసులు, ప్రాక్టికల్స్ జరగక విద్యార్థులు నష్టపోతున్నారని, ఈ విషయాలపై టెక్నికల్ బోర్డ్ డైరెక్టర్‌కి విన్నవించినా పోమీ ఇచ్చి మిన్నకుండిపోయారని, అనేక మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఆరోపించారు. కళాశాల రోడ్డు మరమ్మత్తు చేయించడంలేదని, వర్షాకాలం విద్యార్థినీవిద్యార్థులకు ఆ రోడ్డువెంట రావడం నరకంగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. (కం)

దగాతూకాలతో మోసగిస్తున్నారు

మిర్యాలగూడ, జూన్ 28: నల్లగొండ జిల్లాలోని పలు మండల కేంద్రాల్లోను, వివిధ గ్రామ ప్రాంతాల్లోను కొందరు వ్యాపారస్తులు తప్పుడు తూనికరాళ్లు, తక్కువ కొలతలున్న పాలను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.

తూనికలు, కొలతలు తనిఖీ చేసి అవకతవకలను అరికట్టవలసిన అధికారులు పట్టణ ప్రాంతాలకే పరిమితం కావడంతో గ్రామ ప్రాంతపు ప్రజలు వ్యాపారస్థుల మోసాలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల విద్యుక్తాజ్ఞత, అమాయకత్వాన్ని అసరాగా చేసుకొని కొందరు వ్యాపారస్తులు తప్పుడు తూనికలు, కొలతలతో వస్తువులను అమ్మడమేకాకుండా, ఆ వస్తువులను ఎక్కువ ధరలకు విక్రయిస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు.

కొందరు వ్యాపారస్తులు కల్తీ సరకులను నాణ్యతగల వస్తువులుగా విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఆహారకల్తీ నిరోధకశాఖ, తూనికలు, కొలతలశాఖ అధికారులు ఇలాంటి వ్యాపారస్తులనుండి మామూళ్లు తీసుకోవడం వల్ల వాళ్ళను చూసిచూడనట్లుగా వదిలివేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులకు మామూళ్ళు చెల్లిస్తున్నాం కదా అని వ్యాపారస్తులు బాహాటంగానే వినియోగదారుల్ని మోసగిస్తున్నట్లు తెలుస్తోంది.

వారానికి ఒకరోజు జరిగే సంతల్లో ఈ మోసం పరాకాష్ఠకు చేరుకుంటోంది. వివిధ పల్లె ప్రాంతాలలోని ప్రజలు నిత్యావసర వస్తువులను ఈ సంతల్లోనే కొంటూ వుంటారు. చాలా రద్దీగా వుండే ఈ సంతల్లో వ్యాపారస్తులు వినియోగదారులను చాలా సులభంగా మోసగిస్తున్నట్లు తెలుస్తోంది. మోసాలకు పాల్పడే వ్యాపారుల ఆటకట్టించి గ్రామీణ ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత తూనికలు, కొలతల శాఖ, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులపై వున్నది. ఇలాంటి వ్యాపారస్తులనుండి అధికారులు లంచాలకు ఆశపడకుండా నిజాయితీతో వ్యాపారులను తనిఖీ చేసి కఠినంగా శిక్షించాలని వినియోగదారులు కోరుతున్నారు. (కం)

ప్రేమ విఫలమై గిరిజన యువతి ఆత్మహత్య

రంపచోడవరం, జూన్ 28: (నవవార్త) : ప్రేమ విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్న గిరిజన యువతి ఉదంతమిది. మారేడిమిల్లి గ్రామానికి చెందిన కుమారి గొర్లె కాంతామణి (20) శుక్రవారం రాత్రి గన్నేరు పప్పుతిని ఆత్మహత్య ప్రయత్నం చేసింది. ఆదివారం మధ్యాహ్నంకు ఆమె పరిస్థితి విషమించడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం రంపచోడవరం ఆస్పత్రికి తరలించారు. రంపచోడవరం ఆస్పత్రిలో ఆమె మరణించింది. దూడ వీర్రాజు అనే యువకుడు తనను ప్రేమించి, మోసగించాడని కాంతామణి పోలీసులకి ఇచ్చిన మరణ వాంగ్మూలంలో పేర్కొంది. దిక్కుతోచని స్థితిలో తానే పనికి పాల్పడ్డానన్నది. మృతదేహాన్ని సోమవారంనాడు పోస్టుమార్టానికి పంపి, మారేడిమిల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మిర్యాలగూడ రైలుకు ఎక్కువ చార్జీ వసూలు చేస్తున్నారు

మిర్యాలగూడ, జూన్ 28: బీబీనగర్-నడికుడి రైలు మార్గంలో మిర్యాలగూడ ద్వారా ప్రస్తుతం నడుస్తున్న ప్యాసింజరు రైలు చార్జీలను దూరాన్నిబట్టికాక అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ రైలుమార్గంవల్ల సికింద్రాబాద్-గుంటూరు మధ్య దూరం 100 కి.మీ తగ్గి చార్జీ తగ్గుతుందన్న ప్రయాణీకుల ఆశలు వమ్మయినాయి. అయితే సికింద్రాబాద్ నుండి గుంటూరుకు 26 రూపాయల చార్జీ వసూలుకు బదులు 30 రూపాయలు వసూలు చేస్తున్నారు. అదనపుచార్జీల వసూలును నిలుపుచేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు. (కం)

కాంగ్రెస్ [illegible] బహిష్కరణ

గుంటూరు, జూన్ 28: (నవవార్త) : కాంగ్రెస్ పార్టీకి అప్రతిష్ఠ తెస్తున్న మంత్రి శ్రీ జానీని వెంటనే మంత్రివర్గం నుంచి తప్పించాలని, లేకపోతే కాంగ్రెస్ నుండే బహిష్కరించాలని సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నగర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ తన్నీరు సీతారామయ్య మంగళవారం నాడిక్కడ డిమాండు చేశారు.

యూత్‌కాంగ్రెస్ సిటీ కమిటీని పూర్తిగా రద్దుచేస్తూ శ్రీ ఎ. సాంబశివరావును అధ్యక్షునిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు, ఎం.ఎల్.ఏ. శ్రీ కన్నాలక్ష్మీనారాయణ ఇటీవల ప్రకటించిన విషయం తెల్సినదే. అయితే తనే అధ్యక్షుడునని శ్రీ తన్నీరు ప్రకటించుకొన్నారు.

బాధితులకు న్యాయం జరిగేవరకు గెడ్డం తీయననటం చూస్తే చెన్నారెడ్డి [illegible] నాయ[illegible] క్షంగా [illegible]యం జ[illegible] ప్రక్క[illegible]నన్నారు. [illegible]కులు ఉం[illegible]లుగుదే[illegible] రాలున్నాయ[illegible] దగ్గర [illegible] శ్రీ రోశయ్య, రాజకీ[illegible] ఆయనపై శ్రీ [illegible]పోకపో[illegible] సృష్టించి నైతిక [illegible]ర్పు పుచ్చుకొన్నాడన్నారు. [illegible]నే పో[illegible]

జిల్లాలో ఇటీవల [illegible] బదిలీలలో కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నాలుగునెలల క్రితం సాధిగా గుంటూరు లాలాపేటకు ఎస్.ఐ. శ్రీ నాగేశ్వరరావు [illegible] రోజుల క్రితం కొత్తపేటకు వెంటనే సర్వరావుపేటకు బదిలీ అయినారని, అలాగే తెలుగుదేశం నాయకుడు కుమ్మక్కయి నరసంపాలెం ఎస్.ఐ.ని బదిలీ చేయించారన్నారు.

దినఫలం

శుక్రవారం 29-6-1990

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. ఆషాఢ మాసం, శు. సప్తమి : శుక్రవారం.

1990 సంవత్సరం జూన్ 29 శుక్రవారం. శుక్ర: శు. సప్తమి వ. 2-58, ఉ.వ: సా.7-30, వర్జ్యం : తె. 4-40 మొదలు.

1990 సంవత్సరం జూన్ 30 శనివారం. శని: శు. అష్టమి సా. 4-25, పాన్ప: రా.9-41, శేష వర్జ్యం : 6-24 వరకు.

మేషం : ముద్రణాయంత్రాంగాన శ్రమించువారికి అనుకూలదినం. రాజకీయ నాయకులకు మేలు. ప్రభుత్వాదరణ నిర్వడనున్నది కొందరకు.

వృషభం : రాజకీయంగామేలు. ఆశయసిద్ధి అపూర్వ వస్తు సేకరణకు అస్కారం. ప్రజారంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. గమనించాలి. సుఖ శాంతులు, వృత్తివికాసం.

మిధునం : అయినవారి సంబంధమో, మిత్రుల సంబంధమో విశ్వయంకానున్నది. అభిమానించేవారున్నారు. ఆశయసిద్ధికి అనుకూలం.

కర్కాటకం : సభామర్యాదయున్నది వ్యాపారరంగాన లాభమున్నది. మిత్రాన కూలతయున్నది. రాజకీయంగా ప్రసిద్ధి యున్నది.

సింహం : విరోధివర్గమున్నదిగదా! బహుజాగరూకతతో సంచరించవలసిన సమయం. అనుకూల వార్తాస్రవణం.

కన్య : వృత్తియందు వికాసం. ఆగిపోగలదనుకొన్న ఉద్యోగం సాగిపోవటం గమనింపగలుగుతారు. విద్యావేత్త పరిచయం, వత్తికాదిపతులకు అనుకూలత చెప్పదగినదినం.

తుల : బహుదూరం వెళ్ళవలసిన అగత్యం. జాయింటు వ్యాపారాభివృద్ధి, అయినవారి సంబంధం నిశ్చయం కావటం, గమనింపదగిన అంశం, గ్రహించాలి.

వృశ్చికం : ధనలోపం లేదు. వృత్తిలోపం లేదు. సభా గౌరవం, ఉత్తములు స్నేహం, నూతనాంశాలు గ్రహించటకు అస్కారం. అయినవారికి సంబంధం నిశ్చయం.

ధనుస్సు : ఉద్యోగ విరమణకు దెంగ అవసరం. ఇంకా కొంతకాలం మేలుగా ఉంటుంది. ధనలోపం లేదు. కళారంగానుకూలత యున్నది. రాజకీయవాదులకు మేలైన సమయం.

మకరం : సభాగౌరవమున్నది. యత్నకార్యసిద్ధి, దూరప్రాంతాలనుండి బంధుమిత్రులు రాగలరు. ఉత్తరామూలంగా ఫలువిషయాలు గ్రహిస్తారు.

కుంభం : [illegible] సుకరం, సోదరానుకూలత గల దినం.

మీనం : [illegible] ప్రసిద్ధి ఏర్పడనున్నది. రాజవాదులకుమేలు, వృత్తియందు వృద్ధి. చాలాలంగా యింటికు హాజరుగా యిల్లు చేరుతారు.

-విద్వాన్ కోటంగయ్యశాస్త్రి

పరిశ్రమలస్థాపనలో స్థానికులకే అవకాశం

విశాఖపట్నం, జూన్ 28: (నవవార్త): విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు అనుబంధ పరిశ్రమల స్థాపనలో అవకాశం స్థానికులకు ఇవ్వాలనే విషయాన్ని [illegible] యాజమాన్యంతో చర్చించానని, 200 అనుబంధ పరిశ్రమల అవసరం స్టీలు ప్రాజెక్టుకు ఉందని, ఇప్పటికే 25 అనుబంధ పరిశ్రమలకున స్టీలుప్లాంటు యాజమాన్యం స్థానికులకు అవకాశం కల్పించిందని చిన్న పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మహమ్మద్ జానీ బుధవారం నాడు ఇక్కడ విశాఖపురుల సమావేశంలో చెప్పారు.

ప్రస్తుతం స్టీలుప్లాంటుకు అవసరమైన భాగాలకొనుగోలు కలకత్తా నుండి జరుగుతోందని, అక్కడినుండి వచ్చే వస్తువులు తక్కువ ధరలకు లభ్యమవుతున్నాయని స్టీలుప్లాంటు యాజమాన్యం చెబుతోంది. అందుకు కారణం అక్కడ పేల్చుటాక్సు తక్కువని మంత్రి అన్నారు. వారితో పోటీగా నిలిచేందుకు, విశాఖ స్టీలుప్లాంటు అనుబంధ పరిశ్రమలకు పేల్చుటాక్సు ప్రత్యేకంగా తగ్గించేందుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు.

స్టీలుప్లాంటు అనుబంధ పరిశ్రమల విషయాలు పరిశీలించేందుకు ఒక లైజన్ ఆఫీసర్‌ను కూడా విడుదలిస్తామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఎ.పి.ఎస్.టి.ఎఫ్.సి. ద్వారా పరిశ్రమల స్థాపనకు రు. 300 కోట్లు రుణ సహాయం చేస్తున్నట్లు మంత్రితెలిపారు. ఇంతవరకూ రు. 32 కోట్లు పరిశ్రమలకు సబ్సిడీగా ఇవ్వడం జరిగిందన్నారు.

కేంద్రం రూపొందించిన నూతన పారిశ్రామిక విధానం బహిర్గతం అయితే రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం లభిస్తుందని, కాగా దేశ పారిశ్రామిక పటంలో ఆంధ్రప్రదేశ్ సముచిత స్థానం పొందే అవకాశం వుందని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో ఖాయిలాపడ్డ పరిశ్రమలు 6 పేలు వున్నాయని, అందులో సగానికైనా పునరుద్ధరణకు యోగ్యమైనవని మంత్రి అన్నారు. ప్రైవేటు పారిశ్రామికులు కూడా ఈ యూనిట్లు తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు.

పునరుద్ధరించిన యూనిట్లకు 25 శాతం విద్యుత్‌ను మొదటి సంవత్సరం ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు. అయితే పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం తమ ప్రభుత్వ విధానం కాదని మంత్రి అన్నారు.

ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల గురించి మాట్లాడుతూ, గత ఏడాది ఈ పరిశ్రమలకు రు. 5-97 కోట్లు వ్యయం చేయగా, ఈ ఏడాది రు. 13-24 కోట్లు బడ్జెట్ కేటాయింపు జరిగిందని, ఇదిగాక రు. 3 కోట్లు అదనపు బడ్జెట్టు ఖాదీ గ్రామీణ బోర్డు మంజూరు చేసిందని అన్నారు. మైనారిటీలు, చేతివృత్తుల వారికి రు. 2.25 కోట్ల రుణాల ప్రత్యేక బడ్జెట్‌కు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు జరిగిందని, ఈ కార్యక్రమం క్రింద హైదరాబాద్, కర్నూలు, గుంటూరు జిల్లాలను రాష్ట్రంలో మైనారిటీ జిల్లాలుగా గుర్తించడం జరిగిందన్నారు.

కడప, నిజామాబాద్ జిల్లాలను కూడా వీటిలో చేర్చాలని కోరామని, ఈ రెండు జిల్లాలకు కేంద్రం అనుమతి లభించవలసి వుందని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమం క్రింద రు. 16కోట్లు రుణాలు వివిధ శాఖల నుండి లభించే అవకాశం వుందని మంత్రి చెప్పారు. చేతివృత్తుల వారికి రు. 2 వేల నుండి 30 వేల వరకు రుణ సహాయం ఇవ్వడానికి నాబార్డ్ అంగీకరించిందని, ఈ రుణాలు జాతీయ బాంకులద్వారా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీటిపై విధించే 10 శాతం వడ్డీలో ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమలబోర్డు 6 శాతం భరిస్తుందని, మిగిలిన 4 శాతం వడ్డీని ఋణగ్రస్తులు భరించాలని మంత్రి తెలిపారు.

బంటనగరాలలో సినిమాలు

తెలుగు

పురుషోత్తముడు - వెంకటేశ, విజయలక్ష్మి, షెహనాషా, స్వామి (నవత్‌నగర్)
జన్మస్థానం - శాంతి, రాజేశ్వర్, మీరాఢీలక్స్, మేనక, నవరంగ్, రామచంద్ర, శ్రీరమణ, సత్యం, విమల్, లక్ష్మీకళ, శ్రీనివాస (రామచంద్రాపురం)
ప్రజలమనిషి - సంధ్య 70, రాజధాని, అమరావతి, ద్వారకామాయి
ఆడది - దీపక్,సురేష్,గంగ
నేటిరాక్షసులు - సత్యగిరి, మనోహర్, రామచంద్ర, అప్పర, వెంకటాద్రి, కిడ్‌మహల్
మనసుమమత - శ్రీనివాస, శోభన, కోదాండ్, అంజలి, మీర్, శ్రీదేవి, శ్రీనివాస (ఉప్పల్), జ్యోతి(రామచంద్రాపురం)
రౌడీయిజంవర్ధించాలి- దేవి70, ప్రశాంత్, అంజ
బాగస్వామి - సుదర్శన్70,సంపూర్ణ, షాధియేటర్
[illegible] - సంధ్య35
ప్రజాప్రతిఘటన - శ్రీకృష్ణ చిత్రమందిర్(ఉప్పల్)
100వ శతాబ్దం - తారకరామ, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
[illegible] - సుభాష్
[illegible] - పల్లవీడీలక్స్
[illegible] - శారద
[illegible]రుడుఅతిలోకసుందరి- ఓడియన్
[illegible] - సుదర్శన్35
[illegible] - బాలాజీ
[illegible] - రామ్
ముకద్దర్‌కాబాద్‌షా - పరమేశ్వరి
తుమ్‌మేరేహో - రామకృష్ణ35
మేరాజవాల్ - ప్యాలెస్
పోలీస్‌పబ్లిక్- ప్రతాప్, యాదగిరి
పాప్‌రాజ్ - జమ్మిద్
స్వర్గ్ - ఆరాధన
ఆగ్రిదోస్త్ - లత
మైనేప్యార్‌కియా - రామకృష్ణ70, మిలన్, గోకుల్
అప్పారావు - శివ

ఇంగ్లీషు

హాట్‌ఫీవర్ - పాలిమార్, లాంబా, కమల్, రాజ్యలక్ష్మి (ఉప్పల్)
మాగ్నిఫిసెంట్ బాడీగార్డ్స్- కుమార్70, ఆనంద్
ఎమరాల్డ్‌పారెస్ట్ - స్టైర్లింగ్
లైసెన్స్‌టుకిల్ - సంగీత్70, సూర్య70
దిహిల్స్ హేవ్ "ఐ"స్ - పద్మావతి
స్పింక్స్ - స్కైలైన్
వెల్‌కంటు 18 - సూర్య35
సీడెవిల్స్ - లైట్‌హౌస్

ఉదయంఆటలు

తెలుగు

పురుషోత్తముడు - సుదర్శన్ 70
కర్తవ్యం -సంధ్య 35
ఆడది - ప్రశాంత్
ప్రజలమనిషి - అజంతా
నాగపొర్ణమి -లత
మనసుమమత - సుభాష్
సిద్ధార్థ - తారకరామ,మంజు
జగదేకవీరుడుఅతిలోకసుందరి - సత్యరాజ్
చిలిపిపెళ్లాం - సుదర్శన్35

హిందీ

దిల్ - కుమార్70
సచ్ - పరమేశ్వరి
అప్పారాజా - ప్యాలెస్
చాందినీ - సప్న
పోలీస్ పబ్లిక్ - సంతోష్

ఇంగ్లీషు

మెకన్నాస్‌గోల్డ్ - సంగీత్70

హిందీ

[illegible] - మహేశ్వరి, మంజు, శ్యామ్, తిరుమల
[illegible] - వెంకటరమణ, రామా
[illegible] - సంతోష్,అజంతా, అల్కా, సుప్న, సప్న, సత్యరాజ్, రాజాదీలక్స్, గీత(రామచంద్రాపురం)

సినిమా సినిమా సినిమా



కృష్ణ, విజయనిర్మల

జూన్ 29న 'ప్రజలమనిషి'

కృష్ణ సమర్పణలో శ్రీ విజయకృష్ణా మూవీస్ పతాకంపై మహిళా దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో తయారయిన సెంట్‌మెంట్-యాక్షన్ చిత్రం 'ప్రజలమనిషి' జూన్ 29న విడుదలవుతోంది.

'ప్రజలమనిషి'గా కృష్ణ నటించిన ఈ చిత్రంలో హీరో నరేష్ లాయర్‌గా నటించారు. ప్రముఖ నటి విజయనిర్మల పోషించిన పోలీస్ ఆఫీసర్ పాత్ర ఈ చిత్రానికి హైలెట్ అవుతుంది. రజని, మీనా కథానాయికలుగా నటించిన ఈ చిత్రంలో కోట శ్రీనివాసరావు, ప్రభాకరరెడ్డి, గిరిబాలు, సింహపురి సుధాకర్, బాబూమోహన్, పృథ్వీ, రాణా, స్పందన, మధుబాలు, డిస్కోశాంతి, కుయిలీ శ్రీలత తదితరులు ఇతరముఖ్య పాత్రలు పోషించారు.

ఈ చిత్రానికి కథ, మాటలు : పల్నాటి వెంకట్రావు, పాటలు : వేటూరి, సంగీతం : శంకర్‌గణేష్, కెమెరా : పుష్పాల గోపీకృష్ణ, కళ : భాస్కరరాజు, ఫైట్స్ : త్యాగరాజన్, డాన్స్ : శ్రీను, మేకప్ : సి. మాధవరావు, కో-డైరెక్టర్ : టి. మాధవరెడ్డి, అసోసియేట్స్ : టి. ఉదయభాస్కర్, జాస్తి వి.ఎస్. చౌదరి, ప్రొడక్షన్ మేనేజర్స్ : పి. రాము, మురళి, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : టి. సత్యనారాయణ, స్టిల్స్ : టి. శ్యామలరావు.

నిర్వహణ : ఎస్. రవికుమార్
సహనిర్మాత : ఎస్. రఘునాథ్
నిర్మాత : ఎస్. రమానంద్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం : విజయనిర్మల.

రాధ "పోలీస్ ఇన్‌స్పెక్టర్"

రాధ నాయికగా బాలాజీ వెంకటరమణ క్రియేషన్స్ అందిస్తున్న చిత్రం "పోలీస్ ఇన్‌స్పెక్టర్"కి ఒక భయంకర స్మగ్లర్‌కి మధ్య జరిగే సంఘర్షణ ఈ చిత్రం. రాధ, విజయశాంతి ఆ పాత్రలు నటించారు. మిగిలిన పాత్రలను మాధురి, డిస్కో శాంతి, రాధారవి నటించారు.

వసంతకుమార్, రాజశ్రీ, గంగై అమరన్ ఈ చిత్ర సాంకేతికవర్గం. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మణివణ్ణన్.

త్వరలో విడుదల కానున్న ఈ చిత్రాన్ని కర్నూలుకు చెందిన సాయిప్రసాద్ సారథ్యంలో చైతన్య మూవీ మీడియా పతాకంలో సాంబశివారెడ్డి, వీరారెడ్డి సమర్పిస్తున్నారు. నిర్మాత: కె. నారాయణరెడ్డి.

-కె. ఉమామహేశ్వరరావు

గోదావరిలో "ధర్మా" క్లైమాక్స్ చిత్రీకరణ

యాక్షన్‌కింగ్ కె.ఎన్.ఆర్.దాను నిర్మిస్తున్న తాజా చిత్రం "ధర్మా" క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ రాజమండ్రిలో జరిగింది. రాధ, నాగేంద్రబాబు, రామ్‌కేశవ్, మీనా, మాణిక్ ఇరాని, అరుణకుమార్, వెంకట్రావు, భీమేశ్వరరావులతోపాటు 12 మంది సైటర్స్ పాల్గొన్న ఈ క్లైమాక్స్ సన్నివేశాలను గోదావరి నదిలో రెండు పంట్లు, విక్టోరియా లాంచ్‌లపై భారీ ఎత్తున చిత్రీకరించారు.

క్లైమాక్స్ షూటింగ్ జరుగుతుండగా తిక్కడికి వెళ్లిన ఈ విశేషాలతో కె. ఎన్.ఆర్.దాన్ ముచ్చటిస్తూ ఇది మూవింగ్ క్లైమాక్స్. గోదావరిలో లాంచి, పంట్లు స్పీడ్‌గా వెళ్తుంటే. వాటిమీద ఈ సైట్ చిత్రీకరించడం చాలా రిస్క్ అయినా, వెరైటీకోసం ఇంత దూరం వచ్చాం. రొటీన్‌గా బాంబులు- బ్లాస్టింగ్స్‌తో క్లైమాక్స్ సన్నివేశాలను చూసి బోర్ ఫీలవుతున్న ఆడియన్స్‌కు థ్రిల్ కలిగించడానికే డిఫరెంట్‌గా ఈ క్లైమాక్స్ ప్లాన్ చూసి తీస్తున్నాం. రాధికు ఈ చిత్రం పూర్తి వెరైటీ. సాధారణంగా రాధను పాటల కోసమే కొంతమంది చెడతారు. అయితే ఈ చిత్రంలో రాధకు ఒక్క పాటకూడా లేదు. సరికొత్త రాధను ఈ చిత్రంలో చూడబోతున్నారు. అలాగే నాగేంద్రబాబుకు ఈ చిత్రం విడుదలయిన తర్వాత టాప్ హీరోగా గుర్తింపు వస్తుంది. చిరంజీవిని పెట్టుకొని నిర్మాతలు ఎలా డబ్బు చేసుకుంటున్నారో. భవిష్యత్తులో నాగేంద్రబాబుని పెట్టుకొని కూడా నిర్మాతలు సొమ్ము చేసుకుంటారు. నాగేంద్రబాబుకు మంచి ఫ్యూచర్ ఉంది. ఈ చిత్రంతో రాధ తమ్ముడు రామ్‌కేశవ్‌ని తొలిసారిగా పరిచయం చేస్తున్నాం. ఈ చిత్రం ద్వారా ప్రభాకర్ అనే కెమెరామెన్‌ను, పీటర్స్ అనే సంగీత దర్శకుడ్ని పరిచయం చేస్తున్నారం. నా దర్శకత్వంలో రాబోతున్న ఓ వెరైటీ యాక్షన్ చిత్రం యిది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ అందుకుంటుంది అన్ని నమ్మకం నాకుంది" అన్నారు. కె.ఎన్.ఆర్.దాన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాణమవుతున్న ఈ చిత్రానికి కథ-స్క్రీన్‌ప్లే-నిర్మాత-దర్శకత్వం : కె.ఎన్.ఆర్.దాన్.

-బి.ఎ.రాజు

"ధర్మా"లో రామ్‌కేశవ్, చలపతిరావు

సినిమా సినిమా సినిమా

చిలిపిపెళ్లాం విజయంఊహించు - భానుప్రియ

భానుప్రియ అత్యున్నతంగా నటించిన మహత్తర చిత్రం "చిలిపి పెళ్లాం" విజయభేరిని మ్రోగిస్తున్న విషయం పాఠకులకు తెల్పింది.

ఈ విజయాన్ని పురస్కరించుకొని ఈ మధ్య పత్రికా విశేషకుల బృందం మద్రాసులో భానుప్రియను కల్సింది.

చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగులో తను నటించిన చిత్రం విజయవంతం కావడం తాలూకు ఆనందరేఖలు ఆమె వదనంలో స్పష్టంగా కన్పించాయి. ఈ విజయంపై ఆమె వ్యాఖ్యానం ఇలా ఉంది.

"నేను తమిళంలో ముందు పరిచయం అయినా నాకు స్టార్ వాల్యూ వచ్చింది తెలుగులోనే. మళ్లీ ఒక తమిళ చిత్రం తెలుగులో ఇలా రీసివ్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. తెలుగులో 'స్వర్ణకమలం' [illegible] ట్టినట్టే తమిళంలో [illegible] నాకు చాలా అవార్డులు తెచ్చి [illegible] తెలుగులో ఈ చిత్రం [illegible] నేను ముందే ఊహించాను [illegible] అవుతుందని ఊహించలేదు. [illegible] మీద, ఈ చిత్రం మీద [illegible] నమ్మకం ఉండబట్టే ఈ [illegible] తెలుగులో నేనే డబ్బింగ్ చెప్పాను.

తెలుగులో భానుప్రియ [illegible] చిత్రాలు ప్రస్తుతానికి 'రాక్షసుడు', 'జయసింహా', 'ఏసిడిపంటలు', 'కిరాయి[illegible]' [illegible] దలకు సిద్ధంగా వున్నాయి. ఈ మంచి నటి ఆరు తమిళ రెండు హిందీ చిత్రాల్లో [illegible] త్వరలో ఒక మలయాళ చిత్రం చదోతోంది.

బిజీ బిజీ సురేష్

నిన్నటి తమిళ హీరో సురేష్ నేటి తెలుగు హీరోగా చాలా బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తెలుగులో విభిన్న పాత్రలు నటిస్తూ ఎంతో బిజీ అయిపోయారు. ఈ సంవత్సరాతం వరకు పది చిత్రాలకు అయన కాల్షీట్లు ఇచ్చేశారు.

విజయరేఖ నాయికగా నటించే 'అంకితం', చిత్రం, టీనా ఫిలిం రామానాయుడు సారథ్యంలో అందించే 'పుట్టింటి పట్టుపీర' చిత్రం, లక్ష్మీదీపక్ దర్శకత్వంలో తయారయ్యే 'ఇంటింటా దీపావళి' చిత్రాలు షూటింగ్‌లు పూర్తి చేసుకున్నాయి. జంధ్యాల 'శరీర్ స్పెషల్' చిత్రం, రమ్యకృష్ణ నాయికగా ఉషాకిరణ్ మూవీస్ చిత్రం షూటింగ్‌లు జరుపుకుంటున్నాయి.

సితార నాయికగా సురేష్ గారు ఎం.ఎస్. గోపీనాథ్ చిత్రం, కాట్రగడ్డ రవితేజ దర్శకత్వంలో నరసింహారెడ్డి నిర్మించే చిత్రం నాయికగా పద్మాలయా నిర్మించే నిక్కీ ఫిలిం సర్క్యూట్ స్కోప్‌లో కె. విజయభాస్కర్ దర్శకత్వంలో నిర్మించే భారీచిత్రం, నారాయణరావు దర్శకత్వంలో చిత్రం సురేష్ తాజాగా అ

నిలువునా చీలనున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ

మాస్కో, జూన్ 28:

వచ్చేసోమవారం మాస్కోలో జరగనున్న సోవియట్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఎస్‌యు) సమావేశంలో పార్టీ చీలికకు నాంది జరగవచ్చని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీ సంస్కరణ చేస్తానని వడుం లిగించి ముందుకు వచ్చిన గోర్బచేవ్‌ను అది ఇప్పుడు పెను భూతంలా బెదిరిస్తోంది.

పార్టీ సమావేశం జరగడానికి కొద్ది రోజులముందు రష్యా కమ్యూనిస్టుపార్టీ ఏర్పడిన మాస్కోలో కేంద్రనాయకులకు మరింత ఆందోళనకరంగా మారింది. రష్యా కమ్యూనిస్టుపార్టీలో సాంప్రదాయులందరూ చేరివున్నారు. పార్టీలో గోర్బచేవ్ చేస్తున్న సంస్కరణలు నచ్చని వారందరూ పార్టీని వీడిపోయే ప్రమాదం దీనివల్ల ఉత్పన్నమైంది.

మరోవైపున సోవియట్ పార్లమెంట్ అధ్యక్షుడు ఎలిత్సిన్ అతివాదులందరినీ కూడగడుతున్నాడు. గోర్బచేవ్ వత్తిడక మారిని సంస్కరణలు అమలుచేస్తున్నాడని ఆయన విమర్శించాడు. దీనితో పాటు కమ్యూనిస్టుపార్టీలో ఇంకా సమర్థులున్నారంటూ పార్టీ సదస్సు ఏడవరోజు దీనా వరోక్షంగా గోర్బచేవ్‌ను ఎలిత్సిన్ హెచ్చరించారు.

ఒకవొక సమయంలో పార్టీ పదవి త్యాగంచేయగలనని గోర్బచేవ్ వీరం దరినీ బెదిరించారు. అటువంటివాడు పార్టీలో ఇప్పుడు చీలికతేవడానికి సమయం కాదంటూ పార్టీ గడ్డపై కూడా కొనసాగుతానని ప్రకటించాడు. ఇటువంటి పరిస్థితులలో పార్టీ అస్థిత్వంకాక, పార్టీ పతనమే నవాలుగా నిలిచేలా కనబడుతోంది.

నేటివరకు పార్టీలో మేధావులు, విద్యావంతులు, ఇతర రంగాలలో ప్రముఖులు ఉన్నారు. గోర్బచేవ్ సంస్కరణలమీద నమ్మకం ఉండడం దీనికి ఒక కారణం కాగా మరో దారిలేకపోవడం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అయితే పరిస్థితి క్రమంగా మారి రాజకీయతెరపై మరో రెండు క్రొత్తపాత్రలు వచ్చి వారిని ఆకర్షిస్తున్నారు. అవి ఎలిత్సిన్, రష్యా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు పాలొజ్‌కోవ్‌లు.

పాలొజ్‌కోవ్ కోటీ పది లక్షల మంది రష్యా కమ్యూనిస్టు వ్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. పార్టీలో గోర్బచేవ్ సంస్కరణలు నచ్చక బ్రెజ్నేవిజం, స్టాలినిజంలవల్ల మక్కువచూపుతున్న వారందరినీ ఆయన అమితంగా ఆకర్షిస్తున్నారు. ఈ వర్గాలు త్వరలో ఆయన్ను స్థానానికి అంటుకున్న ఇనువరజనులా ఆయన వెనుక చేరడం ఖాయమనే భావిస్తున్నారు.

ఇక ఎలిత్సిన్‌పార్టీని మాత్రమేకాక గోర్బచేవ్‌ను కూడా నవాల్‌చేస్తున్న స్థితిలో నిలబడ్డారు. అధికారంపై పార్టీ పెత్తనంపోవాలని ఈ వర్గం ఢంకా మ్రోగించి చెబుతోంది. వాస్తవ ప్రజాస్వామ్యం, మార్కెట్ ఎకానమీ నెలకొనాలంటే ఇది మాత్రమే మార్గమని వారంటున్నారు.

పార్టీలో ఏ వర్గాలు ఎటువచ్చినా పూర్తిగా అస్థిత్వం కోల్పోని కమ్యూనిస్టుపార్టీ మాత్రం ఆకలిగొన్న బెబ్బులిమాదిరిగానే ఉంటుంది. సైన్యం వ్యాయవ్యవస్థ పోలీసులు, కె.జి.బి. పరిశ్రమలు మొదలైన రంగాలపై పార్టీకి ఇంకా గుట్టి పట్టు ఉండడంవల్ల అది ఏ విధంగానైనా స్థవర్తించే ప్రమాదముంది. ప్రస్తుతం గోర్బచేవ్ ఆయన వర్గానికి స్థానిక పార్టీ నాయకత్వానికి ప్రభుత్వాధినేతలమకాదని త్రోసివుచ్చే అధికారం ఉంది. అయితే వాస్తవానికి దీనిని అమలు జరపవలసిన వారు స్థానికులే అవుతారు.

ఏటన్నిటినీ దృష్టిలోపెట్టుకునే ఎలిత్సిన్ పార్టీ అధికారాలు పరిమితం చేస్తూ రష్యన్ పార్లమెంట్‌లో ఒక తీర్మానం ఆమోదింపచేశారు. దీనితో అనేకరంగాలలో పార్టీ అధిపత్యానికి గండి పడింది. అయితే ఎలిత్సిన్‌ను వ్యతిరేకించే వారందరూ ఆ మాటను గట్టిగా చెప్పడానికి జంకుతున్నారు. ప్రజలనాడిని తెలుసుకోగల ఎలిత్సిన్ సత్తా, అతనికి ప్రజలనుండి లభిస్తున్న మద్దతు దీనికి ప్రధాన కారణాలు. ఏది ఏమైనప్పటికీ జూలై 2 నుండి జరిగే సమావేశాల సంతరం పరిణామాలు ఎలా ఉంటాయన్నది పరిశీలకులందరికీ సమాధానం దొరకని ప్రశ్నలాగే మిగిలిపోయాయి.

రష్యాలో 6 కోట్ల ఇళ్ల నిర్మాణం

లండన్, జూన్ 28:

ఇంగ్లాండ్-అమెరికా సంస్థల సహకారంతో భవిష్యత్‌లో ఇక్కలాది రష్యన్ కుటుంబాలవారికి ఇళ్ల నిర్మాణాలు జరుగనున్నాయి.

ఈ శతాబ్దాంతానికి రష్యాలో ఇళ్లకొరత తీర్చడానికి అధ్యక్షుడు మిహాయిల్ గోర్బచేవ్ ఒక సమగ్ర పథకం రూపొందించారు. ఇళ్లకొరత తీర్చడానికి [illegible] ఆరు కోట్ల ఇళ్లు నిర్మించాల్సి [illegible] అధునికయంత్రాల సహకారంతీసుకుంటారు.

ఇళ్ల నిర్మాణం త్వరితగతిన కొనసాగడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిన 'పెర్రాబ్లాక్' కంపెనీ బ్లాకుల తయారీ యంత్రాలను రూపొందించింది. ఆ యంత్రాలు డీసెల్ ఇంజన్లతో నడుస్తాయి. రష్యాలో ఈ రకమైన యంత్రాలు 90 వరకూ ఇళ్లనిర్మాణాలలో సమగ్రమై వున్నాయి. వీటిసంఖ్య 2 వేలకు పెంచనున్నారు. పెర్రాబ్లాక్ యంత్రాలను పునాదిగోడ దగ్గరఅమర్చుతారు. వీటివల్ల ఇరుత్వగ్గుతుంది. ఈ యంత్రం హైడ్రాలిక్ వత్తిడివల్ల ఖచ్చితమైన బ్లాకులు (గోడలు) తయారవుతాయి. ఇసుక, సిమెంట్ కలపడం, గోడలు నిర్మించిన తదుపరి అవి ఆరడానికి అవసరమైన నిర్లితకాలం అక్కరలేదు.

ఈ ఆధునికయంత్ర రూపకల్పకుడు రాబర్ట్‌గాన్ మొదటిసారిగా యంత్రాన్ని రష్యావారికి చూపించాడు. ఈ యంత్రం పనితీరుకు రష్యావారు ఎంతో అబ్బురపడుతున్నారు.

దక్షిణాఫ్రికాపై యూరప్ ఆంక్షలు యథాతథం

డబ్లిన్, జూన్ 28:

దక్షిణాఫ్రికా సంస్కరణల దిశగా వెయ్యి నిస్తున్నా, ఆ దేశంమీద విధించిన ఆంక్షల్ని ఇప్పుడిప్పుడే సడలించలేమని యూరపియన్ దేశాల కూటమి ఒక పత్రంలో ప్రకటించింది.

12 దేశాలకు చెందిన వాయకులు రెండురోజులు సమావేశమై నిన్న వుదయం ఒక పత్రం ప్రకటించారు.

"లక్కడ మార్పులు జరుగుతున్నాయని రూడి అయిన తరువాతే ఆంక్షల్ని మెల్లమెల్లగా తొలగించగలమని ఆ పత్రం పేర్కొన్నది. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు డిక్లార్క్ దక్షిణాఫ్రికాలో ఒక నూతన శకం ప్రారంభించారని రూడిగా చెప్పగలం" అని సమితి పేర్కొన్నది.

27 సంవత్సరాలు జైలులో మగ్గిన నెల్సన్ మండేలా అణిచివేతకు గురైన ఆక్షలాది దక్షిణాఫ్రికా ప్రజలకు ఉత్తేజంగా నిలిచి ఆదర్శప్రాయుడైన రాజకీయవేత్త అని సమితి అవత్రంలో ప్రకటించింది.

హింసను, హింసా సమర్థకులను తీవ్రంగా వ్యతిరేకించవలసినదిగా ఈ పత్రం అన్ని పార్టీలకూ పిలుపు ఇచ్చింది.

విశ్వదర్శనం

శ్రీలంకలోని తూర్పుబత్తికూలోవా మండలంలోని అడవులలో గస్తీ తిరుగుతున్న "తమిళపులి పిల్లలు"

అమెరికాలో విశృంఖల సెక్స్‌విహారులప్రదర్శనలు!

పాశ్చాత్య దేశాలలో సలింగ సంపర్కులు (హోమో సెక్సుయల్స్) గతంలో తమ సంగతిని చాలా గుట్టుగా ఉంచుకోవటానికి తంటాలుపడేవారు. అదే కాకుండా ఇలాంటివారిని సభ్య సమాజం కూడా 'చిన్నచూపు' చూసేది. దీనితో సంలింగ సంపర్కులు తమ కార్యకలాపాలను అతిరహస్యంగా సాగించుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. విశృంఖల సెక్స్ విహారం తమ జన్మహక్కు అని, దీనిని "రోత" అనే అధికారం ఎవరికీ లేదని వారు బాహాటంగా చెబుతున్నారు. "నేను విశృంఖల సెక్స్ విహారిని" అని వీళ్లు గర్వంగా ప్రకటించుకుంటున్నారు. ఈ విశృంఖల సెక్స్ విహారులలో వివిధ రంగాలలో నిష్ణాతులయిన "పెద్దమనుషులు" కూడా ఉండటం విశేషం !

అమెరికాలోని సలింగ సంపర్కులు ఏటా ఒకరోజున తమ అభిమానాన్ని చాటుకుంటూ నగరాలలో పెద్దమెత్తున ప్రదర్శనలు చేస్తూ ఉంటారు. వీటిని "గే పెరేడ్" అంటారు. ఇలాంటి ప్రదర్శనలు కడచిన వారాంతంలో అమెరికాలోని వివిధ నగరాలలో జరిగాయి. న్యూయార్క్ నగరంలో జరిగిన ప్రదర్శనలో 5,00,000 ల మంది సంలింగ సంపర్కులు, వారి కుటుంబ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

"మా బలం ఏమిటో, మా ఐకమత్యం, సంఘీభావం ఎలాంటిదో మా స్వాభిమానం ఎటువంటిదో ఈ ఒక్క సందర్భంలో మేము ప్రపంచానికి తెలియజేసుకుంటున్నాము. మేము రహస్య స్థావరాలలోకి వెళ్లలోము అన్న విషయాన్ని కూడా ప్రపంచానికి స్పష్టం చేయడానికే ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నాము" అని న్యూయార్క్ ప్రదర్శకుల ప్రతినిధి బిల్ ఆండర్సన్ చెప్పారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ప్రదర్శనలో 2,00,000 మంది పాల్గొన్నారు. ప్రదర్శనకు అగ్రభాగంలో "మేడ్‌మాక్స్" తరహాలో మోటారు సైకిళ్లపై వున్నారు. వీరిలో కొందరు అర్ధనగ్నంగా వున్నారు.

1980 ఆరంభంలో ఎయిడ్స్ వ్యాధి గురించి బయటకు పొక్కినప్పటి నుంచి, విశృంఖల సెక్స్ విహారుల ప్రదర్శనలో పాల్గొనే దిగంబరుల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఇప్పుడు కనీసం క్రిందిభాగంలో నయినా అచ్ఛాదన ఉంటోంది.

చికాగోలో లక్షమంది పాల్గొన్న ప్రదర్శనకు నగర మేయర్ రిచర్డ్-ఎం-డాలే నాయకత్వం వహించారు. శాన్ఫ్రాన్ సిటీ, మోంట్ పెలియర్, పెర్మవుంట్, డెన్వర్, అట్లాంటా, లాస్వెగాస్‌లలో కూడా ఈ విశృంఖల సెక్స్ విహారుల ప్రదర్శనలు జరిగాయి.

హవాయి దీవులలోని హోనొలూలూలో 500 మంది సలింగ సంపర్కులు నిర్వహించిన ప్రదర్శన యాత్రికులను ఎంతగానో ఆకర్షించింది. "మేము మీ పిల్లలం! మిగిలినవారు అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులను మాకూ సంక్రమింపజేయండి!" అని ప్రతిచోటా ప్రదర్శకులు నినాదాలు ఇచ్చారు.

ఆఫ్రికాపిల్లలను మింగుతున్న 'ఎయిడ్స్'

హరారే, జూన్ 28:

తూర్పు, దక్షిణాఫ్రికాలలో చాలా మంది పిల్లలు రుగ్మతులతో జన్మిస్తున్నారని, మొదటి పుట్టినరోజు వచ్చేటప్పటికే వాటి తీవ్రత పెరిగి ఎయిడ్స్‌గా స్పష్టంగా బయటపడుతున్నాయని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శిశు అత్యవసర నిధి(యునిసెఫ్) తెలియజేసింది.

ఆయా దేశాలలోని పిల్లలకు వారి క్షేమకోసం ప్రత్యేక కార్యక్రమాలు అవసరమని, దానితో వారి సమస్యలు ఈడేరుతాయని, తూర్పు, దక్షిణ ఆఫ్రికా దేశాలకు యునిసెఫ్ లేఖలురాసినట్టు జింబాబ్వే అంతర్ ఆఫ్రికా వార్తాసంస్థ (జయూనా) తెలిపింది.

జోహన్స్‌బర్గ్‌లో 20శాతం ఎయిడ్స్ కేసులు పిల్లలలోనే ఉన్నట్టు ఆధారాలు తెలియజేస్తున్నాయి. పిల్లలలో ఎయిడ్స్ వ్యాధిని గుర్తించటంలో లోగడార్జారన మార్గాలు అవలంబించటం లేదనేది దీని ద్వారా తేటతెల్లం అవుతున్నదని యునిసెఫ్ పేర్కొన్నది. తల్లులలోవున్న ఎయిడ్స్ వైరసేలు మాతృత్వ ఇతువులకు సంక్రమించడం వలన పిల్లలకు ఈ వ్యాధులు సోకుతున్నాయని అందులో చెప్పారు.

అయిదు సంవత్సరాలలోపు పిల్లలలో ఎయిడ్స్ వ్యాధి కేసులు పెరుగుతున్నవని, అంతేకాకుండా, ఈ ప్రాంతంలో చెవుడు, మలేరియా, టి.బి.లాంటి వ్యాధులు సంక్యరిత్యా రోగనిప్రతిరోధత్యా చాలా హెచ్చుగానే వ్యాప్తిచెందుతున్నాయని యునిసెఫ్ తెలియజేసింది.

ఈ ప్రాంతంలో శిశుసంరక్షణ కోసం అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగటంలేదు.

ఫ్రాన్స్ అణుపాటవ పరీక్ష

పారిస్, జూన్ 28:

ఫ్రాన్స్ మరోసారి అణువరీక్ష నిర్వహించింది. ఒక నెలలో ఇటువంటి ప్రయోగాలను జరపడం ఇది మూడవ సారని ఫ్రెంచ్ రక్షణశాఖ పేర్కొంది. 100 కిలో టన్స్‌కన్నా తక్కువైన శక్తి యీ పరీక్షవల్ల విడుదలైందని ప్రకటించారు. మంగళవారం పసిఫిక్ దీవిపై యీ పరీక్ష నిర్వహించారు.

చర్చిల్ వారసులకు మర్యాద, మన్ననలు!!

సర్ విన్‌స్టన్ లియోనార్డ్ స్పెన్సర్ చర్చిల్ బ్రిటిష్ ప్రధానిగా వున్న రోజులవి. 1944 జూలైనెలలో సర్‌చర్చిల్ చెకర్స్‌లోని అధికార విశ్రాంతి కేంద్రానికి వెళ్లి వారాంతాన్ని అక్కడ గడిపి తిరిగి కారులో లండన్‌కు బయలుదేరారు. జూలై ఆరంభంలోనే లండన్ మీద జర్మన్ వి-1 'బజ్ బాంబులు' దాడి జరిగింది. అంతకు ముందు నెల రోజుల క్రితమే మిత్రరాజ్యాలు జర్మన్ సేనలపై అమీతుమీ తేల్చుకునే విధంగా ఎదురుదాడి జరిపాయి. యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. చర్చిల్ బయలుదేరలోతుండగా ఆయన మనుమలు అంతా వచ్చి ఆయనను వారించుకుని 'తాతగారూ! లండన్ వెళ్లవద్దు! ఇక్కడే వుండిపొండి!' అని బ్రతిమలాడారు. చర్చిల్ వారిని వారించి బయలుదేరారు. దారిపొడవునా ఒక వేపు యుద్ధం గురించి, మరో వైపు మనుమళ్ల భవిష్యత్తు గురించి సర్ చర్చిల్ మథనపడుతూనే వున్నారని ఆయన కార్యదర్శి మూరిజన్ స్పైర్ తన డైరీలో వ్రాసుకున్నారు.

ఆ తరువాత కాలంలో సర్ చర్చిల్ మనుమళ్లు మొత్తం పది మంది పట్ల ఈ ప్రపంచం ఎంతో ఆదరాభిమానాలను చూపింది. ముగ్గురు మనుమల పేర్లు "హూ ఈజ్ హూ" గ్రంథంలో చోటు చేసుకున్నాయి. ఇద్దరు మనుమలు బ్రిటిష్ పార్లమెంటు సభ్యులయ్యారు. విన్‌స్టన్-ఎస్- చర్చిల్, నికోలస్ సోయమ్స్, కన్సర్వేటివ్ పార్టీ ఎం.పి.లుగా కొనసాగుతున్నారు.

చర్చిల్ వంశంలో మూడవతరం వారిలో వ్యాపారవేత్తలు, ఒక బారిస్టర్, ఒక జర్నలిస్ట్ కూడా వున్నారు. కాని ఎవరూ కూడా తమ తాతగారి అంతటి రాజకీయవేత్త, కళాకారుడు, ఉపన్యాసకుడు కాలేకపోయారు.

"మా తాతగారి శక్తి, స్తోమతులు నాకు లేవు! ఆ సంగతి నాకు తెలుసు" అని అంటారు శ్రీ నికోలస్ సోయమ్స్. శ్రీ సోయమ్స్ 1983లో కామన్స్ సభకు ఎన్నికయ్యారు. 'నా వయస్సు ఇప్పుడు 42 సంవత్సరాలు. ఈ వయస్సులోనే మా తాతగారు ఆర్థికమంత్రి పదవిని నిర్వహించారు. నేనింకా పార్లమెంటులో వెనుక సీట్లోనే వున్నాను' అని ఆయన చెప్పారు.

సర్‌చర్చిల్‌కి అయిదుగురు పిల్లలు. అందులో ఒక్కడే అబ్బాయి. ఆయన పేరు రాండోల్ఫ్ చర్చిల్. రాండోల్ఫ్ రెండు సార్లు వివాహం చేసుకున్నారు. రెండుసార్లూ విడాకులు యిచ్చారు. ఆయన ఒకసారి పోటీలేకుండా కామన్స్ సభకు ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు విన్‌స్టన్ చర్చిల్ (జూ) యిప్పుడు కామన్స్‌లో కన్సర్వేటివ్ పార్టీ ప్రతినిధిగా వున్నారు.

రాండోల్ఫ్ రెండో భార్య కుమారుడు చర్చిల్ మాక్‌నియోడ్ పశ్చిమ ఇంగ్లండ్‌లో "బాలల ప్రపంచం" అనే మేగ్‌జైన్‌ను నడుపుతున్నారు. రాండోల్ఫ్ చెల్లెలు డయానా చర్చిల్ 1965 లో ఆత్మహత్య చేసుకున్నది.

మరో సోదరి మేరీచర్చిల్ బ్రతికే వున్నది. ఆమె క్రిస్టఫర్ సోయమ్స్‌ని వివాహం చేసుకుంది. అయిదుగురుని కన్నది. మరో సోదరి సారా వలీ. ఆమె 1983 లో మరణించింది.

సర్‌విన్‌స్టన్ చర్చిల్ ఎప్పుడో కాలధర్మం చేసినా ఆయన ప్రభావం, మనుమలూ, మునిమనుమలూ, మనవరాండ్రపై ఇంకా పడుతూనే ఉంది. చర్చిల్ పంతతిగా ఎంతో గౌరవం ఆదరం లభిస్తోంది.

ఫ్రాన్స్‌లో కళాఖండాల చోరీలు

పారిస్, జూన్ 28:

ఫ్రాన్స్‌లో జరుగుతున్న కళాఖండాలు దొంగతనాలు గురించి ఇటీవల ఒక వివరణ పట్టికను ముద్రించారు.

ఈ వివరణ పట్టిక ప్రకారం కళాఖండాల ప్రదర్శనశాలలలోకంటే, వాటిని భద్రపరిచే స్థలాలనించే ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నట్లు కనుగొన్నారు.

ఈ వివరణ పట్టికల్ని బయటపరచడం ముద్రించి పోలీసులకు, మ్యూజియముల అధికారులకు, కస్టమ్స్ అధికారులకు, కళాఖండాల వ్యాపారులకు, వాటిని వేలం వేసే వ్యాపారికి, అనుభవజ్ఞులకు పంపిణీ చేసినట్లు ఆంతరంగిక మంత్రిత్వశాఖకు చెందిన ఆంద్రే ఫ్రెస్ పేర్కొన్నారు.

జాతీయ ప్రదర్శనశాలలు, ఆంతరంగిక మంత్రిత్వశాఖ కలిసి ముద్రించిన ఈ పత్రంలో 1979 నుంచీ 1989 వరకూ 200 దొంగతనాలు జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కళాఖండాల దొంగతనాలు అరికట్టటానికీ, తిరిగి అమ్మకుండా వుండటానికీ ఈ ప్రయత్నం చేసారు.

కళాఖండాల్ని సేకరించే వ్యక్తులు దొంగవస్తువు అని తెలిసి సిగ్గుతో కుండా వుండటానికీ, తమ అణచుకోవటానికి తాము ఈ

రాసామనీ పుస్తక రచయితలైన జాన్ మంక్, విన్సెంట్ పామార్ తెలిపారు.

ఫ్రెంచ్ మ్యూజియాలు అనేకం కళాఖండాల దొంగతాన్ని గూర్చి చర్చించుకోవటానికి ఇష్టపడటంలేదనీ, ఇందుకు ప్రధానకారణం సిక్కమమైన భద్రతా కారణాలు కొరవడటమే అని ఆ రచయితలు పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ఈ వివాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ, అయితే దొంగతనాలు మాత్రం తక్కువే అనీ ఆ నివేదిక పేర్కొన్నది.

అమెరికాలో అత్యధిక వర్షపాతం

వాషింగ్టన్, జూన్ 28:

అమెరికాలో ఈ సంవత్సరం అత్యధిక వర్షపాతం నమోదయ్యిందని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వర్షపాతం వల్ల పంటలు పుష్కలంగా పండుతాయని వారు అభిప్రాయపడ్డారు.

ఇనుపఖనిజం ఎగుమతులపై యంత్రాలదిగుమతి

న్యూఢిల్లీ, జూన్ 28:

ఇనుపఖనిజం ఉత్పత్తినంతటినీ ఎగుమతిచేస్తే వారు ఎగుమతులమొత్తం విలువలో 10 శాతం మేరకు యంత్రాలను విదేశాల నుండి దిగుమతి చేసుకోవచ్చు. దిగుమతి చేసుకున్న యంత్రాలపై సుంకం చెల్లించవక్కలేదు.

ఈ సుంకం మినహాయింపు గోవాలోని కంపెనీలకు పెద్దగా లాభదాయకం. ఆ రాష్ట్ర కంపెనీల నుండే 100 లక్షల టన్నులు ఇనుపఖనిజం ఎగుమతి అవుతుంది. అక్కడి నుండే ఎం.ఎం.టి.సి. మరో 20 లక్షల టన్నుల ఖనిజం ఎగుమతి చేస్తుంది. గోవా నుండి రూ. 200 కోట్ల విలువచేసే ఇనుప ఖనిజం ఎగుమతి అవుతుంది గనుక రూ. 20 కోట్ల విలువచేసే యంత్రాలను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవచ్చు.

ఈ వసతిని ఇనుపఖనిజం ఎగుమతులకు ప్రోత్సాహకాలను ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని తెలుస్తోంది. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ అరుణ్ నెహ్రూ పై విషయాలను సూచించారు.

జవుళి ఎగుమతులపై నిర్బంధాలతొలగింపు

న్యూఢిల్లీ, జూన్ 28:

తమ జవుళి ఎగుమతులపై నిర్బంధాలను 1997 ఆరురుకు నాలుగు దశలలో తొలగించేందుకు కొన్ని నిర్బంధాలను వెంటనే తొలగించేందుకు భారత్‌లో సమీ వర్తమానదేశాలు అంగీకరించాయి. జూలైలో ఉరుగ్వేలో జరుగనున్న సమావేశానికి ముందు యిలాంటి అంగీకారం కుదరడం విశేషం. 'గాట్' క్రింద జరగనున్న ఈ సమావేశంలో వర్తమాన దేశాలు కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని అభివృద్ధిచెందిన దేశాలు అంగీకరిస్తాయా అన్నది ప్రశ్నార్థకంగా వుంది. వర్తమాన దేశాల మార్కెట్లలోకి యిలాఖికంగా ప్రవేశాన్ని అనుమతిస్తే అభివృద్ధిచెందిన దేశాలు ఈ ఒప్పందాన్ని అంగీకరించవచ్చని తెలుస్తోంది.

వాణిజ్యవీధి

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, జూన్ 28:

నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, వస్త్రదినుసులు, మాసి విత్తుల క్వింటాల్ ధరలు యిలా వున్నాయి.

బియ్యం:	
,, (కొత్తవి)	రు. 325.00
కొన్నులెల్లని	రు. 290.00
పచ్చని	రు. 220.00
నల్లలు	రు. 220.00
రాగులు	రు. 190.00
మొక్కజొన్నలు	రు. 222.00
గోధుమ:	
షర్బతి	రు. 410.00
బన్సీ	రు. 390.00
కందిపేడలు	రు. 1240.00
ఉడ్డిపప్పు	రు. 995.00
పెసరపప్పు	రు. 1010.00
శనగపప్పు	రు. 1062.00
మినాపొర్ గ్రామ్‌దాల్	రు. 918.00
మాసివిత్తులు:	
పేరుపెసగవిత్తులు (80శాతం.జి.ఎ)	రు. 1000.00
మప్పులు	రు. 998.00
ఆముదాలు	రు. 640.00
కరడ్‌విత్తులు	రు. 600.00
మామిడి	
పేరుశనగమామిడి	రు. 2800.00
ఆముదం	రు. 1480.00
మప్పులమామిడి	రు. 3500.00
కిలోలు	
పేరుశనగపిట్టు 70శాతం.జి.ఎ	రు. 270.00
ఆముదం పిట్టు	రు. 112.00
ఎండుమిర్చి	
మొదటిరకం(నవ్వు)	రు. 850.00
ఉల్లిపాయలు	రు. 170.00
చింతపండు	రు. 900.00
పసుపు	రు. 715.00
వెల్లుల్లి	రు. 850.00
అల్లం	రు. 850.00
బెల్లం	
అనకాపల్లిరకం	రు. 650.00
ఉప్పు	రు 60.00
పత్తి-ఆర్-డి-30	రు 775.00
కోడిగ్రుడ్లు(డజన్)	రు 7.20
కూరగాయలు:	
ఉల్లగడ్డలు:	
సీతిందరాబాదు	రు 28.00
నల్లిమండి	రు 29.00
మీరాలంమండి	రు 29.00
టమేటోలు:	
మలక్‌పేట	రు 35.00
సీతిందరాబాదు	రు 22.00
నల్లిమండి	రు 25.00
మీరాలంమండి	రు 25.00
వంకాయలు:	
మలక్‌పేట	రు 22.00
సీతిందరాబాదు	రు 19.00

వెండి, బంగారు ధరలు

హైదరాబాద్

బంగారు(24క్యారెట్లు)10గ్రాములు	
కొనుగోలు ధర:	రు. 3140.00;
అమ్మకం ధర:	రు.3160.00,
శుద్ధమైన వెండి (కి.గ్రా.)	
కొనుగోలు ధర:	రు. 6550.00
అమ్మకంరేటు:	రు. 6600.00
చిల్లరధర:	రు. 67.00

బొంబాయి:

వెండి స్పాట్ (కి.గ్రా.)	
0.999 ఫైన్‌నెస్	రు. 6641.00;
0.916 ఫైన్‌నెస్	రు. 6621.00,
స్టాండర్డ్ బంగారం(10 గ్రా.):	
24క్యారెట్లు	రు. 3230-00:
22క్యారెట్లు(10గ్రా.):	
	రు. 2961-00.

4 ఏండ్లలో రూ.500 కోట్ల విదేశీపెట్టుబడులు

న్యూఢిల్లీ, జూన్ 28:

వచ్చే మూడు నాలుగేండ్లలో నేరుగా రూ. 500 కోట్ల విదేశీ పెట్టుబడులను సేకరించవచ్చని ప్రభుత్వం ఆశిస్తోంది. ఏయే పరిశ్రమలలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించవచ్చు. ఆ పరిశ్రమల జాబితాను తయారు చేయవలసిందిగా పరిశ్రమలశాఖను కేంద్రప్రభుత్వం కోరింది.

నూతన పారిశ్రామిక విధానం ప్రకారం ఒక పరిశ్రమకు అవసరమయ్యే పెట్టుబడిలో 40 శాతం వరకు విదేశీ పెట్టుబడులు వుండవచ్చు. అంతకు మించిన పెట్టుబడిని అనుమతించదగిన పారిశ్రామిక రంగాల జాబితాను రూపొందించవలసిందిగా కూడా కేంద్రం కోరింది.

మధ్యప్రదేశ్‌లో అమ్మకంపన్ను రాయితీలు

భోపాల్, జూన్ 28:

మధ్యప్రదేశ్ బడ్జెట్‌లో ప్రాంతీయ మందులు, హైడ్రోగులు వాడే పేస్ మేకర్స్, కృత్రిమ కవాటాలపై అమ్మకంపన్ను పూర్తిగా మినహాయించడం జరిగింది. కిరాణా సరుకులపై యిప్పుడు 4శాతం మాత్రమే అమ్మకంపన్ను వుంటుంది. 2వ షెడ్యూలులో పేర్కొనబడని సరుకులపై అమ్మకంపన్ను 8 శాతానికి తగ్గించబడింది. అన్ని రకాల గోడగడియారాలు, చేతి గడియారాలు, అన్నిరకాల ఎలక్ట్రానిక్ సరుకులపై 4శాతం అమ్మకంపన్ను వుంటుంది. అన్నిరకాల పాదరక్షలపై పన్ను 8 శాతానికి తగ్గించారు. వెండి, బంగారు నగలపై అమ్మకంపన్ను 1శాతానికి, వెండి, బంగారాలపై 0.5 శాతానికి, వజ్రాలు మొదలైన రాళ్లపై 4 శాతానికి అమ్మకంపన్ను తగ్గించబడింది. కత్తినగలు కొనుగోలు చేసేందుకు వాడే పాతనగలపై కొనుగోలుపన్ను వుండదు.

భూమి మరో శుక్రగ్రహంగా మారిపోతుందా?

అంతకంతకు అనేక వాతావరణ మార్పులకు లోనవుతున్న భూమి అతికి అనిర్లు చిమ్మే శుక్రగ్రహం మాదిరిగానో, లేక ఎడారి లాంటి అంగారక గ్రహంగానో మారిపోతుందా?

శుక్ర, అంగారక గ్రహాలతోపాటు ఇతర గ్రహాల నుంచి భూమి 'నేర్చుకోవలసిన' పాఠాలు ఏమైనా వున్నాయా అనే అంశంపైన శాస్త్రవేత్తలు ఇప్పుడు జరుపుతున్న పరిశీలన పర్యవసానంగా భూమి భవితవ్యంపై ఇట్టి సందేహాలకు అస్కారం కలుగుతున్నది.

తొలుత శుక్రగ్రహంపైన 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్' ఎలా ఏర్పడిందనేది అర్థం చేసుకోవడం వల్ల ఇప్పుడు భూమిపైన వాతావరణం వేడెక్కడం, వాతావరణంలో బొగ్గు పులుసు వాయువు పెరగడం అనే పరిణామాలను గురించి మరింతగా అర్థం చేసుకునే అవకాశం పరిశోధకులకు లభిస్తుందని విస్కాన్సిన్ యూనివర్శిటీ సీనియర్ శాస్త్రవేత్త లారెన్స్ స్రోమోవ్‌స్కీ చెప్పారు. సూర్యుడి నుంచి రెండవ గ్రహమైన శుక్రుడు (వీనస్) భూమికి మిగతా అన్ని గ్రహాల కంటె దగ్గరగా వున్న 'పొరుగు గ్రహం' కావడం గమనార్హం.

లోగడ శుక్రగ్రహం గురించి అమెరికన్ క్యోమనౌక సేకరించిన సమాచారాన్ని బట్టి ఆ గ్రహం మీద ఒకప్పుడు ఒక మహా సముద్రం వుండేదని, అయితే ఆ గ్రహం మీద 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్' కారణంగా పెరిగిపోయిన ఉష్ణోగ్రత వల్ల అమవోస ముద్రం ఇంకి పోయిందని పరిశోధకులు భావించడానికి అవకాశం ఏర్పడింది.

అదే విధంగా... సుమారు 450 కోట్ల సంవత్సరాల క్రితం అంగారక గ్రహం (మార్స్) మీద నీటి ఆవిరి, కార్బన్‌డయాక్సైడ్ వుండేవని, అయితే ఇప్పుడు ఆ నీటి ఆవిరి అంగారక ఉపరితలానికి చాలా దిగువన ఘనీభవించి పోయిందని, అంగారకుని పైన గల అల్ప వాతావరణ పీడనం వల్ల ఉపరితలం మీద నీరు 'డ్రమ్ బన్ మాదిరిగా ప్రవర్తిస్తుంటుందని' శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

'వామేజర్' వ్యోమనౌక పరిశోధనలో శాస్త్రవేత్తలు జూపిటర్, శాటర్న్, యురేనస్, నెప్ట్యూన్‌లను గురించి కూడావివ్వ్రతంగా సమాచారాన్ని తెలుసు

సైన్స్-సైన్స్

పురుగు మందులతో ప్రమాదం!

పంట దిగుబడి పెరగడంకోసం రకరకాల పురుగు మందులను వాడడం అటుపక్క వ్యవసాయంలో ఒక భాగమైపోయింది. రసాయనిక ఎరువుల సంగతి సరేసరి. మనదేశంలో 25 శాతం వ్యవసాయ భూములలో పురుగు మందులు వాడుతున్నారని వింటుంటే ఆశ్చర్యం వేస్తుంది. వీటి వాడకం ముందు ముందు మరింత ఉధృతమయ్యే సూచనలు బాగా కనిపిస్తున్నాయి. డి.డి.టి., బి.హెచ్.సి., మాలథయాన్ వంటి వాటిని దాదాపు అందరు రైతులూ వాడుతున్నట్లే చెప్పవచ్చు.

పురుగు మందులకు రైతులు పెడుతున్న ఖర్చుకూడా గణనీయంగా పెరుగుతోంది. 1976లో 33,000 మిలియన్ల రూపాయలు ఖర్చుపెడితే 1988 నాటికి అ మొత్తం 60,000 మిలియన్లను చేరుకొంది. ఇలా ఖర్చువరంగా కాకుండా వాడకంపరంగా చూస్తే 1950 నాటికి 2000

టన్నుల పురుగుమందులకు వాడే మనరైతాంగం నేడు 80,000 టన్నులకు తక్కువకాకుండా వాడుతోంది. ఈ వాడకం ముందు ముందు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.

1960లో 6.4 మిలియన్ హెక్టార్ల భూమికి పురుగుమందుల్ని వాటికి [illegible] 80 మిలియన్ హెక్టార్ల భూమికిపైగా ఈ మందుల్ని వాడుతు[illegible] ఈ మందులవాడకం 12.5 రెట్లకు పెరిగిందన్నమాట. [illegible] మందులవాడకంవల్ల ఏడ పురుగులు చనిపోవడం, పంట దిగుబడి [illegible]కంటే సంగతులు అటుంచితే - వీటి విచ్చలవిడి వాడకంవల్ల [illegible] సంవత్సరం 10,000 మంది మరణిస్తున్నారని, 4,00,000 మంది అనారోగ్యంపాలవుతున్నారని తెలుస్తోంది. ఈ గణాంక వివరాలు [illegible] నెందురున్న దేశాలకు మాత్రమే పరిస్తాయి. అనారోగ్యం క్రమేపీ [illegible] కుష్ఠితనం, కాన్సర్, లివర్ దోషాలు, నాడీవ్యవస్థకు సంబంధించిన [illegible]లు, అంగవైకల్యాలు, జన్యువరమైన లోపాలు ఏర్పడడానికి దారి [illegible]తాయి.

మనదేశంలో పురుగు మందుల వాడకం బాగా తగ్గుగానే ఉంది. [illegible] ప్రపంచదేశాలలో పురుగుమందుల్ని మూడింట ఒక వంతు వాడు[illegible] దేశం మనదేశమే.

[illegible] పురుగుమందులుగా వాడబడుతున్న వాటిలో ముఖ్యమైనవి డి.డి.టి., [illegible]సి., ఆల్డ్రిన్, క్లోర్ డేన్, ఎండ్రిన్, మిథైల్ పారథియాన్, [illegible]న్, హెప్టాక్లోర్, లిండేన్, అల్యూమినియమ్ ఫాస్ఫైడ్ వంటి [illegible]వని చెప్పవచ్చు. ఈ మందులన్నీ ఏదో ఒకదేశంలో నిషేధించబడినవే అని గుర్తుపెట్టుకోవడం మంచిది.

పాత డి.డి.టి., బి.హెచ్.సి., ఎథలిన్ డైబ్రోమైడ్‌లు కార్సినోజెన్‌లని [illegible] చేయబడ్డాయి. అంటే ఇవి కాన్సర్‌ను కలిగిస్తాయన్నమాట. [illegible]యుమందుల్ని చాలకాలం వాడితే పాలలు కూడా దెబ్బతిన [illegible] భూమి పొరల్లోని జీవజాలం నశించవచ్చు. మనిషికి ఉపయోగపడే [illegible] సైతం బాగా ఛీలపడిపోవచ్చు.

[illegible] పురుగు మందుల విచ్చలవిడి వాడకాన్ని అరిక [illegible] తప్పదు. లేకపోతే ఉపద్రవాన్ని ఎదుర్కోక తప్పదు.

-గుమ్మనూడు.

యువకుని ప్రాణంతీసిన మహారాష్ట్రపోలీసులు

కర్ణాటకకు చెందిన ఒక సంచార [illegible]తియువకుని మరణానికి దారితీసిన పోలీసుల అత్యాచారంపై ఉన్నత [illegible] సి.ఐ.డి. విచారణకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ [illegible]వారంనాడు ఆదేశించారు.

[illegible] జూన్ 21న తుల్జాపూర్‌లో సంచార జాతి యువకుడిని పోలీసులు [illegible]రుదుంగా హింసించారు. అతను గత శుక్రవారం మరణించాడు.

రాష్ట్ర శాసనసభలో వాయిదా తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్య [illegible]మంత్రి సమాధానమిస్తూ, అత్యాచారానికి కారకులయిన పాడ్‌కానిస్టేబు[illegible]ము, ఐదుగురు పోలీసు కానిస్టేబుళ్లను అరెస్టు చేయడం జరిగిందనీ, [illegible] స్పెక్టరు పరారీలో వున్నాడని చెప్పారు.

స్థానిక అధికారులచేత దర్యాప్తు జరిపితే లాలూచీ వ్యవహారం నడిచే [illegible]వకాశం వుండవచ్చునని, అందుచేత స్థానిక దర్యాప్తు జరిపించరాదన్న [illegible] డిమాండ్‌ను శ్రీ పవార్ అంగీకరించారు.

[illegible]బడి. జరిగే దర్యాప్తుకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నాయ[illegible] వహిస్తారనీ, ఉస్మానాబాద్ జిల్లా పెలువరి అధికారులచే తన [illegible] అందిస్తామని శ్రీ పవార్ హామీ యిచ్చారు.

[illegible]సంఘటన అనాగరికం, సిగ్గుచేటయిన విషయం' అని శ్రీ [illegible]వ్యక్తంచేశారు.

15 సంవత్సరాల యువకునిపై గర్భవతిగా వున్న అతని సోద[illegible]వరంతో పోలీసులు అత్యాచారానికి పాల్పడ్డారని శ్రీ పవార్ [illegible]పేర్కొన్నారు.

సంచారజాతి యువకుడైన నామదేవ్ కుటుంబం స్వరాష్ట్రం కర్నా[illegible]క. అయితే పనులకోసంవీరు తుల్జాపూర్ ఏటా వస్తుంటారు. ఈ కుటుంబంపై ఎట్టి నేరాలూ రికార్డు కాలేదు. పోలీసులు వీరిపై అత్యా[illegible] జరపడానికి కారణం తెలియడంలేదు. ఒక రోజున నామదేవ్‌ను [illegible] ఇంటివద్ద అరెస్టుచేసి తెచ్చారు. అతనిపై ఎలాంటి కేసూ [illegible] పోలీసు అధికారులు కొందరు కల్పించుకోడానికి ప్రయత్నించారు. [illegible]తో పోలీసులు అతడిని చితకబాదారు. మరునాడు ఆదెబ్బలతోటే [illegible] ప్రాణాలు వదిలాడన్నది సత్యం. గురువారంనాడు జిల్లా పోలీసు [illegible] తుల్జాపూర్‌లోనే వున్నారు. ఉదయం అక్కడ ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం ఆయన తిరిగి ఉస్మానాబాద్‌కు [illegible]లి వచ్చారని అంటున్నారు. అయితే వాస్తవాలు యింకోలా వున్నాయి. [illegible] పోలీస్ ఈ కేసు విషయంలో ఆయన ఏమీ పట్టించుకున్నట్లు [illegible]పించలేదు. విచారణలో ఆయన ఘోరంగా విఫలమయ్యారు.

[illegible]ఎస్. అధికారులపై త్వరపడి చర్య తీసుకుంటే ప్రభుత్వా[illegible] ఎదురుదెబ్బ తగలవచ్చునని, వారు కోర్టుకు వెళ్లే అవకాశంవుందనీ, [illegible]వల్ల ఆయనపై చర్యకు మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోందని శ్రీ [illegible]పవార్ చెప్పారు.

ఉగ్రవాదపంజాపై పంజాబ్ ప్రజాపోరు

పంజాబ్ మారణహోమానికి పదేండ్లుదాటాయి. రక్తాలు ఏరులై పారుతూనే వున్నాయి. కన్నీళ్ళు కాలువలై ప్రవహిస్తూనే ఉన్నాయి. సామూహిక హత్యలు, బాంబు పేలుళ్ళు నిరంతరాయంగా జరుగుతూనే వున్నాయి. ఎప్పుడు ఏ గ్రామం మీద ఉగ్రవాదులు దాడిచేస్తారో, ఎప్పుడు ఏ యువకున్ని ఉగ్రవాది అని భద్రతాదళాలు పట్టుకుపోతాయో అనే ఆందోళన అడుగడుగునా ప్రజలను వెంటాడుతూనే వుంది.

పంజాబ్‌లో శాంతిని నెలకొల్పటానికి తాము కృషిచేస్తామని చెప్పుకున్న ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. చేసుకున్న ఒప్పందాలు అమలుచేయటంలో విఫలమైనందున ఎందరో అశతో ఎదురుచూసిన రాజీవ్-లోంగోవాల్ ఒప్పందం కనుమరుగైపోయింది.

ప్రంట్ ప్రభుత్వం ప్రథమంలో అమలుపరించిన వైఖరి కొంత ఆశావహంగా కనపడిందని అనుకున్నవాళ్ళకు నేడు అది నిరాశగా మారింది. గవర్నర్ల మార్పు, ఎన్నికల ప్రకటనమీద తర్జనభర్జనలతో కాలాన్ని వెళ్లబుచ్చుతున్న కేంద్రప్రభుత్వంమీద నమ్మకం పోయింది.

ఈ పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలకు రక్షణ ఎవరు? ఏమిటి దీనికి పరిష్కారం అని ఆలోచిస్తున్న సమయంలో పంజాబ్‌లో ప్రత్యామ్నాయ ఉద్యమం ఒకటి ప్రారంభమైంది. కొంతమంది మేధావులు అభిప్రాయపడిన ప్రకారం ఏ ఉపద్రవాన్ని ఎదుర్కోవాలన్నా, ఏ మారణహోమాన్ని రూపుమాపాలన్నా ప్రజలే ముందుకురావాలనేది నేడు వాస్తవరూపం దాల్చింది. సర్కారన్ తెనజోక్ కరో, అప్నీ రాఖీ ఆప్‌కరో (ప్రభుత్వాల మీద ఆధారపడకండి, మీ రక్షణ ఏర్పాట్లు మీరే చూసుకోండి, అనే నినాదంతో నిర్భంద, మతతత్వ వ్యతిరేక సంఘటన పంజాబ్‌లో ప్రత్యామ్నాయ ఉద్యమాన్ని ప్రారంభించింది. అన్ని ప్రభుత్వాలు, ఒప్పందాలు, సైనికదాడులు, సరిహద్దు మూసివేతలు అన్నీ విఫలమైన నేపథ్యంలో నేడు ఈ సంఘటన ఆవిర్భవించింది. ఈ సంఘటనలో 20 సంఘాలు భాగస్వాములుగా ఉన్నాయి.

ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించే సంఘాలన్నీ ఇందులో చేరాయి. ఉపాధ్యాయ, విద్యార్థి, విద్యుత్ ఉద్యోగుల, రైతుల , వ్యవసాయకూలీల, ప్రజాస్వామ్యహక్కుల సంఘాలు ఈ సంఘటనలో చేరి ఉద్యమాన్ని నడుపుతున్నాయి.

అంతేకాకుండా ఈ సంఘటనలో హిందువులు, సిక్కులు, సమైక్యంగా భుజంభుజం కలిపి ముందుకుపోతున్నారు. ఈ సంఘటనలో భాగస్వాములైన అనేకమంది వాయకులు ప్రాణాలు త్యాగం చేశారు. ఎంతోమందికి బెదిరింపులేఖలు అందాయి. ఇందులో బాగంగానే కార్మికసంఘాల నాయకులను, కవులను, కమ్యూనిస్టులను ఉగ్రవాదులు హత్యచేసిపెట్టుకున్నారు. ఇటీవల మే 4వ తేదీన సి.పి.ఐ(ఎం.ఎల్) నాయకత్వంలోని కిర్తికిసాన్ యూనియన్ (కూలి రైతు సంఘం) నాయకులు శ్రీ కిర్పజిత్‌సింగ్ బిలేవాల్‌ను అతని గ్రామంలోనే నిలువునా కాల్చి చంపారు. అయన ఈ సంఘటనలో భాగస్వామి.

ఈ పరిస్థితిలో గ్రామీణ ప్రజలందరినీ ఐక్యం చేయడమే దీనికి పరిష్కారమని సంఘటన ప్రతినిధి ఒకరు తెలిపారు. ప్రభుత్వం, పోలీసులు అమాయకప్రజలను రక్షిస్తారనే భ్రమలనుండి ప్రజలు తమంత తామునా ఆత్మరక్షణకు సిద్ధమయ్యేటట్టు తయారుచేయాలని సంఘటన తన ప్రణాళికలో పేర్కొన్నది. ఫరీద్‌కోట్, భటిండా, సంగ్రూర్, లూధియానా తదితర జిల్లాలలోని కార్మికసంఘాలు, రైతుసంఘాలు, కూలీసంఘాలు సంఘటనకు వెన్నెముక అని "సంఘటన" ప్రతినిధి ఒకరు తెలిపారు.

"సంఘటన" కొనసాగిస్తున్న ఉద్యమం అనేక చోట్ల సత్ఫలితాలనిస్తున్నట్టు సంఘటన ప్రతినిధి తెలియచేశారు.

లూధియానా జిల్లాలోని జలాజన్ గ్రామంలో డిసెంబర్‌లో ఒక రైతును సాయుధ ఉగ్రవాదులు డబ్బు ఇవ్వమని బెదిరిస్తుండగా సంఘటన నేతృత్వంలో వందలాదిమంది ప్రజలు వారిని పట్టుకొని బాగా బుద్ధి చెప్పారు.

మార్చి మొదట్లో రడ్‌కోట్‌లోని అబ్‌లాజ్ గ్రామంలో పాడినగూడెం మీద ఉగ్రవాదులు దాడిచేసి అనేక ఇండ్లను దోచుకోవడంతోపాటు, ఒక వితంతువును మానభంగం చేశారు. పోలీసులు దీనిపై చర్య తీసుకోవటానికి నిరాకరించారు. కొన్నివారాల తర్వాత ఉగ్రవాదులు మళ్ళీ ఆ గూడెంమీద దాడి చేయడానికి వచ్చినప్పుడు "సంఘటన" నాయకత్వంలో వందలాదిమంది ప్రజలు కదిలారు. ముందునా ఒకరు కేకలు వేయగా ప్రజలంతా కర్రలతో, ఇటుకలతో బయలుదేరారు. అది చూసిన ఉగ్రవాదులు వరుగు లంకించుకున్నారు. ఆ ముఠాలోని ఉగ్రవాది ఒకరు ప్రజలకు చిక్కాడు. అతనినుండి దోచుకున్న సొమ్మును ప్రజలు స్వాధీనం చేసుకున్నారు.

విశాలభారతం

ఇంకొక సంఘటనలో ఫరీద్‌కోట్ జిల్లాలోని మొహల్లా గ్రామంలో రంజిత్ సింగ్ అనే వ్యక్తి ఇంటిపై ఏప్రిల్ 2న ఉగ్రవాదులు దాడిచేయగా చుట్టుప్రక్కలవారు సి.ఆర్.పి.ఎఫ్. క్యాంపుకు పోయి ఫిర్యాదు చేయగా వారు రావడానికే అంగీకరించలేదు. సి.ఆర్.పి.ఎఫ్. నిష్క్రియాతనికి వ్యతిరేకంగా మరుసటిరోజు సంఘటన నాయకత్వంలో బ్రహ్మాండమైన ప్రదర్శన నిర్వహించి పట్టణంలో బంద్ పాటించారు. ఆ తర్వాత ఈ పట్టణ ప్రజలంతా ఆత్మరక్షణ కమిటీలను ఏర్పరచుకొని వ్యయంగా గస్తీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలోనే సి.ఆర్.పి.ఎఫ్ మద్దతు లేకుండానే ఉగ్రవాదులు జరిపిన రెండు దాడులను ప్రజలు సునాయాసంగా త్రిప్పి కొట్టారు.

ఆత్మరక్షణకోసం ప్రజలకు ఆయుధాలు ఇస్తామంటున్న ప్రభుత్వవిధానాన్ని సంఘటన వ్యతిరేకిస్తున్నది. తుపాకులకు లైసెన్స్ విధానం సలవయుగం సంప్రదాయ ప్రజాస్వామ్య వ్యతిరేకమని సంఘటన ప్రతినిధి ఒకరు తెలిపారు. లైసెన్స్ తుపాకులు పోలీసుల 'సన్నిహితుల'కే ఉపయోగపడతాయని, ప్రజలకు ఇవి అసలు ఇవ్వరని, అందుకని ఆత్మరక్షణవిధానమే దీనికి పరిష్కారమని, పోలీసు అత్యాచారాలను వ్యతిరేకించేవారికి లైసెన్స్ తుపాకులు ఇవ్వడం జరగనివని అని సంఘటన ప్రతినిధి ఒకరు చెప్పారు. ప్రజలకు అందుబాటులోవున్న కర్రలు, కత్తులు సంప్రదాయిక ఆయుధాలు, ఇటుకలు, రాళ్ళు ఉపయోగిస్తారని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

కానీ లైసెన్స్‌లేని తుపాకులు సంఘటన సభ్యులు తమ ఆత్మరక్షణకోసం వాడుకుంటున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. సంఘటన నిర్వహిస్తున్న ప్రదర్శనలలో సంప్రదాయిక ఆయుధాలు కోకొల్లలుగా దర్శనమిస్తున్నాయి.

సంఘటన రూపొందించుకున్న ఈ వ్యూహం ఆచరణలో సరియైనదని రుజువు చేసే సంఘటన ఒకటి జరిగింది.

సంఘటన కార్యకర్తల కేంద్రమైన భగుత్వానా గ్రామానికి సమీపగ్రామమైన చెయిన గ్రామంలో అకాలీదళ్ సదస్సులో ప్రసంగించిన బిందర్ సింగ్‌వాలే తండ్రి స్థానిక సంఘటన కన్వీనర్ శ్రీ మేఘ్‌సింగ్‌ను సంఘటన కార్యకలాపాలనుండి విరమించుకోవాలని, లేనట్లయితే అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసుకోవాల్సివుంటుందని హెచ్చరించారు.

దీనికి వ్యతిరేకించిన 'సంఘటన' కార్యకర్తలు రెండువేల ఐదువందల మంది సాయుధంగా ప్రదర్శన నిర్వహించారు. దీనితో కోపోద్రిక్తులైన ఖలిస్తాన్ ఉగ్రవాదులు వాహనాలతో రైతుగ్రామంమీద దాడి చేస్తే, ప్రజలంతా సంప్రదాయిక ఆయుధాలతో త్రిప్పికొట్టారు. కొంత మంది ఉగ్రవాదులు తుపాకులను కూడా విడిచిపెట్టి పారిపోయారు. ప్రజలు ఏకమైతే ఎటువంటి దాడినైనా త్రిప్పికొడతారనేదానికి ఇది ప్రత్యక్షసాక్ష్యం.

ఒకవైపు 'సంఘటన' నాయకులకు ఉగ్రవాదులు బెదిరింపులు పంపిస్తుంటే, రెండోవైపు పోలీసులు సంఘటన కార్యకర్తలను వేధిస్తున్నారని, నిర్బంధిస్తున్నారని సంఘటన ప్రతినిధి తెలిపారు.

సంఘటన కార్యకలాపాలకు మద్దతునిస్తున్న "ఇంక్విలాబ్ జిందాబాద్", "సర్ఫ్ రేఖా" లాంటి పత్రికలప్రచురణను స్వాధీనం చేసుకొని, నిషేధాలు విధిస్తున్నారని అయన పోలీసులను విమర్శించారు. 'జిందాబాద్' సంపాదకున్ని నిర్బంధించారు కూడా.

కొంత మంది పోలీసు అధికారులతో ఉగ్రవాదులు కుమ్మక్కు అవుతున్నారని సంఘటన వాయకులు ఆరోపిస్తున్నారు. ఇది కూడ పోలీసులకు సంఘటనకు వైరుధ్యం ఏర్పడడానికి కారణమవుతున్నది. సంఘటన కార్యకర్తలు ఉగ్రవాదులను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పితే వెంటనే వారిని విడిచిపెట్టిన కొన్ని సంఘటనలను వారు పేర్కొన్నారు. పంజాబ్‌లో ప్రత్యామ్నాయమార్గంగా రూపొందిన "నిర్బంధ మతతత్వ వ్యతిరేక సంఘటన" ఉద్యమం ప్రజలకు రక్షణ కల్పిస్తుందనే విశ్వాసంతో నేడు పంజాబ్ ప్రజలున్నారు. వారి ఆశలు వమిచేరోజుకోసం వేచిచూడాల్సిందే.

ఫ్రంట్ కుపరేషాన్ జన్మభూమి పంచాయితీ

రామజన్మభూమి-బాబ్రిమసీద్ వివాదంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. మైనారిటీలోవున్న ఫ్రంట్ ప్రభుత్వానికి పంకజక్షల్లా పనికివస్తున్న భారతీయ జనతాపార్టీ, వామపక్షాలు పరస్పర విరుద్ధమైన వైఖరులు అవలంబించటమే యిందుకు కారణం.

అయోధ్యలో వివాదస్పదమైన స్థలంలో రామాలయనిర్మాణాన్ని అక్టోబర్ 30న ప్రారంభించాలని విశ్వహిందూపరిషత్ తీసుకున్న నిర్ణయాన్ని బలపరచాలని బి.జె.పి. నిర్ణయించింది. మతసామరస్య పరిరక్షణకు లౌకిక ప్రజాస్వామ్యశక్తులు అన్నీ సంఘటితం కావాలని సి.పి.ఐ. పిలుపు యిచ్చింది. వివాదం పరిష్కారానికి విశ్వహిందూపరిషత్ బాబ్రిమసీద్ సమన్వయసంఘం ప్రతినిధులతో దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్‌కాంత్ సాహే సుదీర్ఘ చర్చలు జరిపినా ఉభయపక్షాలూ పట్టువిడువకపోవటంతో పరిష్కారం కనుచూపుమేరలో కనిపించని పరిస్థితి నిర్వచించింది. ఇదిలావుండగా ఉభయపక్షాల ప్రతినిధులూ ఇటీవల ప్రధానమంత్రిని కలుసుకొని జూన్ 8లోగా సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని సాధించగలమని ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని జ్ఞాపకంచేశారు. 8వ తేదీ దగ్గరపడుతున్నది. కాబట్టి పరిష్కారం ఏదో చెప్పమని నిగ్గదీశారు. ఉభయపక్షాలూ తమతమ వైఖరులను అణుమాత్రమైనా మార్చుకోలేదు. ప్రధానమాత్రం సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని సాధించాలట. ఇదెలాసాధ్యం. ప్రధాని పరిస్థితి బలంగావుంటే ఎలా సాధ్యమని నిగ్గదీసేవారే. కాని ఆయన పరిస్థితే అంతంతమాత్రంగా వుంది. ఏ సమస్య ఎదురైనా దానిమీద మంచో, చెడో ఒక ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకొని అమలుచేసే అలవాటు ప్రధానమంత్రికి లేదు. ప్రతిదానినీ వాన్పటం, అందరికీ వినగుపుట్టేదాకా ఆగటం ఆ తరువాత అనూటా ఈనూటచెప్పి వాయిదా వేయటం, వాయిదా వేయటంలో పదుగురి మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించటం శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ అనుసరిస్తూ వచ్చిన పద్ధతి పరస్పరవిరుద్ధశక్తుల మధ్య ఏకాభిప్రాయసాధనకు ఆయన కనిపెట్టిన మార్గమిది. ఈ రాజకీయకళలో తాను పండిపోయానని ప్రధాని సగర్వంగా చెప్పుకున్న సందర్భాలు కూడా లేకపోలేదు. దీనికి ఈ కళలో ఎంత నైపుణ్యం సాధించకపోతే ఆయన అటు బి.జె.పి. ఇటువామపక్షాల మద్దతు పొందగలరు!

అయితే ఈ కళ కాలంగడిచే కొద్దీ ఎంతవరకూ పనికివస్తుందన్నది ప్రశ్న. "ఎప్పటికెయ్యది ప్రస్తుతమప్పటికామాటలాడి అన్యులమనముల్ నొప్పించక తానొవ్వక తప్పించుకు తిరిగువాడు ధన్యుడు" అన్నారు. ప్రధాని ఆ కోవకు చెందిన ధన్యుడు. అయితే ఎంతకాలం తప్పించుకు తిరగగలరు! వాలుగువెల్లో రామజన్మభూమి వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తానని వాగ్దానం చేసి ప్రధాని అప్పట్లో ఆ పరిస్థితినుంచి తప్పించుకు బయటపడ్డారు. ఇప్పుడు నాలు వెలలూ పూర్తికావస్తున్నది. ఏది పరిష్కారం?

ప్రధానమంత్రికి ఈ వివాదాన్ని పరిష్కరించటం సాధ్యంకాదనే నిర్ణయానికి వచ్చిన విశ్వహిందూపరిషత్ గత వారాంతాన హరిద్వార్‌లో సమావేశమై ఆలయనిర్మాణాన్ని తప్పనిసరిగా చేపట్టాలని అభిప్రాయపడింది. ఆలయ నిర్మాణానికి సంబంధించి తన కార్యక్రమాన్ని ప్రకటించింది. సంప్రతింపులకు యింకా సమ్మతించగలమని అంటూనే నిర్మాణస్థలం, తేదీలకు సంబంధించి సంప్రతింపులకు అస్కారంలేదని స్పష్టం చేసింది. స్థలం విషయంలోనే కదా వివాదం. ఆ వివాదాన్ని చర్చించటానికి పిల్లేదంటే యిక సంప్రతింపులేమిటి. అంటే సంప్రతింపులకు ఇకపై అస్కారంలేదని విశ్వహిందూపరిషత్ మరోవిధంగా స్పష్టం చేసింది. ఈ వైఖరిని బి.జె.పి సమర్పించింది.

విశ్వహిందూపరిషత్ ఈ వైఖరిని తీసుకున్నమీదట బాబ్రిమసీద్‌ను మరోచోటికి తరలించటానికి మసీద్‌కోసం పోరాడుతున్న రెండుసంస్థలూ సమ్మతించగలవనుకోవటం పొరపాటే అవుతుంది. ఇప్పటున్న బాబ్రిమసీద్ కట్టడాన్ని కూల్చాలనీ, దానిరూపును కొద్దిగా మార్చటం జరుగుతుందనీ విశ్వహిందూపరిషత్ ప్రధానకార్యదర్శి శ్రీ అశోక్‌సింఘాల్ ఇచ్చిన హామీతో ముస్లింసంస్థలు సంతృప్తి పడతాయని అనుకోవటమూ పొరపాటే.

ఈ వివాదంపై కోర్టు నిర్ణయానికి కట్టుబడివుంటామని ప్రకటించిన ముస్లిం సంస్థలు తేనువిచారణను త్వరితం చేయమని ప్రధానిని అర్థించాయి. కోర్టు నిర్ణయం ఎలావున్నా తమ నిర్ణయం మారబోదని విశ్వహిందూపరిషత్ ప్రకటించింది. ఇక కోర్టు, కోర్టులో విచారణ అన్నది జాప్యానికి మరో సాకుకాక మరేమిటి. అయినా ఇది కోర్టు నిర్ణయించదగిన వివాదమా.

శ్రీరాముడు జన్మించింది త్రేతాయుగంలో. ఆ తరువాత ద్వాపరయుగం గడిచిపోయింది. ప్రస్తుతం కలియుగంలో ప్రథమపాదం జరుగుతోంది. మనలెక్కల ప్రకారం కలియుగం ప్రారంభమై ఈ నాటికి 5 వేల 24 సంవత్సరాలు. అంతకుముందు ద్వాపరయుగం గడిచిపోయింది. అంటే శ్రీ రామచంద్రుడు జన్మించి కనీసం 30 వేల సంవత్సరాలు దాటిపోయింది. కరణం మున్సబుల చిట్టాలు, సర్వేరాళ్ళ సంబర్లు, వాదిప్రతివాదుల సాక్షులు చెప్పే కథనాలు, ఇటీవల రూపొందించిన చట్టాల ఆధారంగా తీర్పులు చెప్పే కోర్టులు 30 వేల సంవత్సరాల క్రితం అవతరించిన శ్రీ రామచంద్రుని జన్మస్థలాన్ని నిర్ణయించగలవా? ఇక బాబ్రిమసీద్ విషయానికొస్తే అక్కడ ఒక మసీదులాంటి మందిరం వుంది. దానిని బాబర్ కట్టించాడన్న దాఖలాలు ఏవీ లేవు. బాబర్ అయోధ్యలో అడుగుపెట్టారా అన్నది అనుమానమే. రాజ్యము ఏరభోజ్యమన్న రోజుల్లో ఆ దారిన పోతూపోతూ అక్కడ ఒక మసీదు కట్టమన్నాడే అనుకోండి. అతడి అనుచరులు రాజాజ్ఞను పాలించటంలో అక్కడవున్న ఒక గుడిని కూలగొట్టో లేక అప్పటికే కూలిపోయిన గుడిరాళ్ళతోనో ఒక మందిరాన్ని కట్టారనుకోండి. ఆస్లనిస్తాన్ నుంచి భారతదేశం కొత్తగా వచ్చిన బాబర్‌కు అయోధ్యలోని ఆ స్థలంపైగల హక్కు ఏమిటి. ఎవరి స్థలంలోనే మరెవరో మందిరం కడితే అది అతడిదై పోయినట్లేనా. ఇలాంటి ప్రశ్నలనేకం. అయిదు వందలసంవత్సరాల క్రితం ఏమి జరిగిందో ఎవరికీ తెలుసు. అందరికీ తెలిసిన విషయం ఒకటే. ఆ మందిరాన్ని బాబర్ కట్టించాడని అనవాయితీగా అనుకోవటం. అలాగే శ్రీరామచంద్రుడు అక్కడే జన్మించాడని అనుశృతంగా వినరావటం. అనుశృతాల ఆధారంగా ఏ కోర్టు అయినా ఎలా తీర్పు యిస్తుంది. అందులోనూ తాము ఎలాంటి తీర్పు యిచ్చినా అది కల్లోలాన్ని సృష్టించగలదని తెలిసిన కోర్టు ఈ కేసును సంవత్సరాల తరబడి విచారించి తీర్పును నిరవధికంగా వాయిదా వేస్తుందని భావించటం పొరపాటుకాదేమో. ఈ వివాదాన్ని పరిష్కరించదగు చట్టాలు తమ 'లా' పుస్తకాల్లో కనిపించటంలేదని తీర్పుయిచ్చినా ఇవ్వవచ్చు.

అసలిది స్థలసంబంధమైన వివాదంకానే కాదు. అభిలాంతర్యామి అయిన శ్రీరామచంద్రుడు ఎక్కడ జన్మించాడన్నది ప్రశ్నకాదు. అలాగే బాబర్ దారినపోతూపోతూ ఏమందిరాన్ని ఎక్కడ నిర్మించాడన్నదీ ప్రశ్నకాదు. గడచిపోయిన వందలాది సంవత్సరాలను లెక్కలోకి తీసుకుంటే నిన్నమొన్నటి వరకూ ఈ వివాదం లేనేలేదు. రామాలయ నిర్మాణానికి ఈరోజు పడుంకట్టినవారంతా సంత్ తులసీదాస్‌కన్నా రామభక్తులుకారు. అలాగే మస్జిద్‌లాంటి మందిర పరిరక్షణకు పూనుకున్న ముస్లిం నాయకులకు బాబర్‌పై అపారమైన భక్తి పుండుమకోవటానికి వీలులేదు. ఇది రాజకీయ వివాదం. మతాతీత రాజ్యాంగాన్ని ఎంచుకున్న భారతలౌకిక వ్యవస్థకు పునర్నిర్వచించే వారికీ తద్వ్యతిరేకులకూ మధ్య జరుగుతున్న పోరాటం.

ఈ విషయం అన్ని రాజకీయపక్షాలకూ తెలుసు. [illegible]

ఈ వివాదం ద్వారా రాజకీయ ప్రయోజనాలు తమతమ పద్ధతుల్లో సాధించుకోవాలని అన్ని పార్టీలూ ఆకాంక్షించటమే యిందుకు కారణం. గత ఎన్నికల్లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని గద్దెదించటానికి ఈ వివాదాన్ని జనతాదళ్, భారతీయ జనతాపార్టీలూ మేలుగా వినియోగించుకున్నాయి.

ఇప్పుడు వివాదం అధికారంలోవున్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పాలిటి రామబాణంలా తయారైంది. అందుకే రామజన్మభూమికి రాజకీయంగా దూరంగా వుంటానని ప్రకటించిన భారతీయ జనతాపార్టీసైతం ఇప్పుడు విశ్వహిందూపరిషత్ నిర్ణయాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించింది. బి.జె.పి.కి శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ వారికి కొంతకాలం ప్రధానమంత్రిగా కొనసాగటం అవసరం. అందువల్ల ఈసారి ఈ రామబాణాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్ పైవు మళ్ళించాలని బి.జె.పి సంకల్పం. శ్రీయాదవ్‌కూ బి.జె.పి.కి మధ్య సమోధ్య అంతరించి చాలాకాలమైంది. శంకరాచార్యులను అరెస్టుచేయటమేకాక రామమందిర నిర్మాణానికి పూనుకున్న వారందరినీ అరెస్ట్‌చేస్తానని ప్రకటించిన శ్రీ యాదవ్ తనకు తెలియకుండానే రామబాణానికి ఎదురు నిలిచాడు. గత సంవత్సరం శిలాయాత్రలు, శిలాపూజలతో హిందూవులను సంఘటితంచేసి రాజీవ్‌గాంధీని గద్దెదించిన పద్ధతిలోనే ములాయంసింగ్ పీఠం త్రేంకికి పీట్లు తీసుకురావటానికి విశ్వహిందూపరిషత్ ఇప్పుడు విజయయాత్ర కార్యక్రమాన్ని, అక్టోబర్ 30 నుంచి శరోసేవ కార్యక్రమాన్ని రూపొందించింది.

ఊరూరా వెలరోజుల్లపాటు శ్రీరామచంద్రుని పేరుమీద సాగే విజయయాత్రలు ఎన్నుంటిని శ్రీ యాదవ్ నిరోధించగలరు? నికాడశివాడు అయోధ్యలో ఎన్ని భక్తులనుంచిని అరెస్ట్‌చేయగలరు.

మనగడకు తనపై ఆధారపడుతూ తనతో చెప్పకుండా ప్రధానమైన నిర్ణయాలు తీసుకుంటున్న ప్రధాన మంత్రికి గుణపాఠం చెప్పటానికి ఈ కార్యక్రమం పనికి వస్తుందని బి.జె.పి భావిస్తే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. లౌకిక వ్యవస్థకు కంకణం కట్టుకున్న కాంగ్రెస్ కూడ ప్రంట్ ప్రభుత్వానికి తెలిసి రావాలికే, అనే ధోరణిలో నిమ్మకుమీరిత్రినట్లు వ్యవహరించవచ్చు. ప్రధానికి అండగా నిలవాలనే అభిలాష వున్న వామపక్షాలకు ఉత్తరప్రదేశ్‌లో బలంలేదు. ఈ పరిస్థితినుంచి ప్రధాని, అంతకన్న ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఎలా బయటపడతారో వేచిచూడాలి.

విదుర

రెండుసంవత్సరాల్లో నక్సల్స్'దాహానికి' 16మందిబలి

భోపాల్, జూన్ 28:

నక్సలైట్లు మే తో అంతమైన గత రెండు సంవత్

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
స్థాపకులు : 1938-1972

అసమ్మతి ఎందుకు?

"ఇదిగోతోక అంటే అదిగోపులి" అన్నట్లు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పరోక్షంలో అసమ్మతి సెగలు పొగలు 'ఆట' కబుర్లు శృతిమించి రాగానపడ్డాయి.

"మాలో మాకు ఏ పొరపొచ్చాలు లేవు. మేమంతా ప్రతిరోజూ మాట్లాడుకొంటూనే వున్నాము" అని అర్థికమంత్రి శ్రీ రోశయ్య స్పష్టంగా ప్రకటించిన తర్వాత కూడా ఈ అసమ్మతి 'ఆట' కబుర్ల దుమారం ఆగలేదు సరికదా మరింత దుమ్మెత్తిపోస్తూ వున్నది.

పదిమందితో పని ఒక్క మాటమీద జరిగేదికాదు. నాయకుడికి నమ్మిన బంట్లు మాదిరిగా వ్యవహరించే ఉక్కు క్రమశిక్షణను ఈనాటి మంత్రివర్గాల నుంచి ఆశించవలసిన పనిలేదు. అంతో ఇంతో అసంతృప్తి ఆమూలనో, ఈ మూలనో వ్యక్తం కావడం సహజమే. నలుసంత అసంతృప్తిని నేర్పుగా ఉడిరాజవేసి రగిలించి లంకాదహనం జరిపించి ఆనందించాలనే ప్రతియోత్సాహ అరాచక ప్రియుల 'చావును' కోరే తీతువుల ఆర్భాటం చూస్తుంటేనే ఆ వేదన కలుగుతున్నది.

రాష్ట్రం నిన్నగాక మొన్న కనీవినీ ఎరుగని తుఫాను భీభత్సానికి, ప్రభంజన ప్రమాదానికి లోనయి తీవ్రాతితీవ్రంగా నష్టపోయింది. కోస్తాజిల్లాలలో పౌర సౌకర్యాలకు, పంటసాగుకు సంబంధించిన సర్వ వ్యవస్థలు ఛిన్నాభిన్నమైపోయివున్నాయి. వాటిని పునరుద్ధరించి ప్రకృతి ప్రళయాల నష్టాలను పరిమితం చేసేందుకు శాశ్వత నివారణ చర్యలను ముమ్మరంగా చేపట్టవలసి వున్నది. ఇందుకు అయినవారి నుంచి, కానివారి నుంచి కొండంత సహాయం సమీకరించుకోవలసి వున్నది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం జవనాశ్వంలాగా కదిలి ప్రజాహిత బాధ్యతతో పని చేయాలని అందరూ కోరుకోవలసి వున్నది. అందుకు బదులు మంత్రివర్గంలో అసంతృప్తి జ్వాలలు అంటుకొని ప్రభుత్వం పడిపోయే పరిస్థితి సంభవించాలనే దురిత కాంక్షావరుల ప్రాబల్యం పెరగడం ఎంతైనా బాధాకరం.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్రాన్ని, దేశాన్ని విడిచి దైహిక బాధలతో అనారోగ్య చికిత్స కోసం అన్యదేశాలకు వెళ్లారు. అటువంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు నాయకుడికి శుభం జరగాలని ఆయన హాయిగా కోలుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరుకోవడం సభ్యత అనిపించుకొంటుంది. ఈ బాధ్యత మంత్రివర్గ సభ్యుల మీదను, పాలకపక్ష ప్రముఖులందరి మీదను ఇను మిక్కిలిగావున్నది.

ఈ రోజుల్లో అధికారం మీద వ్యామోహం లేనిదెవరికి? మంత్రిమండలి శ్రీనివాస్ రెడ్డి గారు చెప్పినట్లు ముఖ్యమంత్రి పదవి వరించాలేగాని వద్దని ఎవరైనా అంటారా? ముదిమి వైబడ్డ ముదుసలినైనా మళ్లీ పెళ్లాడుతావా? అని అడిగితే నాకెవరిస్తారు పిల్లను? అంటాడే గాని పెళ్లివద్దని ననేమిరా అనడు. అయితే పిలిచి పట్టంకట్టేవారెవరు?

ముఖ్యమంత్రి పదవి తమకు దక్కలేదనో, ఉన్న ముఖ్యమంత్రి తమకు అనుకూలంగా నడచుకోవడం లేదనో అసంతృప్తి చెంది ప్రభుత్వం పడిపోవాలని కోరుకోవడం ప్రజాస్వామికం ఎంతమాత్రమూ కాదు. ప్రభుత్వం ప్రజాహితాన్ని చేకూర్చుతున్నదా లేదా అనేదొక్కటే దాని పతన ప్రాభవాలకు ప్రాతిపదిక కావాలి. అది ప్రజలలో ఏర్పడే సంతృప్తి, అసంతృప్తుల మేరకు రూఢీ కావలసిందే గాని పాలకపక్షంలోని ఒక ముఠా ఇష్టానిష్టాల మీద, ప్రతిపక్షానికి కొమ్ముకాసే శక్తుల గోబెల్స్ వ్యూహాల మీద ఆధారపడి నిర్ణయమయేది కాదు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి ఏమయింది? దానికి ఏమి వంకర కలిగింది? అదెందుకు పతనం కావాలి? తుఫాను వచ్చి రాష్ట్రం కకావికలమైపోతే పట్టించుకోకుండా అదేమయినా కుంభకర్ణ నిద్ర తీసిందా?

నక్సలైట్లు హత్యలు, కిడ్నాపులు చేస్తూ పేరేగి పోతుంటే తనకు సంబంధం లేదని నిమ్మకునీరెత్తినట్లు కూచున్నదా?

పోనీ నిరంకుశ నిర్ణయాలేమైనా తీసుకొని ప్రజలమీద బలవంతంగా రుద్దుతున్నదా?

ఏమి అవచారం చేసిందని చెన్నారెడ్డి ప్రభుత్వం ఆరుమాసాలకే అటక ఎక్కాలని కోరుకుంటున్నారు? నక్సలైట్ల సమస్య మూలంలోకి వెళ్లి అపూర్వమయిన సామరస్యవ్యూహాన్ని పన్ని వారి అరాచక హత్యకాండకు, కిడ్నాపుల పర్వానికి తెరదించిన ఘనత డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానిదే కదా! నక్సలైట్లు తమకు లభించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్న గగ్గోలు మిన్నుముట్టడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడి నక్సలైట్ల చట్టవ్యతిరేక కార్యకలాపాలవల్ల కలిసంగా వ్యవహరించడం లేదా?

ఇంకేమి చెయ్యాలి? ఈ విషయంలో డాక్టర్ చెన్నారెడ్డిని వేలెత్తిచూపి వెక్కిరిస్తున్న వారెవరైనా ఈ సమస్యకు సద్యః పరిష్కారం కనుగొనగలరా? కేవలం పోలీసు లాఠీలతోను, తుపాకులతోను నక్సలిజాన్ని కడతేర్చగలరా? మండలాల రద్దు మంచిది కాదని వివిధ ప్రజావర్గాల నుంచి వచ్చిన హిత వాక్కులు వినినతోడనే ఆనిర్ణయాన్ని తాత్కాలికంగా నైనా వాయిదా వేసుకున్న డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వ విజ్ఞతను పొగడవలసిన పనిలేదా?

ప్రజలకు పోనికరంగా పరిణమించనంతకాలం ఏ ప్రభుత్వాన్నయినా గద్దెదించేఆలోచన ఎవరిలోనయినా రగిలితే అది క్షంతవ్యం కాదు. పాలక పార్టీలోని ముఠామేస్త్రీల స్వీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు చీటికీ మాటికీ మారవలసిన పని లేదు. కాదూకూడదని నాయకత్వాన్ని భ్రష్టుపట్టించి గద్దెదించే వరకు నిద్రపోరాదని పాలకపార్టీ పెద్దలెవరైనా భావిస్తూ వుంటే అట్టివారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనాకష్టంగా మళ్లీ సంపాదించుకున్న ప్రభుత్వాన్ని, ప్రాబల్యాన్ని మట్టిపాలు చేసినవారే అవుతారు.

అదిలోనే లెజిస్లేచర్ పార్టీలోని మెజారిటీ అభిప్రాయం మేరకు అధికారాన్ని కట్టబెట్టే వుంటే ఇంత తొందరగా కాంగ్రెస్‌లో ఈ అసమ్మతి నిప్పు చోటుచేసుకోనేది కాదు.

అప్పుడు 'తెలుగుదేశం' ప్రాబల్యావశేషాలను రూపు మాప వలసిన అవసరం నిమిత్తం అధిష్ఠానవర్గం పరిపాలనాదక్షుడైన శ్రీ చెన్నారెడ్డికి కిరీటం తగిలించింది. అందుచేత ఆయన ప్రభుత్వం ప్రజాహిత పంథాలో సాగినంత కాలం దాని కాళ్ల క్రిందగోతులు తవ్వే ప్రయత్నం పార్టీలో ఎవరు చేసినా అది క్షంతవ్యం కాదు. అట్టి విద్రోహానికి అధిష్ఠానవర్గం మద్దతు ఇస్తే అది మరింత అపచారం అవుతుంది. అందుకు తగిన ఫలితం ముందు ముందు కాంగ్రెస్ పార్టీ అనుభవించవలసి వస్తుంది.

గిరిజన ప్రాంతాలలో సమస్యలకుమూలకారణం

(నిన్నటి సంచిక తరువాయి)

ప్రాజెక్టులు- పథకాలు ఎరగని గిరిజనుడు తన గుండె నిబ్బరం, జబ్బసత్తువతో, కేవలం యినుప ఊంచలు ఆధారంగా పండించిన పంటలు, గంటి- చోడి- కొర్రలు- సామలు- తౌన్నలు వగైరా, వీటితోబాటుగా అటవీ సంపద అయిన పనసపళ్లు- తేనె- చింతపండు- కలప- పొయ్యికలప- అడ్డాకులు- చెదుర్లు వీటిని పట్టణ ప్రాంతాలకు తీసికువచ్చి తన అవసరాలు తీర్చుకునే గిరిజనుడు తన శ్రమశక్తి ఫలితాన్ని- పోలీసు ఫారెస్టు- గిరిజన కార్పోరేషను- మున్సిపల్ ఆఫీసు- దారి కాస్తున్నగూండాలు- జేబుదొంగలు- కిరాతకులయిన వడ్డీ వ్యాపారులు మొదలయిన వారికి, ఎనభయిశాతం ఫలితం ధారపోసి, కేవలం యిరవయిశాతం ఫలితంతో, సంతోషించి యింటికి చేరే సంఘ సేవా పరాయణుడు గిరిజనుడు.

గిరిజన ప్రాంతభూములు గిరిజనేతరుల గుప్పెట్లోనికి స్థిరపడ్డంలో, వృత్తిని నమ్మి మానవతను మంటగలపిన, న్యాయవాదులు కొన్ని సందర్భాలలో సెక్షన్ 107 (బైండోవర్) ప్రకారం గిరిజనుడు ఫలానా ప్రాంతంలోకి ప్రవేశించనని వ్రాసియివ్వాలని కోరడం జరుగుతుంది. భారత రాష్ట్రపతి గుర్తించిన షెడ్యూలు ప్రాంతం అయితే, ప్రత్యేక గిరిజన చట్టాలున్ను- స్పెషల్ మైజిల్ డిప్యూటీ కలెక్టరు కోర్టు అవసరం ఏర్పడుతుంది. కాని భూమి తగాదాను నాన్ షెడ్యూలు ఏరియాగా చూపించడంలో ప్రతిభావంతులయిన న్యాయవాదులు, గోపీపాత్రధారి అయిన గిరిజనునిపై తమ ప్రతిభ చూపించడం జరుగుతుంది.

తప్పుడు కేసులు బనాయించి, కోర్టుల చుట్టూ గిరిజనుణ్ని త్రిప్పి ఎన్ని సంవత్సరాలు తగాదాను కోర్టులో ఉంచితే, అంత ఫీజు ముడుతుందనే. కిరాతక దర్య మినహా మానవత్వం మంటకలిపిన మేధావుల ధర్మమా అని, భూమి ఆక్రమణదారు పాలుకాగా, పాలేరుగా, కంబారిగా మిగిలిన గిరిజనునిపై ఎందరో, పగబహించిన కారణంగా, అగ్నిగుండంగా మిగిలిన గిరిజనుని సమీపంలో ఎండుటాకులు, ఎండు పుల్లలు ఏ మాత్రం అందుబాటు అయినా క్షణంలో రగలడం వింతకాదు- భగ్గుమనడం సహజం.

పెరుగుతున్న సామాజిక వైరుధ్యాల తీవ్రతను బట్టి సామాజిక న్యాయంకోసం గిరిజనులు చేస్తున్న పోరాటాల కారణంగా, గ్రామీణాభివృద్ధి పథకం, భూమిలేనివారి ఉపాధి పథకం, జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా కార్యక్రమం కరువు ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం, లాంటి పథకాలను 1970వ సంవత్సరం నుండి ప్రారంభించారు. యిలాంటి కార్యక్రమాలపై యివ్వబడిన రకూ, 10,300 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ నిధులు వాస్తవంలో, అధికార వ్యవస్థలోని, కీలక స్థానాలలోని అధికారుల జేబుల్లోనికి, అవినీతిపరులయిన ప్రతివాడి జేబులోనికి పంపకం జరిగింది. ఏడవ ప్రణాళిక స్పష్టీకరణలో "ఈ దారిద్ర్య భార నిర్మూలనా కార్యక్రమాలు వాటికవే సాంతంగా, నిర్మూలించగలదని ఆశించలేము" అన్నారు మేధావులు.

శాశ్వత నివారణ చేయకుండా, పైపూతవలన వ్యాధి నివారణ జరగదు. యిక్కడ ఒక ఇతిహాసం గుర్తించవలసి ఉంది. గిరిజనుని భూమిహక్కునుండి వేరుచేసి, భూమికి, గిరిజనునికిగల తరతరాల సంబంధాన్ని గుర్తించకుండా ఎన్ని బోర్డులు రోడ్డు ప్రక్క తగిలించినా పిగిలేది ఏమీ ఉండదు. ఆ మాటను ఏడవ పంచవర్ష ప్రణాళికా ఫలితాలు ధృవపర్చాయి.

సాలూరు మండల పరిధిలోని పద్దెనిమిది గిరిజన గ్రామాలు చెబుకుబిల్లి ముఠాగా ఆనాటి జమిందారీ విధానంలో వర్గీకరించారు. పెదవీపురువలస- పనుకువలస- కొత్తవలస- దాగరవలస మొదలయిన ఆ గ్రామాలకు కలసిపోయి ఉన్న సాగుభూములతో బాటుగా, అటవీ బంజరు 1250 ఎకరాలు, పై ఆ గ్రామాల గిరిజనులు, తరతరాలుగా అనుభవిస్తున్నారు. ప్రతి శివరాత్రికి పార్వతీదేవతకు ఒక కొబ్బరికాయకొట్టి, దేవత ఆరాధన నిమిత్తం 1250 ఎకరాలుపై అజమాయిషీని తమకు తాముగా ప్రకటించుకుంటూ, ఒకదేవస్థాన కమిటీ సాలూరులో వెలిసింది. విశేషం ఎలా తయారయింది అనుకుంటే, పై కమిటీలో ఒక్కగిరిజనుడులేడు. కర్రలు, సెదుర్లు, అడ్డాకులు, చింతపండు తెచ్చుకొని పట్నం ప్రాంతంలో అమ్మకం చేసుకోవడానికి కమిటీ వ్యతిరేకత తెలిపింది. అసీలు కోరింది. గిరిజనులు ప్రతిఘటించారు. గిరిజనుల డిమాండును ప్రభుత్వం గుర్తించక తప్పలేదు.

సమసమాజంలో భాగస్వాములుగా అభివృద్ధి దిశవైపు పయనం కోరిన రాజ్యాంగచేత్తలు ప్రత్యేక పార్లమెంటు స్థానాలు- ప్రత్యేక శాసనసభా స్థానాలు రిజర్వు చేశారు. పార్వతీపురం మండల పరిధిలోని గిరిజనులు తమ హక్కుని స్థిరపర్చుకునేందుకు భూములపై ప్రవేశించారు. ఆ భూముల ఆక్రమణదార్లు స్లీడరుతోవచ్చి గిరిజనుల ప్రవేశాన్ని నిరోధించాలని, సెక్షన్ 107ప్రకారం బైండోవరు యిప్పించాలని సబ్ కలెక్టరును కోరారు. స్థానిక పార్లమెంటు సభ్యుడు కూడా వారితో హాజరయి, నక్సలైట్లు ప్రభావం ప్రారంభం అయిందని, శాంతి భద్రతలు భంగం రాకుండా చూడాలని కోరారు. వారెవరూ గిరిజనుని హక్కును గుర్తించలేదు. శాశ్వత పరిష్కారం కోరనూ లేదు.

పార్లమెంటు- శాసనసభలు సమావేశం అవుతూనే ఉన్నాయి. 42 సంవత్సరాల స్వాతంత్ర్య పరిపాలన అనంతరం గోటితో మిగిలిన గిరిజనుని గర్జనను తప్పనిసరిగా సమావేశాలు గుర్తించవలసిఉంది. అవసరమయితే, రాజ్యాంగ సవరణ చేసి గంటల వ్యవధిలో గిరిజనుని ధరఖాస్తుపై న్యాయం యిప్పించే పరిస్థితి ఏర్పరచాలి. షెడ్యూలు నాన్ షెడ్యూలు నిబంధనలు రద్దు పరచి అధిక శాతం గిరిజనులు నివసించే ప్రాంతాలను, గిరిజన ప్రాంతాలుగా గుర్తించాలి. గిరిజనేతరుల ఆక్రమణలో గల ఆ ప్రాంత భూములను ఎటువంటి ఆటంకాలు లేకుండా గిరిజనుల స్వాధీనం చేయాలి. ఈ సందర్భంలో భూముల ఆక్రమణదార్ల ఆర్థిక నష్ట పరిహారాలను ప్రభుత్వం భరించాలి. గిరిజనుల భూమి హక్కును గుర్తించి, గిరిజనుని సాటి మానవుడుగా గుర్తించడంలో మానవత్వం తప్పనిసరిగా ఉండాలి.

సముద్రాల సత్యనారాయణ

ప్రేమారాధకులకో కొవ్వొత్తి!

కొవ్వొత్తుల్లో ఎన్నో రకాలున్నాయి. కాని రంగు రంగుల విచిత్ర కాంతుల సమ్మేళనాలతో డెమ్లైటింగ్ సృష్టించుకోవాలంటే యివ్వటే వరకూ వాటితో ప్రయోజనం లేకపోయేది. ఇన్నాళ్లూ నారింజ పసుపు రంగు కాంతి తప్ప వాటిలో వచ్చేదీ కాదు.

అయితే చైనా వాడొక కొత్త రకం కొవ్వొత్తుని కనిపెట్టి ఎరుపు, నీలం, ఆకుపచ్చ కాంతుల్ని కూడా కొవ్వొత్తులచేత విరజిమ్మించేస్తున్నాట్ట హాంకాంగ్ మార్కెట్లోంచి అంతర్జాతీయ రంగం మీదికి గుప్పించేస్తున్నాట్ట కూడా!

ప్రేమోన్మాదంలో పడి మువ్వలేస్తున్న పడుచువాళ్లు ఎగబడి కొనుక్కుంటున్న ఈ కొవ్వొత్తి ఖరీదు కేవలం 1స్పర డాలర్లే... అంటే రమారమి ఇరవయ్యారు రూపాయలు.

ఇక్కడ ఓజోన్ పొర ప్రమాదంలో వుంది

ఈమధ్య కొన్ని ప్రముఖ పట్టణాలలోని కార్పొరేషన్ కార్యాలయం వంటి ముఖ్య స్థలాలలో ఓ చిత్రమయిన ఎలెక్ట్రానిక్ సైన్‌బోర్డులు ప్రదర్శించబడ్డాయి - అవి.

'ఈ నగర పర్యావరణ మంతటా ఓజోన్‌పొర'0.021 పీ.పీ.ఎమ్. మాత్రమే. నిజానికి యిది '0.1 పీ.పి.యమ్' వుండాలి. అందుకే, మనం ప్రమాదంలోఉన్నామంటున్నాం

కాలుష్యం భూమాతను కబళించివేస్తున్న దుస్థితిని ప్రజల దృష్టికి తేవడానికి ఉపయోగించబడ్డ అన్ని ప్రచారాల్లోకి ఇది శక్తివంతమైనదిగా మిక్కిలి ప్రశంసలందుకుంది.

మంచిమాట

అప్రమత్తులయి అహోరాత్రములు సుజ్ఞానమును సంపాదించుకొనుచు, నిర్వాణమునుగాంచ ప్రయత్నించువారిని విషయ వాంఛలన్నియు వీడిపోవును.

- ధమ్మపదము

చిన్నజిల్లాల నిర్మాణం నేటి అవసరం

ఆగస్టు 15 నుండి గ్రామాధికారులు, వచ్చే ఉగాది నుండి పాత తాలూకాలు తిరిగి రాబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. రాజకీయ నాయకుల ఇష్టాయిష్టాలను బట్టి రెవిన్యూ పాలనా వ్యవస్థ రూపురేఖలు, స్వరూప స్వభావాలు మారిపోతున్నాయి. పదవిలోకి వచ్చిన ప్రతినాయకుడు రెవిన్యూ శాఖలో వేలుపెట్టి మరీ వెళుతున్నాడు. ప్రతి నాయకుడూ ఏదో ఒక రివేరు చేసిపోవటానికి తగిన స్థితిలోనే రెవిన్యూశాఖ ఇంకా మూలుగుతోంది. రానురాను రెవిన్యూశాఖ పరిస్థితి "నానాటికీ తీసికట్టు నాగంబొట్లూ" అన్నట్లు అవుతున్నది.

అన్నివర్గాల ప్రజలకూ అవసరమయ్యే శాఖ రెవిన్యూ. చౌకధరల దుకాణాలు మొదలుకొని శవాల పంచనామా వరకు, కుల ధృవీకరణ మొదలుకొని ఎలక్షన్లు శాంతిభద్రతల వరకు అన్ని రకాల పనులూ రెవిన్యూ ఉద్యోగులే చేయవలసి ఉంది. పట్టా పుస్తకాలు, పొలంగట్ల తగాదాలు, సర్వే,...ఇలా సవాలక్ష పనుల్తో రెవిన్యూ వాళ్ళు సతమతమైపోతుంటారు. ఇలాంటి రెవిన్యూ డిపార్టుమెంట్ మీద ప్రజా నాయకులు రకరకాల ప్రయోగాలు చేశారు. చిల్లిబాగాలేదని బెజ్జం వేసినట్లుగా ఈ ప్రయోగాలు వికటిస్తున్నాయే తప్ప ప్రజలకు నిజంగా మేలు జరగటం లేదు. దీనికి కారణం ఏమంటే ఏ నాయకుడు కూడా శాస్త్రీయ దృక్పథంతో రెవిన్యూ శాఖను విశ్లేషించలేదు.

వాస్తవానికి మండలాల స్థాపనతో తాలూకా యంత్రాంగం జనానికి దగ్గరయ్యింది. కాని పెద్ద పెద్ద జిల్లాలలోని ప్రజలకు జిల్లా స్థాయి అధికారులు అందుబాటులోకి రాలేదు. మారుమూల గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళి అదేరోజు ఇంటికి చేరుకోలేనంత పెద్ద జిల్లాలున్నాయి. అదిలాబాదు, అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్, ప్రకాశం, ఖమ్మం, చిత్తూరు, కడప జిల్లాలు 15 వేల చదరపు కిలోమీటర్ల పైబడి వైశాల్యం కలిగి ఉన్నాయి. పెద్ద పెద్ద జిల్లాల్లో పనుల వత్తిడి ఎక్కువై జాప్యం జరుగుతోంది. చాలా సమయం ప్రయాణానికే వెచ్చించాల్సి వస్తున్నది. ఈ పెద్ద జిల్లాలలోని ప్రజలు కొన్ని చోట్ల 160 కిలో మీటర్లు ప్రయాణిస్తేగాని జిల్లా కేంద్రం చేరుకోలేపోతున్నారు. వీటిని చిల్చి కొత్త జిల్లాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మండలాలను ఏర్పాటు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయకుండా ఘోరమైన తప్పిదం చేసింది. ఎందుకంటే నంద్యాల, వికారాబాద్, మంచిర్యాల, బాలాజీ మొదలైన జిల్లాలను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి ఆ పార్టీ నాయకులు వాగ్దానభంగం చేశారు.

అలాగే మెదక్‌తో సహా మరో 13 కొత్త జిల్లాలను ఏర్పాటు చేయబోతున్నట్లు చెన్నారెడ్డిగారు మెదక్ శాసనసభ్యునికి పోమీ ఇచ్చిన వారం రోజులకే రెవిన్యూ మంత్రి కొత్త జిల్లాల ఏర్పాటు ప్రసక్తే లేదని అసెంబ్లీలో ప్రకటించారు. అటు కొత్త జిల్లాలు ఏర్పడక, ఇటు మండలాలు కూడా మాయమైతే ఇక జనం యాతన ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రాష్ట్రం ఏర్పడింది మొదలు కొని ప్రకాశం, రంగారెడ్డి, విజయనగరం అనే మూడు కొత్త జిల్లాలను మాత్రమే మనం ఏర్పరచుకోగలిగాము. 1970లో ప్రకాశం, 1978లో రంగారెడ్డి, 1979లో విజయనగరం జిల్లాలు ఏర్పడ్డాయి.

రంగారెడ్డి, విజయనగరం జిల్లాలు చెన్నారెడ్డిగారి హయాములోనే ఏర్పడ్డాయి. "విజయనగరం ప్రత్యేక జిల్లా నిర్మాత" అని చెన్నారెడ్డిగారికి ఆ జిల్లా ప్రజలు ఈ మధ్య అభ్యర్థనతోరణాలు కట్టారు. ఆయన గవర్నర్‌గా పని చేసిన ఉత్తరప్రదేశ్‌ను మనం ఉదాహరణగా తీసుకోవచ్చు. ఉదాహరణగా కాదు. ఆదర్శంగా తీసుకోవాలి. ఆ రాష్ట్రంలో గతంలో 37 జిల్లాలుండేవి. ఇప్పుడు వాటి సంఖ్య 57కు పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం మరో మూడు జిల్లాల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్నది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలోని జిల్లాల సగటు వైశాల్యం 5165 చదరపు కిలోమీటర్లు. మనరాష్ట్రంలోనైతే ఇది 11959 చదరపు కిలో మీటర్లుగా ఉంది. ఒక్క మీర్జాపూర్ జిల్లా మినహా మిగతావన్నీ దాదాపు 7 వేలచదరపు కిలోమీటర్ల వైశాల్యంతో ఉన్నాయి. అక్కడ 30 జిల్లాలు 5వేల చ.కి.మీ. లోపు, 17 జిల్లాలు 7వేల చ.కి.మీ. లోపు వైశాల్యంతో ఉన్నాయి.

మనరాష్ట్రంలో 10 వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యాన్ని దాటిన జిల్లాలు 15 ఉన్నాయి. 5వేల చదరపు కిలో మీటర్లు వైశాల్యం చొప్పున మన రాష్ట్రాన్ని విడగొడితే 55 జిల్లాలు ఏర్పడతాయి. ఒక్క హైదరాబాదు మినహా (217 చ.కి.మీ.) మిగతా జిల్లాలన్నీ 5వేల చ.కి.మీ. పై వైశాల్యంతోనే ఉన్నాయి.

దేశంలోని అన్ని జిల్లాల సగటు వైశాల్యం ప్రకారం మనరాష్ట్రం 22వ స్థానంలో కాశ్మీర్, రాజస్థాన్ లాంటి కొండలు, ఎడారులు గల ప్రాంతాల స్థాయిలోనే ఉందని అర్థమవుతోంది. 11 వేల చదరపు కిలోమీటర్లు సగటు వైశాల్యాన్ని దాటిన నాలుగు రాష్ట్రాలలో మనది ఒకటి. వైశాల్యం, జనాభాలలో మన రాష్ట్రానిది అయిదవ స్థానం. జనసాంద్రతలో పదో స్థానం ఆక్రమిస్తోంది. కాబట్టి జిల్లాల సగటు వైశాల్యం విషయంలో కూడా మనరాష్ట్రం కనీసం పదోస్థానంలోకి రావాలి. అయిదువేల చదరపుకిలోమీటర్లు కాక జిల్లా చొప్పున ఏర్పాటు చేస్తే 55 జిల్లాలు ఏర్పడతాయి. అప్పుడు మన రాష్ట్రం 13వ స్థానానికి చేరుకుంటుంది. అంటే ఉత్తరప్రదేశ్ స్థాయికి చేరుకుంటుంది. 55 మంది ఐ.ఎ.ఎస్. అధికారులు ప్రజలకు చేరువగా ఉండి ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి జిల్లాలోనూ పరిశ్రమలు స్థాపించాలనే కేంద్ర ప్రభుత్వ ఆశయం మేరకు జిల్లాల సంఖ్య పెరిగితే పరిశ్రమల సంఖ్య కూడా పెరుగుతుంది. పరిశ్రమలన్నీ ఒకే చోట కేంద్రీకృతం కాకుండా అన్ని ప్రాంతాలలో అభివృద్ధి సమంగా జరుగుతుంది. జిల్లాల విభజన శాస్త్రీయంగా జరగటం వల్ల వాటి మధ్య అసమానతలు అంతమవుతాయి. సారూప్యత సిద్ధిస్తుంది. అన్నింటికీ మించి "జనం వాకిళ్ళలో పరిపాలన" అనే నినాదం నిజరూపం దాలుస్తుంది. ప్రజలకు దూరమూ భారమూ తగ్గిపోయి సుఖశాంతులు వెల్లివిరుస్తాయి.

ముఖ్యంగా డెల్టా ప్రాంతాలలో జిల్లా స్థాయి అధికారుల అవసరం ఎంతో ఉంది. తుఫాను సందర్భంగా సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారుల్ని కోస్తా జిల్లాలకు పంపవలసి వచ్చింది. ప్రభుత్వ ఉన్నతయంత్రాంగమంతా హైదరాబాద్‌లోని సచివాలయంలో కూర్చుంటే పనులు చురుకుగా సాగవు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ వారు చెదిరిపోవాలి. ప్రజల్ని వారి దగ్గరకు రప్పించుకోవటం కాదు, వారే ప్రజల దగ్గరకు పోవాలి. నాయకులు, అధికారులు ప్రజలకు సేవ చేయటానికే బద్ధులై ఉండాలి. పని భారం ఎక్కువయ్యే కొద్దీ ఉద్యోగుల్లో అవినీతి కూడా ఎక్కువౌతుంది. ప్రజల్ని సాదరంగా పలుకరించి, పరామర్శించి పనులు చెయ్యాలంటే ఉద్యోగుల మీద పని భారం తగ్గాలి. అన్ని రకాల పనులు రెవిన్యూశాఖ మీద గుప్పించి ఊపిరి తిప్పకోనంత పని వారి చేత చేయించే బదులు ఆ శాఖ నుండి సివిల్ సప్లయిస్, సర్వేలాంటి శాఖలను వేరు చెయ్యాలి. ల్యాండ్ రెవిన్యూ వసూళ్ళ కోసం మాత్రమే ఒక శాఖను ఏర్పాటు చెయ్యాలి. మిగతా పనులు చేయటానికి సాధారణ పరిపాలనా కార్యాలయాలు నెలకొల్పాలి. రాష్ట్రంలో నాలుగు ప్రాంతాలలో ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ ప్రాంతీయ కార్యాలయాలు తెరవాలి. విజయవాడ-గుంటూరును రాష్ట్ర రెండవ రాజధానిగా ప్రకటించి అసెంబ్లీ సమావేశాలు అక్కడ కూడా జరపాలి. హైకోర్టు బెంచీలు మరో మూడు చోట్ల ఏర్పరచాలి. ఇక కొత్తగా 22 జిల్లాలను ఏర్పాటు చేయదగిన చోట్లు ఇవి:

ఉత్తరాంధ్ర: పార్వతీపురం, నర్సీపట్నం, రాజమండ్రి, అమలాపురం, భీమవరం, జంగారెడ్డిగూడెం.

దక్షిణఆంధ్ర: విజయవాడ, మార్కాపురం, మార్కాపురం, బాపట్ల.

తెలంగాణా: మంచిర్యాల, సిద్దిపేట, వికారాబాద్, మెదక్, భద్రాచలం, అచ్చంపేట.

రాయలసీమ: నంద్యాల, తిరుపతి, గుంతకల్లు, కదిరి, రాయచోటి, రాజంపేట.

ఈ కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమల్లోని అనేక ప్రాంతాలు మిశ్రమమై పేర్పాటు ధోరణి నశిస్తుంది. 230 చ.కి.మీ. పైశాల్యంతో వుండే విధంగా రాష్ట్రాన్ని 1200 మండలాలుగా విడగొట్టాలి. అప్పుడు అయిదేసి మండలాలకు ఒక రెవిన్యూ డివిజన్ చొప్పున 240 డివిజన్లు ఏర్పరచాలి. జిల్లాకు నాలుగు లేక అయిదు డివిజన్లు, 20-22 మండలాలు ఉంటాయి. చిన్న కుటుంబమే చింతలు లేని కుటుంబం అంటారు. అలానే చిన్న జిల్లాలు కూడా. చిన్న జిల్లాల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

-నూర్‌బాషా రహంతుల్లా

రష్యా యుద్ధ నష్టాలు

మార్షల్ స్టాలిన్ నాయకత్వంలో నాజీ జర్మనీపై విజయం సాధించడానికి సోవియట్ యూనియన్ మొత్తం ఎనిమిది యుద్ధాలు సాగించాల్సి వచ్చింది. వీటిలో రెండు యుద్ధాలు శత్రువును తట్టుకోడానికీ, ఆరు శత్రువును దెబ్బతీయడానికి సాగాయి. యుద్ధం ముగిసేనాటికి సోవియట్ సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ నాజీ జర్మనీ కన్నా ఎంతో నాణ్యమయిన యుద్ధ సామగ్రి రెండురెట్లు తయారుచేయగల సామర్థ్యాన్ని సాధించుకుని వుంది.

రెండవ ప్రపంచ యుద్ధకాల మంతటా, కనీసం సోవియట్ యుద్ధ పరిశ్రమలు 1,02,800 ఫాంకులు, 8,25,200 సైనిక తుపాకులూ, మోర్టార్లు 1,34,100 విమానాలు, 1 కోటి టన్నుల మందుగుండు, 1 కోటి 60 లక్షల టన్నుల ఇంధనం తయారుచేసి పెట్టాయి. జర్మనీ, దాని అక్రమిత దేశాలు అన్నింటా సాగిన యుద్ధోత్పత్తుల కన్నా ఇది 3 రెట్లు ఎక్కువ. నాజీ జర్మనీ ఓటమికి నిర్ణాయక పాత్ర సోవియట్ యూనియన్ దేనన్న సంగతి అందరూ ఎరిగినదే. జర్మనీ, దాని అనుచర ఫాసిస్టు రాజ్యాల సేనల్లో 70 శాతం కన్నా జర్మన్ యుద్ధరంగంలోనే ఓటమిపాలయింది.

అయితే ఇందుకు అనాడు సోవియట్ పౌరులు చెల్లించిన మూల్యం స్వాతంత్ర్య ప్రియమానవేతిహాసంలోనే విరక్తకలియుమయినది. 1946లో యుద్ధం ముగిసిన వెంటనే స్టాలిన్ ప్రకటించిన లెక్కల ప్రకారం 70 లక్షల మంది సోవియట్ పౌరులు

OIL & NATURAL GAS COMMISSION

కృష్ణాగోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి

No.CE/178/Advt/90-91 తేది:26-6-90

టెండరునోటీసు

1."పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురంవద్ద దేవాలయం స్థలంలో 90 మీటర్లు x 40 మీటర్లు(సుమారుసైజు)గల షెడ్‌ను" టుబిడ్ పద్ధతి (Two bid system)లో నిర్మించే పనికి ఓ.ఎన్.జి.సి. తరపున ఇందుమూలంగా టెండర్లు కోరబడుతున్నవి.

క్ర.సం.	పనిపేరు	కాల పరిమితి	టెండరు జారీ	టెండరు అందుకొనే	టెండరు తెరుచు
	(ఎ)అందనాఖరీదు		సా.4గం.	సమయం	సమయం
	(బి)ధరావత్తుసొమ్ము		వరకు	మ.3 గం.	మ.3.30గం
	(సి)సెక్యూరిటీడిపాజిట్				
	(డి)టెండరుఖరీదు				
1.	పశ్చిమగోదావరిజిల్లాలోని నర్సాపురంవద్ద దేవాలయం స్థలంలో 90మీ x 40మీటర్లు షెడ్‌నిర్మాణం (ఎ) రూ.39,73,552/- (బి) రూ.1,00,000/- (సి) రూ.2,06,180/- (డి) రూ.500/-	6నె	30-6-90 నుండి 27-7-90	30-7-90	30-7-90

2.వివరమైన ప్లానులు, పూర్తి స్పెసిఫికేషన్లు, చేయవలసివున్న ఆయా రకాల పనుల పరిమాణం షెడ్యూలు, టెండరు ఆమోదం పొందిన వ్యక్తిచే పూర్తి చేయవలసివున్న "కాంట్రాక్టు నిబంధన"ల సెట్టు (టెండర్ల రూపంలో దాఖలుచేయవలసినవి) పైన చెప్పిన కార్యాలయంలో ఆదివారాలు మరియు ఇతర సెలవుదినములు మినహా ప్రతిరోజు 11 గంటల నుండి సా. 4 గం. మధ్య చూడవచ్చును. టెండర్లు తెరిచే తేదీనాడు టెండరుపత్రాలు జారీచేయబడవు.

3.టుబిడ్ సిస్టంలో ఇవి చేరివుంటాయి.

(A) టెక్నికల్ బిడ్, (B) కమర్షియల్ బిడ్. ఈ రెండు బిడ్‌లు విడివిడి కవర్లలోనుండి కవరు పైన "Technical bid for construction of 80 mt. x 40 mt. (appox.size) shed in temple at Narsapur in West Godavari District and " Commercial bid for construction of 90 mt. x 40 mt. (approx. Size) shed in temple land at Narsapur in West Godavari District" అని స్పష్టంగా వ్రాయవలెను. టెక్నికల్ బిడ్‌తోపాటు ధరావత్తుసొమ్ము అందజేయవలెను. టెండర్లు తెరిచే తేదీన టెక్నికల్ బిడ్‌లు మాత్రమే తెరువబడును. టెక్నికల్ బిడ్స్‌ను సరిచూచిన పిదప అర్హతగల బిడ్డర్లకు కమర్షియల్ బిడ్స్ తెరిచే తేదీ తెలియచేయబడును.

A టెక్నికల్ బిడ్:

టెక్నికల్ బిడ్ నందు టెండరుదారులు ఈ క్రింది సమాచారంను అందజేయవలెను.

(1)సంస్థపేరు, (2) భాగస్వాములసంఖ్య, పార్టనర్‌షిప్ డీడ్‌తోసహా, (3) వ్యవస్థాపరమైన స్వరూపం మరియు లభించగల ఉద్యోగులు (4) సంస్థఎప్పుడు స్థాపించబడింది. (5) ప్రభుత్వశాఖలు, ప్రభుత్వయూనిమాన్యసంస్థలందు నమోదు, (6) ప్రావిడెంట్ ఫండ్ రిజిస్ట్రేషన్ నం./లేబర్ కమిషనర్‌తో రిజిస్ట్రేషన్, (7) గత 5 సంవత్సరాలలో నిర్వహించిన యా తరహాపనులు, వాటివిలువ, అవిపూర్తిచేసిన కాలం, యజమానిపేరు (పబ్లిక్‌సెక్టర్‌తోపాటు), (8) ప్రస్తుతం చేతిలోవున్న పనులు, పనిస్వభావం, (9) పనికి లభించు మిషనరీ మరియు సామగ్రి, (10) ప్రస్తుతపు ఆదాయపుపన్ను సర్టిఫికెట్ యొక్క నకలు, (11) తాము ఇవ్వగోరు ఏదేని ఇతరసమాచారం.

(B) కమర్షియల్ బిడ్:

వాణిజ్యపరమైనపాటలో టెండరుదారుడు టెండరు డాక్యుమెంట్లను అందులో తమ రేట్లు తెలుపుతూ భర్తీ చేసి దాఖలు పరచాలి.

(4) టెండరుపత్రములకుగాను రూ. 500 (ఐదువందల రూపాయలను) ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి, రాజమండ్రి పేర్న క్రాస్ట్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ రూపంలో చెల్లించి పైన తెలిపిన కార్యాలయంనుండి పొందవచ్చును.

(5) ప్రతిపాదనలు (టెక్నికల్ బిడ్)తోపాటు ధరావత్తుసొమ్మును ఒక షెడ్యూల్డు బ్యాంకు నుండి పొందిన బ్యాంకు డ్రాఫ్టు రూపంలోగాని లేదా ఓ.ఎన్.జి.సి.కు తాకట్టు పెట్టబడినట్లు పొందిన సేవింగ్స్ సర్టిఫికెట్ రూపంలోగాని లేదా. ఈ కమిషన్ యొక్క ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ చే జారీచేయబడిన రసీదు (సదరు ఆఫీసులో నగదు డిపాజిట్ చేసి పొందిన) రూపంలోగాని పొంది జతపర్చవలెను.

పైన తెలిపిన రీతిలో ధరావత్తుసొమ్ము జతపరచకుండా సంపబడిన టెండరు అచ్చితంగా తిరస్కరింపబడును,

(6) టెండర్లను సీలువేసిన కవర్లయందుంచుతూ కవరుపై పనిపేరు వ్రాసి సదరుకవర్లను ఇంజి. (సివిల్), ఓ.ఎన్.జి.సి, కె.జి. ప్రాజెక్టు, రాజమండ్రి వారికి గడువు తేదీనాడు మధ్యాహ్నం 3 గం. వరకు చేరునట్లు పంపవలెను. సదరు టెండర్లు వారితో తమ కార్యాలయంలో అదేరోజు మ.3-30 గం. తెరువబడును.

(7) ఎవరి టెండరైతే అంగీకరించబడునో సదరు కాంట్రాక్టరు తన కంట్రాక్టును సరిగా నిర్వహించేందుకు హామీగా రూ.2,06,180/- (రెండు లక్షల ఆరు వేల నూట ఎనభై రూపాయలు) చేసిన పని తాలుకూ బిల్లునుండి 10%, 71/2%, 5% తగ్గించుకుంటూ సెక్యూరిటీని దాఖలు పర్చవలసివుంటుంది. ధరావత్తుసొమ్ము సెక్యూరిటీలో ఒక భాగంగా పరిగణించబడుతుంది.

(8) టెండరు అంగీకరించే అధికారం ఓ.ఎన్.జి.సి కలిగివుంటుంది. ఓ.ఎన్.జి.సి. అతి తక్కువ టెండరును అంగీకరించుటకు బద్ధులై ఉండరు, మరియు ఏ కారణం తెలుపకుండనే ఏదేని లేదా అందుకోబడిన అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం ఓ.ఎన్.జి.సి. రిజర్వ్ చేసికొని ఉన్నది. నిర్దేశించిన షరతులలో ఏదేని షరతును పాటించకుండా గల అన్ని టెండర్లు తిరస్కరించబడును.

(9) టెండర్లకు సంబంధించిన పనితో సంబంధంలేకుండా లేదా ఏదైనా అభినందనా చేర్చినవా లేదా ఏదైనా నిబంధనలు విధించినవారు లేదా ఈ పనులకు సంబంధించి భిన్నమైన నిబంధనలతోగల టెండర్లు, లేదా పై నిబంధనలు పాటించకుండావా, లేదా ఏ విషయంలోనైనా అసంపూర్తిగా ఉన్న టెండర్లు తిరస్కరించబడును.

(10) టెండర్ల విషయంలో సిఫార్సు చేయించుకోవడం అచ్చితంగా నిషేధించబడినది. సిఫార్సు చేయించుకొనే కంట్రాక్టర్ల టెండర్లు అచ్చితంగా తిరస్కరించబడును.

(11) రేట్లన్నియు టెండరుయొక్క పారంపందు మాత్రమే కోట్ చేయవలెను.

(12) రేట్లను అంకెలలోను, అక్షరములలోను స్పష్టంగా వ్రాయుటకు జాగ్రత్త వహించవలెను. మరియు మొత్తములను అంకెలలో మాత్రమే వ్రాయవలెను. దీని వలన మార్పులకు అస్కారం ఉండదు. పూర్తి మొత్తాన్ని (total amount) అంకెలలోను అక్షరములలోను వ్రాయవలెను.

(13) కంట్రాక్టరు తనకు నిర్దేశించిన టెండరుపారము జారీచేయబడకముందే అదాయపుపన్ను సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, మరియు అనుభవం సర్టిఫికెట్ తప్పనిసరిగా దాఖలు చేయవలెను.

(14) బహుంరేటు టెండరు/పనికి సంబంధించి స్టాండర్డ్ పారంపందు నిర్దేశించిన ఆయా నియమనిబంధనలు వర్తించును.

(15) పోస్టుద్వారా పంపబడిన ఖాళీటెండరు డాక్యుమెంట్లు/భర్తీ చేయబడిన డాక్యుమెంట్లు చేరకపోయినా లేదా ఆలస్యంగా అందినవను అందుకు ఓ.ఎన్.జి.సి పట్ల బాధ్యత వహించదు. (సం.) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,(సివిల్).

కృష్ణాగోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి

No.ONG/RJY/HOSP/CAT/90 తేది:25-6-90

టెండరునోటీసు

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు కృష్ణాజిల్లాలలోగల ఓఎన్‌జిసి సైటులవద్దనున్న మా డ్రిల్లింగ్ సిబ్బందికి భోజనం సరఫరా మరియు దుస్తుల శుభ్రపర్చడం(Laundry)తో పాటు వాష్ కిచెన్‌కు టూ(2)బిడ్ సిస్టం (టెక్నికల్ బిడ్ మరియు ప్రైజ్‌బిడ్) క్రింద పేరుపొందిన మరియు అనుభవంగల ఇండస్ట్రియల్ క్యాటరర్లనుండి మాత్రమే సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. వివరమైన టెండర్ షెడ్యూలును వ్రాతమూలకంగా దరఖాస్తు పెట్టుకొని దాని తోపాటు ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓఎన్‌జిసి, రాజమండ్రి పేర్న తీసికొన్న రూ.100/- ఇండియన్ పోస్టల్ ఆర్డర్ జతపర్చి పంపి, 10-7-1990 వరకు డిప్యూటీ డైరెక్టర్, (హాస్పిటాలిటీ), ఓఎన్‌జిసి, కె.జి. ప్రాజెక్టు, రాజమండ్రి-533103(ఎ.పి.) కార్యాలయంనుండి పొందవచ్చును.

టెక్నికల్ బిడ్ మరియు ప్రైజ్‌బిడ్‌లకు సంబంధించిన అన్ని కొటేషన్లను వివరంగా భర్తీచేసి విడివిడిగా సీలువేసి డిప్యూటీ డైరెక్టర్(హాస్పిటాలిటీ) ఓఎన్‌జిసి, కె.జి. ప్రాజెక్టు, రాజమండ్రి-533103(ఎ.పి) వారి కార్యాలయానికి 21-7-1990నాడు మ. 2 గంటలకు తప్పనిసరిగా చేరే విధంగా పంపవలెను. టెక్నికల్ బిడ్ అదేరోజు మ. 3 గంటలకు తెరువబడును. సాంకేతికపరంగా తగిన విధంగావున్న వారియొక్క ప్రైజ్‌బిడ్ మాత్రమే తెరువబడును. ప్రైజ్‌బిడ్ తెరిచే తేది మరియు సమయం వారికి తెలియచేయబడును.

అభివృద్ధిపనులులేక అలమటిస్తున్న ప్రజ.

ఉప్పల్, జూన్ 28: ఉప్పల్ మున్సిపాలిటీలో గత ఆరు మాసాలుగా అభివృద్ధి పనులు స్థంభించిపోయినందున, నెహ్రూనగర్, రామంతపూర్ ప్రజలు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని రామంతపూర్ 18వ వార్డు కౌన్సిలర్ శ్రీ జి.జలందర్ ఆరోపించారు.

మంజీర నీటికొరకు దరఖాస్తులు చేసి ఒక సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటి వరకు ప్రజలకు నీటి వసతి కల్పించలేకపోయారని చైర్మన్ శ్రీ శివారెడ్డి, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

గత రెండు సంవత్సరాలుగా ఉప్పల్ కౌన్సిల్ సమావేశాల దృష్టికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకపోయిందని ప్రజల అవసరాలు గమనించాల్సిన బాధ్యత చైర్మన్‌పై, అధికారులపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

రద్దు చేసిన పనులకు ఈ రోజువరకు టెండర్లు పిలవక అధికారులు జాప్యం చేస్తున్నారని రామంతపురం 18వ వార్డు కౌన్సిలర్ శ్రీ జి.జలందర్ ఉప్పల్ మున్సిపల్ అధికారులపై తీవ్రనిరసన తెలియజేశారు.

దృష్టికి తెచ్చినా చైర్మన్ శ్రీ ఎన్.శివారెడ్డి ఈ వార్డువట్ల తనిగి శ్రద్ధ చూపించడంలేదని మున్సిపల్ అధికారులకు పురమాయించడంలేదని ఆయన విమర్శించారు.

ఈ వార్డు అభివృద్ధికి అధికారులు స్పందించినట్లయితే ప్రజలే బుద్ధి చెబుతారని శ్రీ జి.జలందర్ గుర్తు చేశారు.

గత నెలలో కొన్ని వార్డులలో బి.టి. రోడ్లు మరికొన్నిచోట్ల గురించి కంట్రాక్ట్ పిలిచినప్పటికి కంట్రాక్టర్లు రింగు చేస్తారన్న నెపంతో ఇద్దరు ముగ్గురు కౌన్సిలర్ల ప్రోద్బలంతో కంట్రాక్టర్లని రద్దు చేయడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

ఉప్పల్ మున్సిపాలిటీలో మెజారిటీ కౌన్సిలర్లు ఎంత మొరపెట్టుకున్నా లాభం లేకపోయిందని ప్రజల అవసరాలు గమనించాల్సిన బాధ్యత చైర్మన్‌పై, అధికారులపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.



నిర్మల్ భూములపోరు

ఎత్తిపోతల పథకం కావాలి

సరస్వతి కెనాల్ ద్వారా తన నియోజకవర్గంలో నిర్మలయించిన మేరకు 42 వేల ఎకరాలు కాకుండా 15 వేల ఎకరాలకే నీరు అందుతున్నదని, నిర్మలయించిన లక్ష్యాన్ని సాధించేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని నిర్మల్ నియోజక వర్గం శాసనసభ్యుడు డాక్టర్ వేణుగోపాలాచారి చెప్పారు. కాల్వలోతు ఎక్కువ కావడంవల్ల చాలా గ్రామాలకు నీరు అందడంలేదని, ఈ విషయాన్ని పరిశీలించి, ఎత్తిపోతల పథకాలు చేపట్టేందుకు గత ప్రభుత్వ హయాంలో ఒక అధికారుల కమిటీ కూడా ఏర్పాటైందని అన్నారు. ఈ కమిటీ నిర్మల్, ముధోల్ నియోజకవర్గాలలో అన్ని గ్రామాలను సందర్శించి నిర్మల్‌లో 15 పథకాలు, ముధోల్‌లో 17 పథకాలను సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. అయితే నిధులకొరత దృష్ట్యా నిర్మల్‌లో ముజ్జిగ, లోకల్ సాంగ్వి గ్రామాలకోసం సమగ్ర అంచనాలను తయారుచేసి శ్రీరాంసాగర్ అధికారులకు పంపించారని, ఇంతలో ప్రభుత్వం మారిందని చెప్పారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకొని వచ్చామని, దురదృష్టవశాత్తు జిల్లా ప్రణాళికా బోర్డు సమావేశం జరగలేదని, జిల్లా శాసనసభ్యుల సమావేశాన్ని ముఖ్యమంత్రి ముప్పటనా మహాదుసార్లు వాయిదావేశారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎత్తిపోతల పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు.

లోగడ తాను శాసనసభ్యుడుగా ఉండగా నిర్మల్‌కు పోస్టుగ్రాడ్యుయేట్, కళాశాల, రు.70లక్షలతో బాల మహిళా ప్రాంగణం మంజూరయ్యాయని తెలిపారు. మూడు సబ్‌స్టేషన్లు ఏర్పాటయ్యాయని, 2 కోట్ల 65 లక్షల వ్యయంతో నిర్మించే 132 కిలోవాట్ల సబ్‌స్టేషన్ పని ప్రారంభమయిందని చెప్పారు. ఐ.టి.ఐ కూడా మంజూరైందని ఆయన తెలిపారు. నిర్మల్‌లో బాలికలకోసం ఒక హాస్టల్‌ను ప్రారంభించాలని ప్రతిపాదించామని, ఆడిటోరియం నిర్మించేందుకు మునిసిపాలిటీనుంచి ఎకరం భూమి కూడా ఇప్పిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. పి.జి కళాశాలలో సోషియాలజి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్ విభాగాలకు అధ్యాపకులు లేరని, ఈ విషయంలో లోగడ ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆదేశాలు ఇచ్చినా జాప్యం జరిగిందని, ఇప్పటికైనా వారిని నియమించాలని కోరారు.

రోడ్లు, వంతెనల గురించి మాట్లాడుతూ శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురయ్యే 10 గ్రామాల ప్రజలకు సోల్ గ్రామంవద్ద వంతెన నిర్మించి ఆదుకోవాలని, స్వర్లనంతెన పనికూడా త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

గిరిజన ప్రాంతానికి చెందిన తాండ్ర, నామాత్‌పల్లి, వాస్తాపూర్, మొండి గుట్ట, దాసిమెట్ల, సోంపేట, రాంపూర్ గ్రామాలలో క్లస్టర్ పథకం క్రింద విద్యుదీకరణకు గత ప్రభుత్వం హయాంలో చేసిన ప్రతిపాదన పెండింగ్‌లో పడిందని, దానిని అమలు చేయాలని చెప్పారు. సారంగపూర్, ఆక్కుగుడ్ చాందా, మామడ, జి.నర్సాపూర్ మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో పడకల ఏర్పాటు చేయాలని, కనీసం ఆక్కుగుడ్ చాందా, జి.నర్సాపూర్ కేంద్రాలలో 30 పడకలను ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఔత్సాహికులకోసం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె.రోశయ్య. చిత్రంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ స్వామినాథన్ కూడా వున్నారు.

ఎన్టీఆర్ నీతిసూత్రాలువల్లించడం హాస్యాస్పదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: రాష్ట్రంలో 7 సంవత్సరాలు పరిపాలనచేసి, అధికార దుర్వినియోగం చేసినట్లు హైకోర్టుచే ముద్రవేయించుకున్న తెలుగుదేశం వాయకులు శ్రీ ఎన్.టి. రామారావు నీతిసూత్రాలు వల్లించడం హాస్యాస్పదమని పలువురు కాంగ్రెస్(ఐ) శాసనసభ్యులు ఇవాళ సాయంత్రం ఇక్కడ విమర్శించారు.

అవినీతికి మారుపేరైన ఎన్.టి.ఆర్ కాంగ్రెస్ అవినీతిని చెరగేస్తామనడాన్ని వారు ఖండించారు.

ఎన్.టి.ఆర్, ముఖ్యమంత్రి అయిన వెంటనే రామకృష్ణాస్టూడియోస్ భవనాలపై విధించిన అపరాధసుంకాన్ని తగ్గించేసుకొన్నారని, భూమిధరసుంకూడా 45 నుండి 15 రూపాయలకు తగ్గించుకొన్న విషయం రాష్ట్రప్రజలందరికీ విదితమేనని కాంగ్రెస్(ఐ) శాసనసభ్యులు సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి, సి.హెచ్. వెంకట హరిరామకోగయ్య, కె. రాంరెడ్డి, కె.వి.సి.హెచ్. మోహనరావు, ఆర్. రాజగోపాల్‌రెడ్డి, కె. భీంరావు, డి. శ్రీనివాస్, రాంభూపాల్‌రెడ్డి, పి. రాజం, ముకేష్, పి.సి.సి. సంయుక్త కార్యదర్శి పి. సుధాకర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి పత్రికాగోష్ఠిలో ఆరోపించారు.

శ్రీ ఎన్.టి.ఆర్. అవినీతికి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతానికి పాల్పడినట్లు హైకోర్టు అభిప్రాయపడిన విషయం వారు గుర్తు చేశారు.

రాజకీయలబ్ధికోసం శ్రీ ఎన్.టి.ఆర్. రేపు ధర్నా జరుపుతున్నారని వారు ఆరోపించారు. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పతనమై మధ్యంతర ఎన్నికలు జరుగుతాయనే భయంతోనే ధర్నాలు ప్రారంభించారని శ్రీ హరిరామకోగయ్య అన్నారు.

నగరానికి చెందిన సాయిసేవాసమితివారు కాకినాడ ప్రాంతంలో వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

'సాయిసేవాసమితి' సేవలు

ఉప్పల్, జూన్ 28: ఇటీవల తుపాను తాకిడికి గురై నిర్వాసితులైన కాకినాడ ప్రాంతంలోని పలువురికి పాత్రికూడ, మాజీ సర్పంచ్ శ్రీ పార్థసారథి, సాయిసేవాసమితి ఆధ్వర్యంలో ఆ ప్రాంతాలకు వెళ్లి దుస్తులు ఇతర తినుబండారాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి.డి.నాయుక్ పంపిణీని ప్రారంభిస్తూ హైదరాబాద్ నుండి ఉదారంగా సహాయం చేయడానికి వచ్చిన వారిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో సాయి సేవాసమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీమతి సుజాతా ఇతరులు పాల్గొన్నారు.

సుమారు 20 వేల విలువైన దుస్తులు, బిస్కట్‌ప్యాకెట్లు, ఆహార పదార్థాలను వీరు పంపిణీచేశారు. జిల్లాలో సహాయకార్యక్రమానికి ఎస్.పి శ్రీ టి.డి.నాయుక్ పూర్తి సహకారాలు అందజేశారని శ్రీ పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు.

ఇటీవల అనంతపురం వాసవికళ్యాణ మండపంలో సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం నిర్వహించిన అమళ్లదిన్నె గోపీనాథ్‌ని సత్కరిస్తున్న పౌరాణికవేత్త శ్రీ కల్వాల రాధాకృష్ణయ్య

కేశవనాయక్ సంస్మరణసభ

అనంతపురం, జూన్ 28:: మే 8వ తేదీన పోలీసులు కాల్పులు జరిపి హత్య చేసిన కేశవనాయక్ సంస్మరణ సభను ఈ నెల 29వ తేదీన రాయగిరిలో జరపనున్నట్లు రాడికల్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శ్రీ రమ, రైతుకూలీ సంఘం రాయలసీమ అధ్యక్షుడు శ్రీ బి.మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు వేలాదిమంది ప్రజలు హాజరు కావలసినదిగా వారు కోరారు. ఈ సభలో గద్దర్ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని వారు తెలిపారు.

టి.వి. 29-6-1990 శుక్రవారం

ఉ. 6.00 ఉన్నత విద్యా కార్యక్రమాలు
7.00 ఉదయంప్రసారాలు
9.00 స్కూల్
మ. 12.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
మ. 1.00 మధ్యాహ్నప్రసారాలు
సా. 5.30 భక్తిసంగీతం
6.00 వినాసదర్శిని
6.30 ఉద్యోగవార్తలు
6.45 వ్యవసాయదారుల కార్యక్రమం
రా. 7.00 స్పాన్సర్డ్‌సీరియల్
7.30 వార్తలు
7.45 చిత్రలహరి

జాతీయకార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 యుగంధర్(హిందీసీరియల్)
9.30 ఇంగ్లీషువార్తలు
9.50 వరల్డ్‌విదీక్
10.35 ఒరిస్సా,బెంగాలీ ప్రాంతీయసంగీతం

ఆకాశవాణి 29-6-90 శుక్రవారం

హైదరాబాద్"ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తిగీతం
6.10 భక్తిరంజని
6.30 మహాదీయుల మహితోక్తులు
7.00 జాతీయపత్రికాసారవిశేషాలు
7.15 ఉదయరాగంగిరి
8.30 పద్మశ్రీ పోలేశ్వరరావు-వీణావాద్యం
11.40 చిత్రసీమ
మ. 12.15 దినకళ
12.40 పద్మశ్రీ పోలేశ్వరరావు-వీణావాద్యం
1.30 గ్రామసీమ
రా. 8.00 పదోతరగతివిద్యా కార్యక్రమం
8.15 అమరవాణి-కవితలు
9.30 చిత్రసీమ
10.00 దక్షిణభారతసంగీత సమ్మేళనం
11.10 వాతావరణసూచన

హైదరాబాద్"బి"

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.10 సుగమసంగీత్
8.00 యువవాణి(తెలుగు)
9.15 శాస్త్రీయసంగీతం
మ. 1.30 రైతులకుసమాచారం, శాస్త్రీయసంగీతం
2.40 సుగమసంగీత్
సా. 5.30 మేరీసమంద్
6.15 యువవాణి(ఇంగ్లీషు)
7.05 రైతులకుసమాచారం, యువవాణి(తెలుగు)
7.30 కవితాపఠనం
రా. 8.40 సుగమసంగీత్
8.45 శాస్త్రీయసంగీతం
9.30 రైతులకుసమాచారం, సమీక్షలు-ఉర్దూ కార్యక్రమాలు
10.30 వాతావరణసూచన

మంచినీటిపైప్‌లైన్‌కు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: నగరంలోని ఖోఖ్‌పూర్ డివిజన్‌లో ఉన్న మంచినీటికొరతను నివారించటానికై కొత్తగా పైప్‌లైన్ ఏర్పాటుకు ముషీరాబాద్ శాసనసభ్యుడు శ్రీ కోదండరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎప్పటికప్పుడు స్థానిక సమస్యలను అధికారులదృష్టికి తీసుకుపోతున్నానని, తన దృష్టికిరాని సమస్యలను ప్రజలు తనకు తెలియజేసినట్లయితే వాటిని పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ రమేష్ అలీ కూడా హాజరయ్యారు.

ఎస్.సి,ఎస్.టి.లకు ఋణసహాయంపై చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి. లకు ఆంధ్రాబ్యాంక్ అందించిన ఋణసహాయం గురించి తెలుసుకోవడానికై నేడు ఏడుగురు సభ్యులుగల పార్లమెంటరీ కమిటీ బ్యాంకు అధికారులతో చర్చలు జరిపింది. శ్రీ అనాడి చరణ్‌దాస్ నేతృత్వంలో ఎస్.సి, ఎస్.టి.ల సంక్షేమానికై ఏర్పడ్డ ఈ పార్లమెంట్ కమిటీ ఆంధ్రాబ్యాంక్ వైస్‌చైర్మన్ శ్రీ కె.ఆర్. నాయుక్‌తోను, డైరెక్టర్ శ్రీ ఎ.టి. అళ్కోల్కర్‌తోను చర్చలు జరిపింది.

గూండా గోపాల్ అరెస్ట్

అనంతపురం, జూన్ 28: గూండాగా పేరుగాంచిన పాయల గోపాల్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. గోపాల్ మీద అనేక పోలీసు కేసులు నమోదయ్యాయి. పి.డి యాక్ట్ క్రింద గోపాల్‌ని పోలీసులు అరెస్టు చేసారు. ఈ చట్టం ప్రకారం గోపాల్‌ని ఆరు నెలలు నిర్బంధంలో వుంచవచ్చు. గోపాల్‌ని 24వ తేదీన ముషీరాబాద్ సెంట్రల్ జైల్‌కు తరలించారు.

అనంతపురం 1వ పోలీసు స్టేషన్‌లోనూ, చుట్టుప్రక్కల పోలీసు స్టేషన్లలోనూ గోపాల్‌మీద హత్యాకేసులు, దొమ్మీకేసులు, బాంబుకేసులు మొత్తం 30 వున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలవరసింహారెడ్డి వెల్లడి చేశారు.

గోపాల్ గూండా కార్యకలాపాలతోనే 5, 6 లక్షల రూపాయలు సంపాదించినట్లు ఆయన తెలిపారు.

బ్రాహ్మణసమాజమహాసభ తృతీయవార్షికోత్సవం

హైదరాబాద్, జూన్ 28: జంటనగరములు అఖిల బ్రాహ్మణ సమాజ అభివృద్ధి మహాసభ ఆధ్వర్యమున జూలై 14, 15 తేదీలలో కౌతాస్య రాజ్యమిహార్, స్వరాజ్య ప్రింటింగ్‌ప్రెస్ ఆవరణమునందు తృతీయ వార్షికోత్సవములు జరుగుతాయి. ఈ సందర్భమున సాంఘిక, ఆర్థిక, విద్య సమస్యలపై చర్చలు జరుగుతాయి. తదితరులు నేకులు జంటనగరములనుండి సుమారు ఒకవేయి మంది ప్రతినిధులు పాల్గొనగలరు.

దక్షిణమధ్యరైల్వే

No.CW/148/WV/4424 తేది:22-6-90

అడ్మినిస్ట్రేటివ్ కారణాలవల్ల టెండరునోటీసు No. CW/148/WV/4424 తేది: 12-6-90 రద్దు చేయబడింది.

డివిజినల్ రైల్వేమేనేజర్,(వర్క్స్)
బిజి/ద.మ.రైల్వే,సికింద్రాబాద్.

PUB 194/90-91

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

జాతినిర్మాణానికి విశిష్టమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తున్నది.

ఒక అసిస్టెంట్ లైన్‌మేన్ ఉద్యోగం కోసం అర్హులైన ఎస్.టి. అభ్యర్థులనుండి దరఖాస్తులు సి.జి.ఎం., టెలికామ్, ఎ.పి. టెలికామ్ హైదరాబాదువారి తరపున కోరబడుతున్నవి. జీతంస్కేలు రూ. 800-15-1010-ఇబి-20-1150 వయస్సు 1-7-90 నాటికి 30 ఏండ్లకు మించరాదు.

అర్హులు:- లైన్‌మేన్ లైసెన్సు గ్రేడు-II అర్హులైన అభ్యర్థులు ఈ క్రింది సమయాలలో దరఖాస్తు చేయవలెను. (1) పేరు (2) పుట్టినతేదీ (3) అర్హతలు (4) సమాచారం నిమిత్తం చిరునామా దరఖాస్తులు 15.7.90 నాడు లేదా అంతకుముందుగా సూపరింటెండింగ్ ఇంజనీర్, టెలికాం ఎలక్ట్రికల్ సర్కిల్, 5-8-363 చిరాగ్‌అలీలేన్, అబిడ్స్, హైదరాబాద్-5000013కి చేరవలెను.

(సం.) సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఇ)

తమిళరక్షణకు ప్రధానిపూనిక

చెన్నపట్నం, జూన్ 28: శ్రీలంక సైన్యానికి లిబరేషన్ టైగర్స్ ఆఫ్ ఈలం ఈశాన్యప్రాంతంలో కొనసాగిస్తున్న యుద్ధాన్ని అంతం చేసి అక్కడి తమిళుల ప్రాణాలను రక్షించేందుకు భారతదేశం తిరిగి మరోసారి సమర్థంగా ప్రయత్నించగలదని ప్రధాని శ్రీ ఇ.పి. సింగ్ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి హామీ ఇచ్చారు. నేటి ఉదయం కరుణానిధి ప్రధానికి రెండు సార్లు ఫోన్ చేసి లంకపరిస్థితిపై తమ ఆందోళన వెలిబుచ్చారు. లంకపరిస్థితిని అదుపుచేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవలసిందిగా ఆయన ప్రధానిని కోరారు. లంకలో జరుగుతున్న ఘోరపరిణామాల గురించిన సమాచారం తనకుకూడా అందిందనీ తమిళుల ఊచకోత ఆపివేసేందుకు తక్షణమే తాను చర్యలు తీసుకోగలనని ప్రధాని శ్రీ కరుణానిధికి ఫోన్‌లో చెప్పారు.

తమిళుల ఊచకోత నిలిపివేతకు యుద్ధవిరామానికై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సైనికదాడులు సైతం జరపాలని శ్రీ కరుణానిధి ప్రధానిని కోరినట్లు ఇక్కడ వెలువడిన ఒక అధికార ప్రకటన తెలిపింది. లంక జాతిసమస్య శాంతియుత పరిష్కారానికిగాను కొంతకాలం క్రితం శ్రీ కరుణానిధి ప్రధాని ప్రత్యేకదూత హోదాలో టైగర్లతో, ఇతర తమిళ మిలిటెంట్ గ్రూపులతో చర్చలు జరిపారు. విశాల ప్రాతిపదికపై ఒక అవగాహనకు రావడానికి టైగర్లు ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్ నిరాకరించడంతో అప్పుడు శ్రీ కరుణానిధి జరిపిన చర్చలు విఫలమయ్యాయి. లంకప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు భారతశాంతిదళాలు లంక నుంచి గత మార్చి 24న స్వదేశానికి తిరిగి రావడంతో లంక వ్యవహారాల్లో భారత్ ప్రత్యక్ష జోక్యానికి తెరపడింది.

లంక ప్రభుత్వం, టైగర్లు ఉభయులూ కోరడంవల్లే భారతశాంతిసేనల ఉపసంహరణ జరిగింది. శాంతిసేనల ఉపసంహరణ జరిగినా తమిళుల సమస్య పరిష్కారం కాకపోగా తీవ్రరూపం దాల్చింది.

లంక సైనికదళాలకు, టైగర్లకు గత రెండు వారాలుగా భీకరపోరాటం సాగుతోంది. తూర్పున బట్టికలోవలో ప్రారంభమైన ఘర్షణలు ఉత్తరప్రాంతానికి పాకాయి. ఒకదశలో కాల్పుల విరమణ ఉభయపక్షాలమధ్య జరిగినా అది అమల్లోకి రాకుండానే తిరిగి యుద్ధం మొదలైంది. తమిళ టైగర్లు జాఫ్నాలోని 300 ఏళ్ళ నాటి డచ్‌కోటను స్వాధీనం చేసుకుని సైనికులను, పోలీసులను కోటలో బందీలుగా వుంచారు. కోటలోని బందీలను విడిపించేందుకు లంకసైన్యం సైమానిక దాడులు జరిపింది.

సైన్యం జరిపిన దాడుల్లో లెక్కకు మిక్కిలి తమిళులు చనిపోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

టైగర్లనైఖరిని తమిళనాడు ప్రజలు విరసిస్తున్నా, లంకలోని అమాయక తమిళుల ఊచకోతను ముక్తకంఠంతో ఖండిస్తున్నారని శ్రీ కరుణానిధి ప్రధాని శ్రీ సింగ్‌కు తెలిపారు.

రాష్ట్ర ఆర్థికసంస్థ 34వ వార్షిక సాధారణ సమావేశం పత్రికా ప్రతినిధులనుద్దేశించి ప్రసంగించిన శ్రీయుతులు ఎమ్.డి.ఎన్.గోయల్, యు.ఎ. ఆచార్య, పి.ఎస్.మూర్తి, ఆర్.పి.మోడి తదితరులు.

క్లిన్స్‌మన్ విజృంభిస్తే గెలుపుమాదే: ఫ్రాంజ్

ఎర్ఫా, జూన్ 28: ప్రపంచకప్ ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనల్ పోటీలో చెకొస్లవేకియాతో తలపడనున్న పశ్చిమజర్మనీ జట్టులో సస్పెండయిన రుడివాలర్ ఆడడంలేదని పశ్చిమజర్మనీ కోచ్ ఫ్రాంజ్ బెకన్‌బర్ తెలిపాడు.

చెకొస్లవేకియాతో మేం ఆడడం కష్టమే ఎందుకంటే చెకొస్లవేకియా జట్టు తమ ఆటను ఎంతో మెరుగుపర్చాకుంది. అయితే నెదర్లాండ్స్‌లో జరిగిన రెండవ రౌండ్ పోటీలలో ఆడిన విధంగా మేము ఆడగలిగితే విజయం మాదే అవుతుంద"ని ఫ్రాంజ్ పేర్కొన్నాడు.

వెస్ట్ జర్మనీ సీనియర్ స్ట్రయికర్ రుడివాలతో నెదర్లాండ్స్‌తో జరిగిన పోటీలో రిజ్‌కార్డ్‌తో మర్దనపడి ఒక పోటీకి సస్పెండ్ అయ్యాడు. వాలర్ ఇప్పటివరకు ఈ పోటీలలో మొత్తం మూడు గోల్స్ సాధించాడు.

కాగా గాయపడ్డ పశ్చిమజర్మనీ ఆటగాడు థామస్ హిస్లర్ స్థానంలో ఆడడానికి వెలరన్ మిడ్‌ఫీల్డర్ పెర్రారిట్ బార్సిలో ఎర్ఫా చేరుకుంటాడని తెలుస్తోంది.

ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు చెకొస్లవేకియాపై పశ్చిమజర్మనీ ఒక ప్రాక్టీస్ మ్యాచ్‌లో 1-0తో గెలుపొందింది.

అయితే ఆ పోటీలో ఆట లేదు. ఈ పోటీలో ఆటలోలాగా వుంటుందని, చెకొస్లవేకియా జట్టు ఎంతో చక్కగా ఆడుతోందని అయితే మేం కూడా బాగా ఆడుతున్నామని ఫ్రాంజ్ తెలిపాడు.

తమ జట్టు గెలవాలంటే నెదర్లాండ్స్‌తో అద్భుతంగా ఆడి తమ జట్టు విజయానికి కారకుడైన క్లిన్స్‌మన్, చెకొస్లవేకియాతో మరోసారి విజృంభించవలసి వుంటుందని అప్పుడు గెలుపు నిస్సందేహంగా తమనే వరిస్తుందని పశ్చిమజర్మనీ కోచ్ ఫ్రాంజ్ బెకన్‌బర్ పేర్కొన్నాడు.

బాంగ్లాదేశ్‌లో సార్వత్రిక సమ్మె

ఢాకా, జూన్ 28: ప్రతిపక్షాల పిలుపుమేరకు బాంగ్లాదేశ్‌లో గురువారం సార్వత్రిక సమ్మె జరిగింది. ఈ సందర్భంగా 100 మందికి పైగా గాయపడ్డారు. ఢాకాలోను, మరో ఏడు పట్టణాలలో జనజీవితం స్తంభించిపోయింది.

ఢాకాలో పోలీసులకు, ప్రతిపక్షాల ప్రదర్శకులకు మధ్య ఘర్షణలు జరిగాయి. ప్రదర్శకులు రోడ్లపై అడ్డంకులు పెట్టి ప్రభుత్వభవనాలపై రాళ్లు రువ్వారు.

కొత్త బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్త పన్నులు ఉపసంహరించుకోవాలని కోరుతూ 22 పార్టీలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెసందర్భంగా 70 మందిని అరెస్టుచేశారు.

అధ్యక్షుడు ఎర్షాద్ గద్దెదిగాలని తటస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు జరుపాలని కూడా ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

చైనాజైళ్లలో [illegible]

[illegible] ఢిల్లీ, జూన్ 28: [illegible] అమ[illegible] మధ్యలో బీజింగ్ అణచివేత [illegible] బాధితులైన ఇప్పటి వరకు కూడా వెయ్యి [illegible] నలుగురు వేలమంది వరకు చైనీ[illegible] జైళ్లలో మగ్గుతున్నారని రాష్ట్ర [illegible] సంస్థ భావిస్తోంది.

ఏవిధంగా ఉన్నా వారి వివరాలను చైనాప్రభుత్వం తెలియచేయడంలేదని ఆమెరికా ఖైదీలు చెప్పినట్లు రాష్ట్ర ప్రతినిధి [illegible] టుట్వీలర్ తెలియజేశారు.

"దాదాపు 2 వేల మంది దాకా చైనీయులు జైళ్లలో ఉన్నారన్నది మా అంచనా మాత్రమే. వీరికి సంబంధించి నిర్దిష్టమైన సమాచారం మాదగ్గరలేదు" అని ఆమె తెలిపారు. నిర్బంధంలో కేవలం 400 మంది మాత్రమే ఉన్నారని అధికారికంగా ప్రకటించినా, మానవహక్కుల సంఘం మాత్రం 650 మంది జైలు జీవితం గడుపుతున్నారని అంటోందని ఆమె అన్నారు.

సుధాకరరావు భూములు పంచండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: రాష్ట్రంలో నక్సలైట్లు కొనసాగిస్తున్న ఆక్రమణలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జి.వి. సుధాకరరావు లాంటి భూస్వాముల భూములను ఆక్రమించినప్పుడే సార్థకత చెందుతాయనీ, [illegible]తికున్న పేలాది ఎకరాల భూములు ఆక్రమించుకోవాల్సిందిగా తాము గతంలో పీపుల్స్‌వార్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గణపతిని వేడుకొంటున్నామనీ మాజీ శాసనసభ్యుడు శ్రీ [illegible] రావు గోపి తెలిపారు. గురువారం వారు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రవాణామంత్రి [illegible] అధిష్ఠానవర్గానికి గానీ ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రికిగానీ, గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించడం తనవద్దకు సమస్యలు తెల్పుకోడానికి వచ్చిన ప్రజలను పట్టించుకోకుండా దాంభికంగా ప్రవర్తిస్తున్నాడనీ శ్రీ ప్రకాశ్ తెలిపారు.

రవాణా మంత్రి తనకు 30 ఎకరాలు ఉన్నట్లు ప్రకటించాడనీ, అది అబద్ధమనీ, పేలాది ఎకరాలు [illegible] పేర్లపై మార్చి, భూపరిమితి [illegible]ండి తప్పించుకున్నారనీ శ్రీ [illegible] తెలిపారు. తనకు మంత్రిపై [illegible]గా ఎలాంటి కక్షా లేదనీ, [illegible] మంత్రి అహంకారానికి తగిన తాము [illegible]న్నామనీ, అతని ప్రవర్తనవల్ల [illegible] పేరు రావడం వల్లనే తాము [illegible]మర్శిస్తున్నామనీ శ్రీ ప్రకాశ్ [illegible]

అసమ్మతి ఎరగను!

(1వపేజీ తరువాయి)

సేవచేయాలన్నదే తన ధ్యేయమనీ ఈ పనిలోనే నిమగ్నమైనానని, గత ఆరునెలలలో ప్రజలకు సేవచేయడానికి తనకు వీలుకాలేదని ఆయన చెప్పారు.

గత ఆరు నెలలలో అసెంబ్లీ సమావేశాలు జరగడం, ఆ తరువాత తుఫాన్ తాకడం, సహాయక కార్యక్రమాలు చేపట్టడం, ఇటీవల తాను బొంబాయి వెళ్ళి ఖాదీ గ్రామపరిశ్రమల కమీషన్‌తో చర్చలు జరపడంవల్ల తాను ప్రజాసేవకు ఎక్కువ సమయం కేటాయించలేకపోయానని ఆయన తెలిపారు.

తుఫాన్ ప్రాంతాలలో చేతివృత్తులవారికి ఒకకోటి 32 లక్షలు

కోస్తా జిల్లాలలో తుఫాన్ ప్రాంతాలలో చేతివృత్తులవారికి ఆర్థికసహాయం అందించడానికి కేంద్రప్రభుత్వం ఒక కోటి 32 లక్షల రూపాయలను మంజూరుచేసిందని మంత్రి శ్రీ జానీ తెలిపారు.

తుఫాన్ ప్రాంతాలలో చేతివృత్తులవారికి ఆర్థికసహాయం అందించడానికి 6 కోట్ల రూపాయలను మంజూరుచేయవలసిందిగా తాను కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్‌కు లేఖ రాసానని, ఒకకోటి 32 లక్షల రూపాయలు మంజూరుచేసినట్లు కేంద్రమంత్రి తనకు లేఖ రాసానని మంత్రి శ్రీ జానీ తెలిపారు.

తుఫాన్ ప్రాంతాలలో చేతివృత్తులవారికి రీసైనాన్స్ విషయంపై రేపు తాను నాబార్డ్ అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడంవల్ల 17 వేల లఘుపరిశ్రమలు మూతపడ్డాయని, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచడానికి లఘుపరిశ్రమలశాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

అంతా బలవంతమే!

(1వపేజీ తరువాయి)

[illegible] ప్రజలకు చెప్తున్నవారు కాంగ్రెస్(ఐ) రిజిస్టర్‌పార్టీలో కేవలం 12 మంది మాత్రమే ఉన్నారని మంత్రి తెలిపారు.

అసమ్మతివాదులు ఢిల్లీ వెళ్ళి అక్కడ మా పార్టీ నాయకుడు శ్రీ రాజీవ్‌గాంధీని కలుస్తున్న విషయం తనకు తెలియదని, ఢిల్లీకి అసమ్మతివాదులు తీసుకువెళ్లిన ఒక ఎమ్మెల్యే తనకు ఫోన్‌చేసి తనను బలవంతంగా ఢిల్లీ తీసుకువెళ్లారని చెప్పారని మంత్రి శ్రీ మొక్కపాటి తెలిపారు.

వైద్య, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి తనకు ఫోన్‌చేసి ఏ విషయాలు మాట్లాడలేదని ఒక ప్రశ్నకు మంత్రి సమాధానంగా తెలిపారు.

ప్రస్తుతం కాంగ్రెస్(ఐ) రిజిస్టర్‌పార్టీలోని 180 మందిలో ముఖ్యమంత్రి పదవిని నిర్వహించే సమర్థత వేరొకరికి లేదని ఒకప్రశ్నకు మంత్రి సమాధానంగా తెలిపారు.

రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాలు తీవ్రతరం అవుతున్న తరుణంలో రాష్ట్ర నాయకత్వం మార్పు ఎట్టి పరిస్థితులలోను సమర్థనీయంకాదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి బాగానే ఉన్నదని, నక్సలైట్ల సమస్యకు పరిష్కారంకూడా జరుగుతున్నదని, డా. చెన్నారెడ్డి పాలనలో రక్షణ ఉన్నదని 80 శాతం మంది ప్రజలు భావిస్తున్నారని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేస్తారని మంత్రి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా నైతికవంతమైన వ్యక్తిత్వంగల నాయకుడు డా. చెన్నారెడ్డి నాయకత్వమే రాష్ట్రానికి శరణ్యమని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి మంత్రులకు ఇచ్చిన స్వేచ్ఛ ఇప్పటివరకు మరొక ముఖ్యమంత్రి ఇవ్వలేదని, మంత్రుల శాఖలలో ముఖ్యమంత్రి ఎన్నడూ జోక్యం చేసుకోలేదని ఆయన అన్నారు.

గత ఆరు నెలల కాలంలో నక్సలైట్ల కార్యకలాపాలు, తుఫాన్ భీభత్సంతో రాష్ట్రం నష్టమతమవుతుందగా ముఖ్యమంత్రి ఒక్క నిముషంకూడా విశ్రాంతి తీసుకోకుండా సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని, మరోవైపు శాసనసభ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించారని మంత్రి అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో మరొకరు ప్రభుత్వ రథసారథిగా పనిచేయలేరని ఆయన అన్నారు.

కోస్తా జిల్లాల్లో తుఫాన్ మూలంగా అపారమైన నష్టం సంభవించిందనీ, బాధితులకు ఇంత ఎక్కువ మొత్తంలో సహాయం అందించిన మానవ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికే దక్కుతుందనీ, గతంలో ఈ విధంగా తుఫాన్ సహాయక కార్యక్రమాలు అమలు జరగలేదని మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తున్న నాయకులలో మొదటివారనీ, తుఫాన్ ప్రాంతాలలో శాశ్వత పథకాలను అమలుజరపడానికి ప్రపంచబ్యాంకు ఉపాధ్యక్షుడితో చర్చించి ప్రపంచ ఆర్థికసహాయాన్ని రాష్ట్రానికి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

ఆడిట్ అధికార్లధర్నా హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ టి.ఎన్. చతుర్వేదికి 'పద్మభూషణ్' బిరుదు ప్రదానం చేసి సత్కరించిన ప్రభుత్వం, శ్రీ చతుర్వేది కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు వెన్నెముకలయిన అకౌంట్స్ అండ్ ఆడిట్ ఆఫీసర్ల స్కేళ్ళ సవరణ విషయంలో చేసిన ప్రతిపాదనను తిరస్కరించడం విడ్డూరంగా వుందనీ, తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించకపోతే త్వరలో అఖిలభారత అకౌంట్స్ అండ్ ఆడిట్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున ధర్నాలు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ అకౌంట్స్ అండ్ ఆడిట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అంజనేయశర్మ నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ చతుర్వేది 2375-3500 రూపాయలమంది 3000-4500 రూపాయలకు తమ వేతన స్కేళ్ళను పెంచాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని అయితే ప్రభుత్వం ఆ ప్రతిపాదనను తిరస్కరించిందని శ్రీ శర్మ అన్నారు.

తాము తమతమ నివేదికలను కేవలం రాష్ట్రపతికి, గవర్నర్‌కి మాత్రమే సమర్పిస్తామని, ఎవరితోనూ ఎలాంటి లావాదేవీలు వుండవని, మేం మా విధానాలలో కేవలం సి.ఎ.జి.కి మాత్రమే ఒదంబడి వుంటామనీ, అయితే తమ జీతాలను మాత్రం కేంద్రప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు.

అలాంటప్పుడు సి.ఎ.జి. కోరిన విధంగా వేతనస్కేళ్ళు ఎందుకు పెంచారని? శ్రీ శర్మ ప్రశ్నించారు.

తమ వేతన స్కేళ్ళకే సంబంధించి సి.ఎ.జి. మొత్తం 3 డిమాండ్లు చేసిందనీ వాటిలో రెండింటిని కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం తిరస్కరించగా మరో డిమాండ్‌ను సెకనల్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రక్కకు నెట్టేందని ఆయన తెలిపారు.

1990 మే లో తాము తమ డిమాండ్లను తిరస్కరించినందుకు వ్యతిరేకంగా 'ప్రొటెస్ట్‌రిక్' పాటించారనీ, ఒక జట్టులోని నాయకుని గౌరవించి మిగిలినవారిని సరిగాచూడకపోవడం భావ్యమేనా? అని వారు ప్రశ్నించారు.

తమ డిమాండ్లను పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ పొదుపులో దక్షిణమధ్య రైల్వే

వాస్కోడిగామా, జూన్ 28: విద్యుచ్ఛక్తి వృథాలేకుండా కాపాడుతూ అందుకు ప్రత్యామ్నాయ వనరుల్ని దక్షిణమధ్య రైల్వేశాఖ కనుగొనే ప్రయత్నంలో వున్నది.

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గోవా తమిళనాడుల్లోని 7,204 కి. మీ. పరిధిలో కొన్ని యూనిట్లు, జోన్ స్థాయిల్లో కమిటీలు అసాధారణమైన రీతిలో విద్యుత్‌కి ప్రత్యామ్నాయ ఉత్పత్తిసాధనాల్ని గుర్తించాయి.

లాలాగూడా, గుంటూపల్లి, పాల్లీలోని 3 వర్క్‌షాపులు, 4 సంవత్సరాలమంచి 44.91 మిలియన్ యూనిట్ల విద్యుచ్ఛక్తిని తగ్గించి వేసాయని ఆ ప్రాంతాన్ని సందర్శించిన జర్నలిస్టుల బృందంతో రైల్వే అధికారులు పేర్కొన్నారు.

విద్యుత్ రైళ్ళలో విద్యుత్ పొదుపుకు సంబంధించి తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరముందని అధికారులు నొక్కి చెప్పారు. గూడూరు, విజయవాడ, తిరుపతి మార్గంలో 7 సబ్‌స్టేషన్లవద్ద షంట్ కెపాసిటర్స్ ఏర్పాటుచేసామని వారు తెలిపారు.

పాల్లీ రైల్వే ఆస్పత్రిలో పేడపిరుగు విద్యుచ్ఛక్తితో నాకుండా సోలార్ ద్వారా వచ్చేలా చెలకొల్పామని అధికారులు తెలిపారు.

హుబ్లా డివిజన్‌లోని గొర్లేవాడి, హుబ్లూర్ వద్ద స్టేషన్లలో విద్యుత్ వార్నింగ్ మోడల్స్ నెలకొల్పే ప్రతిపాదన వున్నట్లు అధికారులు తెలిపారు.

కర్నాటకలో 258 వరకట్న మరణాలు

బెంగుళూరు, జూన్ 28: కర్నాటకలో 1989-90 సంవత్సరకాలంలో 258 వరకట్న మరణాలు సంభవించాయని రాష్ట్ర శాసనసమండలిలో తెలియజేయబడింది.

ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ తరపున పట్టణ అభివృద్ధిశాఖామంత్రి శ్రీ నరసింహమూర్తి ఈ విషయాన్ని తెలుపుతూ ఇటువంటి సంఘటనలను అరికట్టడానికి వరకట్న నిరోధక విభాగాన్ని నెలకొల్పడంవంటి చర్యలను ప్రభుత్వం తీసుకుందని అన్నారు.

కేరళఅసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్

త్రివేంద్రం, జూన్ 28: రాజకీయ నాయకులపై వచ్చిన ఆరోపణల గురించి ఎటువంటి న్యాయవిచారణ జరుపకూడదన్న ప్రభుత్వనిర్ణయానికి నిరసనగా కాంగ్రెస్(ఐ) పార్టీ అధ్వర్యంలో ప్రతిపక్షాలు కేరళ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశాయి.

ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నయనార్‌కు రాజకీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న శ్రీ ఎ.సి. కురియన్, మాజీ సభాపతి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.జె. అలెగ్జాండర్‌లపై వచ్చిన అవినీతి ఆరోపణలను రికార్డులనుంచి తొలగించాలన్న విషయంపై సభలో ఉద్రిక్తత నెలకొంది.

నిరుద్యోగులపెరుగుదలకాంగ్రెస్‌చలవే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: ఏడు నెలల కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు, శాంతిభద్రతలక్షీణత తదితర అంశాలపై ప్రతిపక్షాలన్నీ ఉమ్మడిగా జరపతలపెట్టిన ధర్నా కార్యక్రమం నేడు నగరంలో సెక్రటేరియట్ వద్ద ప్రారంభమయింది. ప్రతిపక్షాలు 10 డిమాండ్లతో ఈ ధర్నాను ప్రారంభించాయి. ఈ ధర్నాలో తెలుగుదేశంతోపాటు బి.జె.పి. ఉభయకమ్యూనిస్టు పార్టీలూ, జనతాదళ్ మొదలైన ప్రతిపక్షాల వాయకులందరూ ప్రసంగించారు.

భారతీయజనతాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలకు ముందేగనుక తాము ఆకువచ్చ రేషన్ కార్డులను తొలగిస్తామని కాంగ్రెస్ ప్రకటించివుంటే ఆ పార్టీ గెలిచేదికాదని అన్నారు. గతంలో సంభవించిన గోదావరి వరదల సందర్భంలో రాష్ట్రానికి 1600 కోట్ల నష్టంరాగా కేంద్రంలో అధికారంలోవున్న రాజీవ్‌గాంధీ కేవలం 42 కోట్లు మాత్రమే మంజూరుచేసి, ప్రస్తుత తుఫాన్ సందర్భంలో ప్రజలు ప్రభుత్వం రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించటం సిగ్గుచేటని ఆయన అన్నారు. తుఫాను సహాయకకార్యక్రమాలపై అన్నిస్థాయిల్లోనూ అఖిలపక్ష కమిటీలువేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటివరకూ ఆ కమిటీలు నిర్వచడలేదని శ్రీ దత్తాత్రేయ తెలిపారు. అవినీతివరులంటూ హైకోర్టు ధృవీకరించిన వ్యక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం చేరదీయటం ఆ పార్టీ సంస్కృతిని చాటుతున్నదని శ్రీ దత్తాత్రేయ విమర్శించారు. ప్రస్తుతం శ్రీ చెన్నారెడ్డి పాలనలో అవినీతి విశృంఖలంగా తాండవిస్తున్నదనీ, అవినీతి నిరోధకశాఖ అధికారులు వైరాగ్యంతో వున్నారని శ్రీ బండారుదత్తాత్రేయ పేర్కొంటూ, ప్రజలు ప్రతిక్షణమైన భారతీయ జనతాపార్టీపై మోపిన బాధ్యతలు అమగుణంగా ఈ ధర్నాలో తాము పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

సి.పి.ఎం. నాయకులు శ్రీ నందూరి ప్రసాదరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం గొంగట్లో తోంచేస్తూ వెంట్రుకలేరినట్లుందని అన్నారు. దేశంలో దారిద్ర్యం 70 శాతానికి చేరితే, టాటాలు, బిర్లాలు, అంబానీలు తమ ధనాన్ని ద్విగుణీకృతంగా పెంచుకోవటానికి కాంగ్రెస్ పరిపాలనే కారణమనీ, రాష్ట్రంలో నిరుద్యోగులు 30 లక్షలకుపైగా ఉన్నారనీ, దేశంలో 3 కోట్లకుపైగా ఉన్నారని, ఇదంతా కాంగ్రెస్‌పరిపాలన ఫలితమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో 13 వేలు, దేశంలో 20 లక్షల ఫ్యాక్టరీలు మూతపడిన కారణంగా ఎందరో రోడ్డునపడ్డారనీ శ్రీ నందూరి వివరించారు. మిత్రపక్షాలు ఐక్యంగా ఏలిన కేంద్రంలో అవినీతి భరితమైన కాంగ్రెస్‌ను కూల్చినా, రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ గెలవటం దురదృష్టకరమనీ, శ్రీ చెన్నారెడ్డి విద్యుంకుడికి ఉన్న వేలాది ఎకరాల భూమిపై ఆందోళనచేస్తే దిక్కులేకుండా పోయిందనీ శ్రీ నందూరి తెలిపారు. బస్‌రేట్లను పెంచడం ద్వారా రోజుకి 80 లక్షల చొప్పున బస్సులలో ప్రయాణించే పేద, మధ్యతరగతి ప్రజలపై శ్రీ చెన్నా తన ప్రతాపంచూపాడని ఆయన అన్నారు. రాజ్యసభ సభ్యుడు శ్రీ తులసిరెడ్డి మాట్లాడుతూ శ్రీ ఎన్టీఆర్ పాలనలో "సీమ" నిర్లక్ష్యానికి గురైందని గోంచేసిన సీమ కాంగ్రెస్ నాయకులు నేడు పదవీ వ్యామోహంలోపడి సీమను మరచిపోయారని, వారికి కావలసింది పదవులేనని లేని పక్షంలో సీమ అభివృద్ధికి శ్రీ ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుగంగ, పాండ్రవీవా, నాగేరువరికి ప్రాజెక్టులకు అడ్డంతగిలేవారు కానీ అన్నారు. పులివెందులలో హరిజన గిరిజనుల ఇండ్లు కూలగొట్టింది స్వయంగా ముఖ్యమంత్రి కావాలనుకొంటున్న ఒక కాంగ్రెస్ నాయకుని తండ్రే నని శ్రీ తులసిరెడ్డి తెలిపారు.

ధర్నాలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు రఘుమారెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, ఎంసీపీఐ రాష్ట్ర కమిటీసభ్యులు చంద్రశేఖర్, జనతాదళ్ నాయకులు జల్లిపల్లయ్య తదితరులు ప్రసంగించారు.

ఈ ప్రసంగాలు జరుగుతున్నంతసేపూ జనం పెద్దగా రాలేదు. శ్రీ చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు కూడా హాజరయ్యారు.

పౌరులహత్యవాస్తవమే

(1వపేజీ తరువాయి)

యుద్ధం ప్రారంభానికి ముందునుండి తన క్కడ ఉన్నట్లు ప్రతిఒక్కరూ సైన్యం వద్ద నిరూపించుకోవలసివుంటుందని ఒక స్థానిక పత్రికావిలేఖరి చెప్పారు. ఏ మాత్రం అనుమానమున్నవారినైనా సైనికులు వ్యాన్‌లెక్కిస్తున్నారు.

తక్షణం ఆయుధాలు విడిచిపెట్టవలసిందిగా మేజర్ జనరల్ డెంబిల్ కొబ్బెకదువా తమిళగెరిల్లాలను హెచ్చరించారు. తమిళులకు చెందిన ఏ వర్గంవారైనా సాయుధులుగా పట్టబడితే సైనికులు వారితో కఠినంగా వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుకూల పత్రిక 'డైలీన్యూస్' ఈ విషయం ప్రకటించింది.

బుధవారం మరో 14 మంది మరణించినట్లు సైనికవర్గాలద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. సింహళపోలీసులు తన పట్ల దురుసుగా వ్యవహరించారని ఒక తమిళియన్ ప్రకటించిన అనంతరం ఇక్కడ గొడవలు ప్రారంభమయ్యాయి. జూన్ 11న ఇది ప్రారంభమైనప్పటినుండి 1646 మంది సైనికులు మరణించారు. అనేకమంది పౌరులు మరణించారు.

ఈ ప్రాంతంలో అహోరం దొరకని పరిస్థితి ఇంకా నెలకొనేవుంది. పట్టణంలో పరిస్థితి మెల్లమెల్లగా సాధారణస్థితికి చేరుకుంటోంది. సైనికులు అడవులలోకి పొమ్మకు వెళ్లి గెరిల్లాలకు గట్టి పట్టువున్న స్థానాలను ధ్వంసం చేస్తున్నారు. మందుపాతరలు, బాంబు ట్రాప్‌లు, బంకర్‌లు, సైన్యం ధాటికి తుత్తినియలవుతున్నాయి.

అన్ని ప్రధానపట్టణాలలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కొలంబోతోసహా అన్ని చోట్ల గెరిల్లాలకోసం గాలింపు తీవ్రమయింది. బుధవారం ప్రభుత్వం వీడియో టేపుల ఎగుమతిపై ఆంక్షలు విధించింది.

ట్రింకొమలి నగరంలో రెండు మాజీ తమిళగెరిల్లా బృందాలు తమకు ఆయుధాలు అందజేయవలసిందిగా సైన్యాన్ని కోరాయి. సైగర్లతో పోరాటం సలపడంతో సైన్యంతో చేతులు కలపడానికి ఈ వర్గాలు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వార్తాపత్రిక గురువారం పేర్కొంది. ఈ అభ్యర్థనను ప్రభుత్వం తిరస్కరించింది.

పి.ఎ.సి.సమావేశం

న్యూఢిల్లీ: మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం (పిసిఎ) గురువారం సమావేశమై శ్రీలంక పరిస్థితి గురించి చర్చించింది. కేంద్రమంత్రివర్గం కూడా అంతకుముందు సమావేశమైంది.

పంజాబ్‌లో 10మందిహతం

చండీగఢ్, జూన్ 28: పంజాబ్‌లో గతరాత్రి నుండి ఒక పి.స

NOTICE

It is hereby informed that an organisation under the name and style of 'Khadi Sarvodaya Sangam, Gooty' is being registerd in Gooty. I any one has objections for this, they may kindly inform to the following address.

M.Raghavulu.
President
1-372-A 1st ward, Gooty

దేశమంతటా నేడేవిడుదల

షాలిమార్ 70 ఎం.ఎం. రోజూ 4 ఆటలు 1.45, 4.00, 7.00, 10.00, లాంబా 70 ఎం.ఎం.రాజ్యలక్ష్మి (దిల్సుఖ్) రోజూ 4 ఆటలు 1.45, 3.45, 6.45, 9.45, కమల్ రోజూ 4 ఆటలు 12.30, 4.00, 7.00 10.00

రామ్మా మీ తాపాన్ని అధికం చేస్తుంది

లడ్డాన్‌బుకింగ్ కోసం ఎక్కువ క్యూ వుంది. ముందుగా వచ్చి బుక్ చేసుకోండి. ఉ. 11గం. నుండి మ.1 గం. సా. 4గం. నుండి 6గం.

నేడే విడుదల! ఉదయంఆటతో ప్రారంభం

గమనిక:- ప్రతిరోజు రాత్రి 9.00 తరువాత వినిదభారతి నుండి ఈ చిత్రంపై ప్రత్యేక చేయబడిన కార్యక్రమం వినగలరు.

నేటినుండి ఆదివారంవరకు రోజూ 4 ఆటలు

శాంతి ఎ/సి నారాయణగూడ 10.45, 2.00, 6.00, 9.00, రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్, శ్రీరమణ 70 ఎం.ఎం. ఎ/సి 11.15, 2.15, 6.15, 9.15. మేనకథియేటర్ లాల్‌దర్వాజ, రాఘవేంద్ర 70 ఎం.ఎ ఎ/సి మల్కాజ్‌గిరి, విమల్ 70 ఎం.ఎం. ఎ/సి అంబర్‌పేట 10.30, 1.30, 5.30, 8.30, మీరాడీలక్స్ ఎ/సి ఖైరతాబాద్ 12.00, 2.30, 6.30, 9.30, నవరంగ్ ఎ/సి జాంబాగ్, సత్యం 70 ఎం.ఎం ఎ/సి అమీర్‌పేట 12.00, 3.00, 7.00, 10.00, లక్ష్మికళా 70 ఎం.ఎం. ఎ/సి మూసాపేట 11.00, 2.00, 6.00, 9.00, సంధ్య 35 ఎం.ఎం. ఎ/సి హైదరాబాద్ ఉదయం 11.30 గం., శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం 12.00, 3.00, 7.00, 10.00, సోమవారం నుండి సురేష్ 70 ఎం.ఎం. ఎ/సి సీతాఫల్‌మండి ఉదయం 11.45 గం., కాకతీయ 70 ఎం.ఎం. ఎ/సి వరంగల్, వెంకట్రామకళామందిర్ ఎ/సి వరంగల్, శ్రీదేవి ఎ/సి హనుమకొండ, నర్తకి ఖమ్మం, అలీతమహల్ నిజామాబాద్, విజయ ఎ/సి నిజామాబాద్, వెంకటసాయి 70 ఎం.ఎం. ఎ/సి కరీంనగర్

—శ్రీవెంకటలక్ష్మి ఫిలిం స్

నేడేబ్రహ్మాండమైనవిడుదల
ఉదయంఆటతో ప్రారంభం

సంధ్య 70 ఎం.ఎం. ఎ/సి- హైదరాబాద్ 11.15, 2.00, 6.00, 9.00, అమరావతి-70 ఎం.ఎం. ఎ/సి లక్డీకాపూల్ 11.15, 2.00, 6.00, 9.00, ద్వారకాహాలు- ఎ/సి మల్కాజ్‌గిరి 12.00, 2.45, 6.45, 9.45, రాజధాని 70 ఎం.ఎం. ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 12.00, 2.45, 6.45, 9.45, అజంతా ఎ/సి- సికింద్రాబాద్ ఉదయం 10.30

సోమవారం నుండి శాంతి- నారాయణగూడా ఉదయం 11.15

నవీన్ వరంగల్, విజయ-హనుమకొండ, శకుంతల - కోదాడ, రాఘవమహల్- ఖమ్మం.

చెట్టాపట్టాల్!

(1వ పేజీ తరువాయి)

ఇంటర్వ్యూలో వెల్లడించారు. అప్పటి దేశీయాంగ మంత్రి శ్రీ బూటాసింగ్ దెదిరింపులకు లొంగి ఈ అధికారి ఈ నోట్‌ను వైళ్ళలో చొప్పించి వుంటారని ఆయన ఆరోపించారు. అయితే ఈ అధికారి పేరు చెప్పడానికి ఆయన నిరాకరించారు. తేదీలనుబట్టి చూస్తే ఆ అధికారి ప్రస్తుతం కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్‌లో పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న శ్రీ ఎ.ఎస్.మటార్కర్ అని విదితమౌతున్నది. రెండు సంవత్సరాలపాటు. తనవద్ద ప్రధాన ఇంటిలిజెన్స్ అధికారిగా పనిచేసిన శ్రీ మటార్కర్ పేరు శ్రీ హెగ్డే ఎందుకు చెప్పడంలేదో తెలియదు.

ఇంతకాలం నైతిక రాజకీయాలు వల్లిస్తూ వచ్చిన శ్రీ హెగ్డే ఆకస్మికంగా సమస్యాత్మక రాజకీయాలను ప్రబోధించే దేవీలాల్ శరణు వేడటానికి ఒలిఫోన్ టాపింగ్ గుట్టురట్టుకావటం ఒక్కటే కారణంకాదు. తెరతొలగిపోవడంతో తన శత్రువులంతా ఏకమై రాజకీయంగా తనకు నామరూపాలు లేకుండా చేస్తారనే భయం కారణంకావచ్చని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. భూమి కేటాయింపు కుంభకోణాలను త్రవ్వితీసి తనను రచ్చకెక్కించిన శ్రీ దేవగౌడ, శ్రీ సుబ్రహ్మణ్య స్వాములు దేవీలాల్ పంచన చేరటం ఎంత ప్రమాదమో శ్రీ హెగ్డేకు తెలుసు. ఇదిలా వుండగా ఆ కుంభకోణాలను దర్యాప్తు చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి కుల్‌దీప్‌సింగ్ కమీషన్ తన నివేదికను ప్రభుత్వానికి ఆ నివేదిక వెలుగుచూచిన రోజున చెలరేగే దుమారాన్ని తట్టుకోవటం అంత తేలికకాదు. జనతాదళ్‌లో తన వారమకున్న వారంతా వ్యతిరేకులయ్యారు. తాను ముఖ్యమంత్రిని చేసిన శ్రీ బొమ్మై అవసరం వచ్చినప్పుడు జ్ఞాపకశక్తి లోపించిందంటున్నారు. కర్ణాటకకు చెందిన కేంద్ర మంత్రి శ్రీ గురుపాదస్వామి మంత్రి అయ్యేవరకూ ఒలిఫోన్‌ల దుర్వినియోగాన్ని పరిశీలించే రాజ్యసభ సంఘంలో సభ్యుడుగా వున్నారు.

ఆ సంఘం సమర్పించిన నివేదికే పనికట్టుకొని దోషిగా నిలబడే పరిస్థితిని అనవసరంగా కల్పించింది. (శ్రీ హెగ్డే ఒలిఫోన్ టాపింగ్‌కు ఉత్తర్వు చేసిన నెంబర్లలో శ్రీ గురుపాదస్వామి నెంబరుకూడా వుంది. అయితే ఆయన ఇంత వరకూ ఆ విషయంపై శ్రీ దేవగౌడలాగ బహిరంగంగా పిర్యాదు చేయలేదు. రాజ్యసభ సంఘం కర్ణాటక వ్యవహారాన్ని పరిశీలించాలని సంఘంలో సభ్యుడుగా వున్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ప్రతిపాదించినప్పుడు శ్రీ గురుపాదస్వామి అంగీకరించడానికి కారణం ఆయన ఒలిఫోన్‌కూడ టాప్ చేయబడటమే కారణం కావచ్చు).

"తనపై ఇంత దుమారం చెలరేగుతున్నా ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్ నన్నంటమాకు నామాలకాకి తంతులో దూరంగా కూచున్నాడు. శ్రీ దేవీలాల్ తనను అంతంత మాటలంటుంటే ప్రధాని ఒక్క మాట కూడా వినిపించలేదు. ప్రధానికి ఎంతవరకూ తనకు చెడ్డపేరు రాకుండా ఉండటమే కావలసింది. మిగిలినవారు ఏమైనాసరే. ఒక విధంగా చూస్తే ప్రధాని విషయంలో శ్రీ దేవీలాల్ చెప్పిందే నిజం. నమ్మినవారిని నట్టేట ముంచటంలో ఆయనకు సాటి లేరు" అన్న పద్ధతిలో ఆలోచించినమీదటే శ్రీ హెగ్డే ప్రధానిని వదిలి ఉపప్రధాని ప్రక్కన చేరడానికి నిర్ణయించుకొని వుంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

కుల్‌దీప్ సంఘం నివేదిక ఒకవేళ శ్రీ హెగ్డేను దోషిగా నిర్ణయిస్తే నైతిక రాజకీయాలను ఇంకా వల్లెవేస్తున్న ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ శ్రీ హెగ్డేను ఏరైనంతదూరంగా వుంచుతారన్న విషయంలో అనుమానంలేదు. అలాంటి సందర్భాలలోనైతం చెక్కుచెదరని వ్యక్తి శ్రీ దేవీలాల్. మెహంలో అంతకల్లోలం, హత్యాకాండ జరిగిన తరువాత కూడా చౌటాలా విషయంలో ఆయన వైఖరి మారలేదు. అన్ని ప్రక్కలనుంచి శత్రువులు చుట్టుముడుతున్న సమయంలో శ్రీ హెగ్డేకు కావలసింది దేవీలాల్‌వంటి సమస్యాత్మక రాజకీయవేత్త. తాను ప్రధాన మంత్రి కావడమే ఏకైక సమస్యగాగల శ్రీ దేవీలాల్‌కు కావలసింది దక్షిణాదిలో పేరుగల ఒక రాజకీయవేత్త.

దేవీలాల్-హెగ్డే కలయికకు 'సమస్యాత్మక' రాజకీయాలేకాక సిద్ధాంతపరమైన ప్రాతిపదికకూడ లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ప్రాతిపదిక ఆర్థిక విధానానికి సంబంధించినది. జాతీయాభివృద్ధి మండలి ఆమోదానికి ప్రణాళికాసంఘం అదిలో సిద్ధంచేసిన మార్గదర్శక పత్రం చాలావరకు శ్రీ హెగ్డే, శ్రీ దేవీలాల్ అభిప్రాయాలకు అనుగుణంగా వుంది. అయితే అది ప్రపంచబ్యాంకు తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలమంచి పెట్టుబడులు రాబట్టడానికి అనుకూలంగా లేకందువల్ల ప్రధాని కార్యాలయం ఆ మాట నైకి చెప్పకుండా అనేకసార్లు తిరుగరాయించిందట. ఎన్నిసార్లు తిరుగరాసినా ఆ పత్రం స్వరూపస్వభావాలు అంతగా మారకపోవడంతో ప్రధాని కార్యాలయం శ్రీ అహ్లువాలియాచేత మరో ఆర్థిక విధానపత్రాన్ని తయారు చేయించింది. ఈ పత్రం తయారీ సంగతి ప్రణాళికా సంఘం సభ్యులకుగాని, ఉపప్రధానికిగాని ఎంతమాత్రం తెలియదు. వారెవరికీ చెప్పకుండానే అహ్లువాలియా పత్రంపై ప్రభుత్వ కార్యదర్శుల స్థాయిలో చర్చ జరిగింది. ఈ విషయం పత్రికలకెక్కేవరకి ప్రణాళికాసంఘం సభ్యులు విపరీతమైన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. అహ్లువాలియాచేత ప్రధానమంత్రి మరొక ఆర్థిక విధానపత్రాన్ని తయారు చేయించడం ప్రణాళికా సంఘ అధ్యక్షునిలో ఆయనకు విశ్వాసం లోపించడమేనని పలువురి అభిప్రాయం. ఈ పరిస్థితిలో శ్రీ హెగ్డే మిగిలిన ప్రణాళికా సంఘం సభ్యులతో కలిసి నేడోరేపో రాజీనామా చేసినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదనీ, శ్రీ హెగ్డే శ్రీ దేవీలాల్ కలయిక జనతాదళ్ రాజకీయంలో కొత్త మలుపుకు దారితీయగలదని అనుకుంటున్నారు.

NOTICE

It is hereby informed that an organisation under the name and style of Khadi Grameena Parishram Sangham, Anathpuram is being registerd in Ananthapur. If any one has objections for this they may kindly inform to the following Address.

N.Krishnamurthy
President
1-182-2 4th ward, Ananthapur

నేడేవిడుదల!ఉదయంఆటతో ప్రారంభం!

గమనిక:- సప్తగిరి 70 ఎం.ఎం. నందు మొదటివారంరోజులు 4 ఆటలు
ఇతర థియేటర్లలో నేటినుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు



సప్తగిరి 70 ఎం.ఎం. ఎ/సి, హైదరాబాదు 11.00, 2.00, 6.00, 9.00, మనోహర్ ఎ/సి, సికింద్రాబాద్, అప్సర లాల్‌దర్వాజ 11.00, 2.00, 6.00, 9.00, రామచంద్రా ఎ/సి మల్కాజ్‌గిరి, శిల్పమహల్ అమీర్‌పేట 11.45, 2.45, 6.45, 9.45, వెంకటాద్రి 70 ఎం.ఎం. ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.45, 2.45, 6.45, 9.45, కాకతీయ 35 ఎం.ఎం ఎ/సి వరంగల్, సోమవారం నుండి వెంకటేశ 70 ఎం.ఎం. ఎ/సి నారాయణగూడ ఉదయం 11.00, మీరాడీలక్స్ ఎ/సి ఖైరతాబాద్ ఉదయం 11.గం, నవరంగ్ ఎ/సి జాంబాగ్ ఉదయం 11.45 గం.

-శ్రీశైలజాఫిలిం స్

వత్తిడులతో దిక్కుతోచని స్టెఫీగ్రాఫ్

వింబుల్డన్, జూన్ 28:

ప్రపంచ టెన్నిస్‌లో ధ్రువతారగా వెలుగొందుతున్న నంబర్‌వన్ క్రీడా కారిణి స్టెఫీగ్రాఫ్ ఈ వింబుల్డన్ పోటీలలో, బయట కూడా అనేక వత్తిడులను ఎదుర్కోవలసివస్తోంది.

21 సంవత్సరాల గ్రాఫ్, మెనికా సెలెస్, మార్టినా నవ్రతిలోవా, మోరిజ్ పెర్నాండజ్‌లనుండి విపరీతమైన పోటీ ఎదుర్కొంటుందనా, మరో ప్రక్క స్టెఫీ సంబంధాలు స్నేహితుడు అయిన ఆమె తండ్రి పీటర్‌గ్రాఫ్ ఒకానొక వివాదంలో చిక్కుకోవడంతో స్టెఫీ ఆ దెబ్బ నుండి కోలుకోలేకపోతోంది.

పీటర్ గ్రాఫ్ ఒక అర్ధనగ్న మోడల్‌తో అక్రమసంబంధం ఏర్పరచుకున్నాడన్న విషయంపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ఈ విషయమై స్టెఫీ ప్రస్తుతం అనేక ప్రశ్నలను ఎదుర్కొంటోంది.

అయితే నిన్న క్లాడియా ఫ్లోర్నిక్‌తో జరిగిన పోటీలో 6-1, 6-2 స్కోరుతో గెలుపొందిన అనంతరం మాట్లాడతూ "ఈ వత్తిడులను తట్టుకోవడం అంత సులభం కాదు, ప్రస్తుతం నేను టెన్నిస్ గురించి తప్ప మరే విషయం గురించి మాట్లాడదలచుకోలేదు"అని వ్యాఖ్యానించారు.

యు.జి.సి వికేంద్రీకరణలేదు

ఇందోర్, జూన్ 28:

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘాన్ని (యు.జి.సి.) నాలుగయిదు జోన్లుగా విభజించే ప్రతిపాదన ఏదీలేదని యు.జి.సి. అధ్యక్షులు ప్రొ.యశపాల్ ఇక్కడ ప్రకటించారు.

రాత్రి కౌన్సిళ్ళ సమన్వయంతో ఉన్నత విద్యకు యు.జి.సి. నిధుల్ని సరిగా ఉపయోగించగలుగుతున్నట్లు ఒక ప్రశ్నకు జవాబుగా ఆయన చెప్పారు.

దేశంలోని ప్రతి ఒక్క కళాశాల ప్రతి 5 సంవత్సరాలకు 3.5 లక్షల రూపాయల్ని యు.జి.సి. నుంచి పొందుతోందని శ్రీ యశపాల్ పేర్కొన్నారు., ప్రతి విశ్వవిద్యాలయం నిర్వహణకు యు.జి.సి. 4 నుంచి 5 శాతం నిధుల్ని ఇస్తోందనీ, మిగతా 95 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాల నుంచీ లభిస్తున్నాయని ఆయన తెలిపారు.

భారతి చదవండి

నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

దీపక్‌మహల్ ఎసి, నారాయణగూడ-11.00 2.00 6.00 9.00 గంగా 70ఎంఎం ఎసి, 2.45 6.45 9.45 ప్రశాంత్ ఎసి, సికింద్రాబాద్ (ఉ. 11.00 గం.) సురేష్ 70ఎంఎం ఎసి, 2.30 6.30 9.30 సోమవారంనుండిఓడియన్70ఎంఎం ఎసి, హైదరాబాద్ (ఉ. 11.15గం.) జెమిని ఎసి, వరంగల్లు (ఉ. ఆటలు), సుందర్ ఎసి, ఖమ్మం, తిరణ్ ఎసి, కరీంనగర్

నేటిరాత్రి దూరదర్శన్‌వారి చిత్రలహరిలో యీ చిత్రంలోని పాటను

ఉషాకిరణ్ మూవీస్

Printed and Published for Nageswararao Estates Ltd., by Vamaraju Chakrapani; at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029, Editor: C.V.Rajagopalarao (Hyderabad) Phones: Business: 68092; Editor